
'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 8.00 సంపుటి: 15 సంచిక: 351

SUNDAY Special

ఆదివారం 3-9-2023

SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | CHENNAI | DELHI | VIJAYAWADA | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



వానదే విజయం

భారత్‌తో ఆసియా కప్ పోరులో పాకిస్తాన్ విజయ లక్ష్యం 267 పరుగులు... అయితే, వర్షం కారణంగా పాక్‌కు అసలు బ్యాటింగ్ దిగే అవకాశమే రాలేదు. మ్యాచ్ చివరకు వరుణుడి బారిన పడింది.

- వివరాలు 12లో



చిన్నారులను ఇబ్బంది పెట్టే డిసీజ్!

హ్యాండ్ ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ వల్ల పిల్లల చేతులు, కాళ్లు, నోటి మీద ర్యాష్, పొక్కులు, పుండ్ల లాంటివి కనిపించి బాధపెడతాయి. ఈ వ్యాధిపై అవగాహన కోసం కథనం.

- వివరాలు 11లో



8న ప్రధాని మోదీతో బైడెన్ భేటీ

జీ20 సదస్సుకు భారత్‌కు వస్తున్న అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఈ నెల 8న ప్రధాని మోదీతో సమావేశమవనున్నారు.


వివరాలు 6లో ►



విశాఖ.. క్రూయిజ్ విహార కేంద్రం

అంతర్జాతీయ స్థాయి సముద్ర విహారానికి ఆసక్తి చూపే పర్యాటకుల కోసం విశాఖ పోర్టులో క్రూయిజ్ టెర్మినల్ ముస్తాబైంది.


వివరాలు 14లో ►



ఐదేళ్లలో 661 పులుల మృత్యువాత

దేశంలోని పలు రాష్ట్రాల్లో మొత్తం 661 పులులు మృతి చెందాయని కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

వివరాలు 2లో ►



ఇస్రోకు ప్రధాని అభినందనలు

దేశం యొక్క మొదటి సోలార్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందించారు.

వివరాలు 6లో ►

ఫ్యాక్ట్ చెక్

ఇసుకపై పదేపదే వక్రీకరణలు

- ఇసుకపై ఈనాడు పత్రిక తప్పుడు కథనాలు.. ప్రభుత్వంపై బురద చల్లడమే లక్ష్యం
- రాజధాని లావాదేవీల్లో చంద్రబాబుకు ఐటీ నోటీసులిచ్చింది
- దాన్ని కప్పిపుచ్చేందుకే ఇసుక, ఇతర వ్యవహారాలపై ఈనాడు కట్టు కథలు.. రాష్ట్రంలో ఇసుక కొరతే లేదు.. స్టాక్ యార్డుల్లో కావాల్సినంత ఉంది
- స్టాక్ యార్డుల్లో ఇసుక విక్రయాలను అక్రమ మైనింగ్ అంటారా?..
- నదీ తీరంలోని యార్డుల నుంచి తరలించినా తప్పేనా?
- పారదర్శకమైన ఇసుక ఆపరేషన్స్‌ను మినీ కేజీఎఫ్ అంటారా?

14 లో



ముడుపులివ్వకపోతే మూడినట్లే!

అమరావతిలో నిర్మాణ రంగ కంపెనీలను బెదిరించిన చంద్రబాబు



పార్టీ ఫండ్ ఇస్తామన్నా... కాదు నేరుగా నగదు రూపంలో తనకివ్వాలని ఆదేశం

తన పీఏ పెండ్యాల శ్రీనివాస్ ద్వారా కంపెనీలతో కథ నడిపించిన బాబు

- డమ్మీ కంపెనీల లిస్టిచ్చి.. వాటి ద్వారా నగదు తరలించాలన్న శ్రీనివాస్
- ఒక్కో డమ్మీ కంపెనీ తరఫున ఒక్కొక్కరుగా పరిచయమైన బాబు ముఠా
- ఐటీ శాఖకు ఇచ్చిన స్టేట్‌మెంట్లో వెల్లడించిన షాపుర్జీ పల్లోంజీ ప్రతినిధి మనోజ్.. శ్రీనివాస్ సూచనలతో మనోజ్ పార్థసానితో టచ్‌లోకి వచ్చిన షెల్ కంపెనీలు
- దీంతో షెల్ కంపెనీలు నవోలిన్, ఎవరెట్, హయగ్రీవ, అన్నై, షలాకలకు నగదు.. ఆ కంపెనీలు సబ్‌కాంట్రాక్టులు చేసినట్లుగా నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి చెల్లింపులు
- ఇలా నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి చెల్లించటం తప్పేనని అంగీకరించిన మనోజ్.. భారీ ఎత్తున బిల్లులు పెండింగ్‌లో ఉంచేయటంతో విధిలేక అంగీకరించామని వెల్లడి
- నేరుగా చంద్రబాబుకు దుబాయ్‌లో కూడా నగదు చెల్లించినట్లు వెల్లడి
- ఈ స్టేట్‌మెంట్ల ఆధారంగా ఐటీ సోదాలు; పలు కీలక పత్రాల స్వాధీనం
- ఆ పత్రాల ఆధారంగా చంద్రబాబుకు నోటీసులు; మనోజ్ స్టేట్‌మెంట్‌నూ జతచేసిన ఐటీ శాఖ.. 2017 నుంచి 2019లో ఆరు దఫాలుగా వచ్చిన రూ.118.98 కోట్లకు సంబంధించి నోటీసు
- ఈ డబ్బులు కేవలం ఒకటి రెండు సంస్థల నుంచి వచ్చినవే: చంద్రబాబు అవినీతిని తవ్వితే వేల కోట్ల వ్యవహారాలు బయటపడే అవకాశం

5 లో

ఐటీ నోటీసులపై బాబు నోరు విప్పాలి



- తప్పు చేయకపోతే .. ఆ నోటీసును ప్రశ్నించలేదెందుకు?.. ఆ పని చేయడం లేదంటే నీ అవినీతి రుజువైందనే కదా..?
- జాతీయ మీడియాలో కథనాలొచ్చి రెండ్రోజులైనా స్పందించలేదెందుకు?
- ఐటీ నోటీసులకు సూటిగా సమాధానం చెప్పకుండా రెండేళ్లుగా బాబు సాగదీత
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల

5 లో



శ్రీహరికోటలో నిప్పులు విరజిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్తున్న ఆదిత్య-ఎల్1

రాకెట్ వివరాలు

పీఎస్ఎల్‌వీ సీ57 రాకెట్‌ను నాలుగు దశల్లో ప్రయోగించారు. మొదటి, మూడో దశలు ఘన ఇంధనంతో, రెండు నాలుగు దశలు ద్రవ ఇంధనంతో నిర్వహించారు.

పీఎస్ఎల్‌వీ సీ57 రాకెట్ పొడవు 44.4 మీటర్లు

రాకెట్ ప్రయోగ సమయంలో 321 టన్నుల బరువుతో భూమి నుంచి నింగికి పయనమైన 01.03.31 గంటల్లో (3799.52 సెకన్లు) ప్రయోగాన్ని పూర్తి చేశారు.

మిషన్ సూర్య సక్సెస్

ఐదోసారి గ్రహాంతర ప్రయోగం విజయవంతం

సత్తా చాటిన పీఎస్ఎల్‌వీ సీ57 ఉపగ్రహ వాహక నౌక

నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశించిన ఆదిత్య-ఎల్1

ఇస్రో శాస్త్రవేత్తల్లో పెల్లుబికిన సంతోషం

125 రోజుల తర్వాత సూర్యుడిపై పరిశోధనలు మొదలు

- వివరాలు 6లో



చూసేదేమిటి? చేసేదేమిటి? మన ఆదిత్యుడి కథా కమామిషు..

6లో

'గోరుముద్ద'కు నాణ్యమైన వంట పాత్రలు



- రాష్ట్రంలో అన్ని స్కూళ్లకు అందించడానికి ఏర్పాట్లు
- స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ఇవ్వాలని నిర్ణయం
- రూ.41 కోట్లతో తయారీదార్ల నుంచే నేరుగా కొనుగోలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకం అమలు చేస్తున్న పాఠశాలలకు వంట పాత్రలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ మొదటి వారం లేదా రెండో వారంలో రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలకు వీటిని అందించనున్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలలను ఆరు విభాగాలుగా చేసి పాత్రలను అందిస్తారు. ఇందుకోసం రాష్ట్రంలోని 26 జిల్లాలను నాలుగు జోన్లుగా విభజించారు. ఆయా జోన్లలో పాఠశాలలకు మండలాల వారీగా

మిగతా 5వ పేజీలో ▶



సీఎం జగన్‌కు గన్నవరం విమానాశ్రయంలో వీడ్కోలు పలుకుతున్న డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి

లండన్‌కు బయలుదేరి వెళ్లిన సీఎం జగన్ దంపతులు

సాక్షి, అమరావతి/విమానాశ్రయం (గన్నవరం): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దంపతులు వ్యక్తిగత పర్యటన నిమిత్తం శనివారం రాత్రి 9:30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ఇంగ్లండ్ రాజధాని లండన్‌కు బయలుదేరి వెళ్లారు. అక్కడ చదువుకుంటున్న తమ కుమార్తెలను కలిసేందుకు లండన్ పర్యటనకు వెళుతున్న సీఎం జగన్ దంపతులు తిరిగి ఈ నెల 11వ తేదీ రాత్రికి తాడేపల్లిలోని స్వగృహానికి చేరుకుంటారు. ఎయిర్‌పోర్ట్‌లో సీఎంకు మంత్రులు తానేటి వనిత, జోగి రమేశ్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు.

డిప్లొమాలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు



- తొలిసారిగా పాఠ్యపుస్తకాలు ముద్రిస్తున్న సాంకేతిక విద్య, శిక్షణ మండలి
- కొత్త కరిక్యులమ్‌కు అనుగుణంగా పాలిటెక్నిక్ మొదటి ఏడాది పుస్తకాలు
- ఆరు బ్రాంచ్‌లలో 17 థియరీ, 10 ల్యాబ్ మాన్యువల్స్
- మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకంటే తక్కువ ధరకు అందుబాటులోకి
- సబ్జెక్టుతో పాటు ఉన్నత కొలువులు సాధించేలా సమగ్ర విషయ పరిజ్ఞానం

3 లో

బ్యాగ్‌ల అడుగున దాచి..



శంషాబాద్ విమానాశ్రయంలో రూ.50 కోట్ల విలువైన కొకైన్ పట్టివేత

లావోస్ నుంచి డ్రగ్స్ తెచ్చినట్టు గుర్తింపు.. ఒకరి అరెస్ట్

సాక్షి, హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ మొత్తంలో కొకైన్ పట్టుబడింది. బహిరంగ మార్కెట్‌లో రూ.50 కోట్ల విలువ చేసే ఐదు కిలోల కొకైన్‌ను డీఆర్‌ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్) అధికారులు శుక్రవారంస్వాధీనం చేసుకున్నారు. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఓ ప్రయాణికుడి లగేజీ బ్యాగ్‌ల కింద దాచి ఉంచిన కొకైన్‌ను డీఆర్‌ఐ అధికారులు గుర్తించారు. ఈ మేరకు డీఆర్‌ఐ అధికారులు శనివారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. లావోస్ నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఓ ప్రయాణికుడు లావోస్ నుంచి సింగపూర్ మీదుగా హైదరాబాద్‌కు శుక్రవారం చేరుకున్నాడు. అతడు హైదరాబాద్ నుంచి

మిగతా 13వ పేజీలో ▶

ప్లాంట్ నమూనాను విడుదల చేస్తున్న కంపెనీ చైర్మన్ చార్లెస్ దెవినిష్



ఎర్ర నేలల్లో పసిడి పంట

- కర్నూలు జిల్లాలో గోల్డ్ మైనింగ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు భూమిపూజ
- రూ.200 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న జియో మైసూర్ సర్వీసెస్ కంపెనీ.. ఏడాదికి 750 కిలోల బంగారం ఉత్పత్తి లక్ష్యం
- స్వాతంత్య్రం తర్వాత దేశంలో తొలి గోల్డ్ మైనింగ్ ప్లాంట్ ఇదే

- వివరాలు 3లో



క్లుప్తంగా...

దార్శనికుడు వైఎస్‌ రాజశేఖరరెడ్డి
రాష్ట్ర గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌ నివాళి



సాక్షి, అమరావతి: దివంగత మహానేత వైఎస్‌ రాజశేఖరరెడ్డికి రాష్ట్ర గవర్నర్‌ ఎస్‌.అబ్దుల్‌ నజీర్‌ ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం నివాళులు అర్పించిన గవర్నర్‌ ట్వీట్‌ చేశారు. 'డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖరరెడ్డి దార్శనికత కలిగిన నాయకుడు. రైతులు, పేద, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖరరెడ్డి అనేక ప్రధాన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రసిద్ధి చెందారు. అవి నేటికీ కొనసాగుతున్నాయి. ఆయన ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. ఆయన అమలు చేసిన ప్రజాస్నేహపూర్వక సంక్షేమ కార్యక్రమాలతో ఎప్పటికీ గుర్తుంటారు'. అని గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

నాన్నా.. మీరులేని లోటు తీర్చలేనిది
సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్‌

సాక్షి, అమరావతి : 'నాన్నా.. మీరులేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది. భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే లీడర్‌ మీరు'.. అని ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి మహానేత వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డిని గుర్తుచేసుకున్నారు. దివంగత వైఎస్సార్‌ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన ఈ మేరకు ట్వీట్‌ చేశారు. 'మీపట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలు నాకు కొండంత అండగా నిలిచాయి. సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో మీ ఆశయాలే నన్ను చేయిపట్టి నడిపిస్తున్నాయి. వర్ధంతి సందర్భంగా మీకు ఘనంగా నా నివాళులు నాన్నా'.. అని తెలిపారు.

ప్రజల జీవితాలపై వైఎస్‌ చెరగని ముద్ర
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



సాక్షి, న్యూఢిల్లీ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలపై చెరగని ముద్ర వేశాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వైఎస్‌ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన ట్వీట్‌ చేశారు. 'ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి ప్రజాజీవితానికి చేసిన కృషిని మనం గుర్తుచేసుకోవాలి. దృఢమైన కాంగ్రెస్‌ వ్యక్తి అయినటువంటి వైఎస్‌ దాతృత్వ నాయకత్వం, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయి. ఆయన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, ఆయన వారసత్వాన్ని గౌరవిస్తూ, బహుజనుల గొప్ప నాయకుడికి మా నివాళులర్పిస్తున్నాము' అని ఖర్గే పేర్కొన్నారు.

■ తెలంగాణ

రైతు పక్షపాతి వైఎస్సార్‌
తెలంగాణలో కాంగ్రెస్‌ నేతల నివాళి

సాక్షి, హైదరాబాద్‌: దివంగత సీఎం వైఎస్సార్‌ రైతు పక్షపాతి అని, ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్‌ ఫైలు మీద సంతకం చేసిన మహనీయుడు అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ లాంటి పథకాల అమలు ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన చేసిన సంక్షేమ సంతకం చెరిగిపోనిదని పేర్కొన్నారు. వైఎస్‌ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి, ఆయన అడుగుజాడల్లో నడవడమే మనం అర్పించే ఘన నివాళి అని చెప్పారు. వైఎస్సార్‌ వర్ధంతి సందర్భంగా శనివారం గాంధీభవన్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసిన భట్టి తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు ఎన్‌.రఘువీరారెడ్డి, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రారావు, ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ మహేశ్‌కుమార్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సీఎల్పీ కార్యాలయంలో వైఎస్‌ చిత్రపటం వద్ద కాంగ్రెస్‌ నేతలు నివాళులర్పించారు.

మధ్యవర్తిత్వమే ఉత్తమ మార్గం
సుప్రీం న్యాయమూర్తి జస్టిస్‌ సంజయ్‌కిషన్‌ కౌల్‌

సాక్షి, హైదరాబాద్‌: న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం ఉత్తమ మార్గమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ సంజయ్‌కిషన్‌ కౌల్‌ పేర్కొన్నారు. కోర్టులు, చట్టాల ద్వారా అందేది కక్షిదారులపై బయటి నుంచి రుద్దిన పరిష్కారమే అవుతుందని.. మనుషులంతా కూర్చుని సంప్రదింపులతో జరిపే మానవీయ పరిష్కారం కాదని చెప్పారు. విద్వేష భావనలు, విద్వేష ప్రసంగాలతో కలుషితం అవుతున్న సమాజంలో సోక్రటీస్‌ వంటి మహనీయులు ప్రవచించిన జీవన విధానం మంచిదని సూచించారు. శనివారం హైదరాబాద్‌ షామీర్‌పేటలోని నల్సార్‌ న్యాయ విశ్వవిద్యాలయంలో 20వ స్నాతకోత్సవం జరిగింది. ఇందులో సుప్రీం కోర్టు న్యాయమూర్తి, జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా) కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్‌ సంజయ్‌కిషన్‌ కౌల్‌ ముఖ్య అతిథిగా, సుప్రీం న్యాయమూర్తి జస్టిస్‌ పీఎస్‌ నరసింహ గౌరవ అతిథిగా హాజరయ్యారు.

ఐదేళ్లలో 661 పులుల మృత్యువాత


సహజ, ఇతర కారణాలతో 516 పులుల మృతి

వేటాడి 126 పులులను మట్టుబెట్టారు

అసహజంగా 19 పులుల మృతి

కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ వెల్లడి

సాక్షి, అమరావతి: అడవిలో పులుల సగటు జీవిత కాలం సాధారణంగా 10 నుంచి 12 ఏళ్లలోపు ఉంటుందని కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ తెలిపింది. వృద్ధాప్యం, వ్యాధులు, అంతర్గత పోరాటాలు, విద్యుదాఘాతం, రోడ్డు, రైలు ప్రమాదాల కారణంగా ఎక్కువగా పులులు మరణిస్తున్నాయని పేర్కొంది. గత ఐదేళ్లుగా చూస్తే ఎక్కువగా పెద్ద పులుల మరణాలున్నాయని, వీటిలో ఎక్కువ శిశుమరణాలున్నట్లు గుర్తించామని కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఇటీవల వెల్లడించింది. దేశంలో వివిధ రాష్ట్రాల్లో మొత్తం 661 పులులు మృతి చెందాయని, వీటిలో సహజ, ఇతర కారణాలతోనే 516 పులులు మృతి చెందినట్టు తెలిపింది. మరో 126 పులులను వేటాడడం ద్వారా హతమార్చారని తెలిపింది. వేటకాకుండా.. అసహజంగా 19 పులులు మరణించాయంది. పులులను వేటాడుతున్న వారిపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చర్యలు తీసుకుంటున్నాయని, అరెస్ట్‌లు చేస్తున్నాయని తెలిపింది. ప్రాజెక్టు టైగర్, టైగర్‌ రేంజ్‌ రాష్ట్రాలు పులుల సంరక్షణపై అవగాహన పెంచుతున్నాయని పేర్కొంది. ఇందుకోసం రాష్ట్రాలకు నిధులిస్తున్నామని, వన్యప్రాణుల ఆవాసాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్రాలకు నిధులు మంజూరు చేస్తున్నట్టు కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ పేర్కొంది.





నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం వైఎస్‌ జగన్‌

సాక్షి,అమరావతి: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కుమారుడి వివాహ వేడుకకు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. విజయవాడలోని ఏ–కన్వెన్షన్‌ సెంటర్‌లో శనివారం జరిగిన వేడుకలో సీఎం పాల్గొని వరుడు వెంకటేష్, వధువు పూజలను ఆశీర్వదించారు.

ఏయూలో ఉద్యోగాల కోత కథనాలన్నీ అవాస్తవాలే

ఏయూ అకడమిక్‌ డీన్‌ ఆచార్య ఎ.కిశోర్‌బాబు వెల్లడి

ఏయూ క్యాంపస్‌: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యుల ఉద్యోగాల భర్తీలో 200 పోస్టులకు కోత అని, ఏయూకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందంటూ పత్రికల్లో వచ్చిన కథనాల్లో ఏమాత్రం వాస్తవాలు లేవని ఏయూ అకడమిక్‌ డీన్‌ ఆచార్య ఎ.కిశోర్‌బాబు తెలిపారు. శనివారం పచ్చ పత్రికల్లో వచ్చిన కథనాలపై ఆయన వివరణ ఇచ్చారు. 2015–16లో అప్పటి టీడీపీ ప్రభుత్వం నియమించిన రేషనలైజేషన్‌ కమిటీ అధ్యయనం తరువాత 2017లో ఉన్నత విద్యాశాఖ జీవోఎంఎస్‌ 39ని విడుదల చేసిందని, దీనిలో ఏయూలో 936 ఖాళీలకుగాను రేషనలైజేషన్‌ తరువాత 750 ఉద్యోగాలు ఉన్నట్లు తేల్చిందని చెప్పారు. కమిటీ సూచించిన ఖాళీల్లో తొలి దశలో 281, రెండో దశలో 104 ఉద్యోగాలు వెరసి 391 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయాలంటూ జీవో 39లో పేర్కొందని తెలిపారు. అయినప్పటికీ ఒక్క ఖాళీని కూడా భర్తీ చేయలేకపోయిందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ జీవోఎంఎస్‌ 61ని విడుదల చేస్తూ ఏయూలో ఒకే దఫాలో మొత్తం 726 ఖాళీలు భర్తీ చేయాలని సూచించిందని చెప్పారు. ప్రస్తుత రేషనలైజేషన్‌ కమిటీ గత ఎనిమిది నెలల కాలంగా శాస్త్రీయంగా పరిశీలన జరిపి అందరి నుంచి వివరాలు తీసుకుని 726 ఉద్యోగాలు భర్తీచేయడానికి నోటిఫికేషన్‌ సిద్ధం చేయాలని సూచించిందని వెల్లడించారు. దీనిని పరిశీలిస్తే ఏయూలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017లో భర్తీ చేయాలని విడుదల చేసిన ఖాళీల కంటే అధికంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రస్తుత ప్రభుత్వం సూచించిందనే వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. ఏయూ అవసరాల దృష్ట్యా మరిన్ని ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

కేవలం 24 పోస్టులే తగ్గాయి

ప్రస్తుతం ఏయూలో దూరవిద్య కేంద్రం పూర్తిగా ఆటోమేషన్‌ చేయడంతో పాటు విజయనగరం, కాకినాడ, తాడేపల్లిగూడెం పీజీ సెంటర్‌లను మూసివేయడం, ఇతర విశ్వవిద్యాలయాల్లో విలీనం చేయడం జరిగింది. క్యాంపస్‌లో న్యూక్లియర్‌ కెమిస్ట్రీ, బయో ఇనార్గానిక్‌ కెమిస్ట్రీ, బయో ఆర్గానిక్‌ కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్‌ కెమిస్ట్రీ వంటి కోర్సులకు విద్యార్థుల నుంచి తగినంత స్పందన లేకపోవడంతో నిలిపివేశారు. దీనికారణంగా కేవలం 24 ఉద్యోగాలు మాత్రమే తగ్గాయనే వాస్తవాన్ని గుర్తెరగాలని సూచించారు.

రెండున్నరేళ్ల చిన్నారికి రూ.లక్ష సాయం

మానవత్వం చాటుకున్న సీఎం జగన్‌

గాంధీనగర్‌ (విజయవాడ సెంట్రల్‌): ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. విజయవాడ నగరంలోని ఏ కన్వెన్షన్‌ సెంటర్‌లో శనివారం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కుమారుని వివాహానికి సీఎం హాజరయ్యారు. తిరిగి వెళ్లే సమయంలో అక్కడ ఎడమ కన్ను, చెవి అంగవైకల్యం.. మల్టిపుల్‌ డిజబిలిటీతో బాధపడుతున్న రెండున్నర ఏళ్ల నారాయణ నిఖిల్‌ను ముఖ్యమంత్రి పరామర్శించారు. నగరంలోని భవానిపురం, 38 వార్డు కొత్తపేటలో నివాసం ఉంటున్న బైపిళ్ళ రమేష్, లక్ష్మీ పద్మ దంపతుల కుమారుడు నారాయణ నిఖిల్‌ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడని మాజీమంత్రి, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యను విన్న జగన్‌.. చిన్నారికి వైద్య సేవలు నిమిత్తం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఎన్టీఆర్‌ జిల్లా కలెక్టర్‌ ఎస్‌.ఢిల్లీరావును ఆదేశించారు. ఈ మేరకు తక్షణమే ఢిల్లీరావు వైద్య సేవల నిమిత్తం రూ.లక్ష చెక్కును కలెక్టరేట్‌లో అందజేశారు.



బాధితురాలి కష్టం వింటున్న సీఎం జగన్‌



చెక్కును అందజేస్తున్న కలెక్టర్‌ ఢిల్లీరావు

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

- ఇడుపులపాయలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న సీఎం జగన్‌
- ఆత్మీయ నేతను స్మరించుకున్న ప్రజాప్రతినిధులు

సాక్షి ప్రతినిధి, కడప: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయనకు శనివారం ఇడుపులపాయలోని వైఎస్సార్‌ ఘాట్‌లో ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు విజయవాడ నుంచి మ.12.10 గంటలకు వైఎస్సార్‌ ఘాట్‌కు చేరుకోగా, అప్పటికే అక్కడున్న తల్లి వైఎస్‌ విజయమ్మ, దివంగత వైఎస్‌ జార్జిరెడ్డి సతీమణి భారతమ్మ, డాక్టర్‌ ఈసీ సుగుణమ్మ, ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి, వైఎస్‌ సుధీకర్‌రెడ్డి, వైఎస్‌ మనోహర్‌రెడ్డి, డాక్టర్‌ వైఎస్‌ అభిషేక్‌రెడ్డి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం.. డాక్టర్‌ వైఎస్సార్‌ సమాధిపై పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు. అక్కడే ఘాట్‌లో ఉన్న వైఎస్సార్‌ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆ తర్వాత ఇడుపులపాయ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితోపాటు వైఎస్సార్‌ ఘాట్‌ వద్ద డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖరరెడ్డికి డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి, 'మండలి' డిప్యూటీ చైర్మన్‌ జకియా ఖానం, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, టీజే సుధాకర్‌బాబు, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, డాక్టర్‌ సుధా, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి జెడ్పీ చైర్మన్‌ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్‌ సురేష్‌బాబు, ఆర్టీసీ చైర్మన్‌ మల్లికార్జునరెడ్డి, కలెక్టర్‌ విజయరామరాజు, ఎస్పీ కేకేఎన్‌ అన్బురాజన్, జేసి గణేష్‌కుమార్, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్‌ మౌర్య భరద్వాజ్‌ వ్యవసాయశాఖ సలహాదారులు ఇరంగిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉదయం వైఎస్సార్‌ తనయ వైఎస్‌ షర్మిల, మధ్యాహ్నం టీటీడీ చైర్మన్‌ భూమన కరుణాకర్‌రెడ్డి కూడా దివంగత నేతకు నివాళులు అర్పించారు. అనంతరం.. మధ్యాహ్నం ముఖ్యమంత్రి దంపతులు మ.2.15 గంటలకు కడప విమానాశ్రయం నుంచి విమానంలో గన్నవరం బయల్దేరి వెళ్లారు.



ఇడుపులపాయలోని వైఎస్సార్‌ ఘాట్‌ వద్ద నివాళులర్పిస్తున్న సీఎం వైఎస్‌ జగన్, కుటుంబ సభ్యులు

ఐటీ నోటీసులపై ఎందుకు స్పందించరు బాబు?

- ఇంకా అనేక స్కాంలు వెలుగులోకి వస్తాయి..
- కేంద్ర ప్రభుత్వ సంస్థల విచారణకు హాజరవ్వాల్సి ఉండొచ్చు
- లోకేశ్‌ ఎర్ర డైరీ పక్కనపెట్టి ఐటీ డైరీపై స్పందించాలి
- కందిపప్పు పంపిణీపై ఈనాడు తప్పుడు రాతలు
- పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



సాక్షి, అమరావతి : ఐటీ శాఖ జారీచేసిన నోటీసులపై జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నా టీడీపీ అధినేత చంద్రబాబు ఎందుకు స్పందించడంలేదని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు. రెండెకరాలతో రాజకీయ జీవితం ప్రారంభించిన చంద్రబాబుకి ఈరోజు రూ.లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎక్కడ్నుంచి వచ్చాయని.. ఇసుక దోపిడీ నుంచా.. రాజధాని అమరావతి కాంట్రాక్టర్ల నుంచా.. లేదంటే హెరిటేజ్‌ పాల వ్యాపారం చేస్తేనే అన్ని రూ.లక్షల కోట్లు వచ్చాయా? అని ఆయన ప్రశ్నించారు. వీటన్నింటికీ చంద్రబాబు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్‌ చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

రాజధాని పేరిట ఏ కాంట్రాక్టరు నుంచి ఎంత తీసుకున్నారు? తన పర్సనల్‌ సెక్రటరీ ఎంత వసూలు చేశాడనేది ప్రజలకు ఆయన స్పష్టంచేయాలి. పోనీ, కనీసం.. తమకేమీ ఐటీశాఖ నోటీసులు రాలేదని.. వాటికి మేమేమీ సమాధానాలివ్వలేదనైనా చెప్పాల్సిన బాధ్యత చంద్రబాబుకు ఉంది. ఇక లోకేశ్‌ ఎర్ర డైరీ పక్కన బెట్టి ఐటీ డైరీపై స్పందించాలి. చంద్రబాబు మోసాలు.. రామోజీ రాతలూ ఒకటే. స్కిల్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ కుంభకోణం, కేబుల్, లిక్కర్‌ పంచాయితీలు ఇలా అనేక స్కాంలు వెలుగులోకి రానున్నాయి. అన్నింటిలోనూ చంద్రబాబు దోషిగా నిలబడాల్సిన ఆధారాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఐటీ శాఖ నోటీసులు, రేపు మరిన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థల విచారణకు హాజరవ్వాల్సిన చంద్రబాబులో రోజురోజుకూ భయం పెరుగుతోంది. అందుకే ఇటీవల కేంద్ర పెద్దల కాళ్లు పట్టుకునేందుకు తహతహలాడుతున్నారు. 2024 ఎన్నికల తర్వాత బాబు రాజకీయంగా కనుమరుగు కావడం ఖాయం.

కందిపప్పుపై ఈనాడు అడ్డగోలు రాతలు..

కందిపప్పు పంపిణీపై ఈనాడులో రామోజీ అడ్డగోలు రాతలు రాస్తున్నారు. బాబు హయాంలో కిలో కందిపప్పుపై రూ.23 సబ్సిడీ ఇచ్చారు. మా ప్రభుత్వం వచ్చాక రూ.80 సబ్సిడీ ఇచ్చాం. బాబు ఐదేళ్లలో కందిపప్పు పంపిణీపై రూ.1,605 కోట్లు ఖర్చుచేస్తే.. మా ప్రభుత్వం నాలుగేళ్లలో రూ.3,019 కోట్లు ఖర్చుచేసి 3 లక్షల టన్నులను పంపిణీ చేశాం. రామోజీకి టీడీపీ హయాంలో జరిగిన తప్పులేమీ కనిపించవు.

మనసుతో పాలించిన మహానేత వైఎస్సార్‌

- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వైఎస్సార్‌ వర్ధంతి కార్యక్రమాలు
- పలు చోట్ల అన్నదాన, వస్త్రదాన తదితర సేవా కార్యక్రమాలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, అభిమానులు, వైఎస్సార్‌సీపీ నేతలు

సాక్షి, అమరావతి/సాక్షి, నెట్‌వర్క్‌: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఆ మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు.. అందించిన మానవీయ, సుపరిపాలనను స్మరించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల అభిమానులు, కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదానం, అన్నదానం, వస్త్రాల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారంటూ వైఎస్సార్‌ను గుర్తుచేసుకున్నారు.

అభిమాన నేతను తలచుకొంటూ..

ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల వ్యాప్తంగా వైఎస్సార్‌ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మహానేత విగ్రహాలు, చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. వాడవాడలా ప్రజలు తమ అభిమాన నేత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అమలాపురంలో మంత్రి పినిపే విశ్వరూప్, రామచంద్రపురంలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, అల్లవరం మండలం కోడూరుపాడులో అమలాపురం ఎంపీ చింతా అనురాధ, కాకినాడలో ఎంపీ వంగా గీత, కొవ్వూరులో హోం మంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరంలో ఎంపీ మార్గాని భరత్‌రామ్‌ వైఎస్‌ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆ పార్టీ నేతలు

వాడవాడలా సేవా కార్యక్రమాలు

ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదానం, వస్త్రదానం కార్యక్రమాలు నిర్వహించారు. నూజివీడు నియోజకవర్గంలో ఎంపీ కోటగిరి శ్రీధర్, తాడేపల్లిగూడెంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వైఎస్సార్‌ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోరంకిలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీ వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్‌తో పాటు హెలికాప్టర్‌ ప్రమాదంలో అశువులు బాసిన ఆయన చీఫ్‌ సెక్యూరిటీ ఆఫీసర్‌ జాన్‌ వెస్లీ విగ్రహానికి కూడా ప్రజలు పూల మాలలు వేశారు. పల్నాడులో మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేమూరులో మంత్రి మేరుగు నాగార్జున, రేపల్లెలో ఎంపీ మోపిదేవి వైఎస్‌ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

ఉమ్మడి చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో వైఎస్సార్‌ వర్ధంతి కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. రక్తదాన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కడపలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, తన నివాసంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి క్యాంప్‌ కార్యాలయంలో ఎంపీ గురుమూర్తి, కుప్పం బస్టాండు వద్ద ఎంపీ రెడ్డప్ప, నంద్యాలలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, దేవనకొండలో మంత్రి గుమ్మనూరు జయరాం, బ్రహ్మసముద్రంలో మంత్రి ఉషశ్రీ చరణ్, అనంతపురంలో ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్‌ వైఎస్సార్‌కు నివాళులర్పించారు. ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి వైఎస్సార్‌ స్మృతి వనం వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్‌ బీసీ సంఘం కార్యాలయంలో మహానేత వైఎస్సార్‌కు నివాళులరిక్పంచారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో..

సంక్షేమ పాలనతో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి కొనియాడారు. తన తండ్రి బాటలోనే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, సంక్షేమ పాలనలో సీఎం వైఎస్‌ జగన్‌ కూడా తనదైన ముద్ర వేశారని ప్రశంసించారు. మనసున్న వ్యక్తి పాలకుడైతే ప్రజలు సంతోషంగా ఉంటారనేదానికి వైఎస్సార్‌ పాలనా కాలమే నిదర్శనమన్నారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సజ్జలతోపాటు మంత్రులు, పలువురు పార్టీ నేతలు వైఎస్సార్‌ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌ బాటలోనే సీఎం జగన్‌ కూడా మడమ తిప్పకుండా పరిపాలిస్తున్నారని గుర్తుచేశారు. వైఎస్సార్‌ ఇప్పటికీ ప్రజల మనసుల్లో జీవించి ఉన్నారని కొనియాడారు. మంత్రులు మేరుగు నాగార్జున, జోగి రమేష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

12 యూనివర్సిటీలకు పాలక మండళ్లు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలకు పాలకమండళ్లను (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె.శ్యామలరావు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. కుప్పం ద్రవిడియన్ వర్సిటీ, కడపలోని వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్, యోగి వేమన, నెల్లూరులోని విక్రమ సింహపురి, రాజమహేంద్రవరంలోని నన్నయ, అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ, జేఎన్‌టీయూ, మచిలీపట్నంలోని కృష్ణా, కాకినాడలోని జేఎన్‌టీయూ, కర్నూలులోని అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీతో పాటు తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాలకు పాలక మండళ్లను నియమించారు. పాలక మండళ్లు మూడేళ్లపాటు కొనసాగుతాయి.

రాష్ట్రంలో ముగ్గురికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

5న రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలో వీరికి అవార్డులు అందజేయనున్నారు. నెల్లూరు జిల్లా కొండాయపాలెం ఎస్‌సీపీఎస్‌కు చెందిన మేకల భాస్కరరావు, విశాఖ జిల్లా శివాజీపాలెంలోని జీవీఎంసీపీకి చెందిన మురహరిరావు ఉమాగాంధీ, అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఎస్ఆర్ఆర్‌జెడ్పీ హైస్కూలుకు చెందిన సీతంఆంజనేయులును జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు కేంద్ర విద్యాశాఖ శనివారం ప్రకటించింది.

ఆంధ్ర వైద్య కళాశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్


ప్రిన్సిపాల్‌కు సర్టిఫికెట్ అందజేస్తున్న శివయ్య

మహారాణిపేట(విశాఖ దక్షిణ): ఆంధ్ర వైద్య కళాశాలకు ఐఎస్‌వో 9001: 2015 సర్టిఫికెట్ లభించింది. వైద్య, విద్య రంగాల్లో సేవలందించినందుకు గాను హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఐఎస్‌వో 9001: 2015 సర్టిఫికెట్ ప్రకటించింది. వైద్య విద్యా సేవల నాణ్యతపై రెండో సర్వే తర్వాత ఐఎస్‌వో ధ్రువీకరణ పత్రాన్ని ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజుకు హెచ్‌వైఎం ఇంటర్నేషనల్‌కు చెందిన శివయ్య శనివారం అందజేశారు. ఆంధ్ర వైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాల సంవత్సరంలో ఐఎస్‌వో 9001:2015 సర్టిఫికెట్ రావడంపై ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సర్టిఫికెట్ ఏడాది కాలం పాటు వ్యాలిడిటితో జారీ చేశారు. హెచ్‌వైఎం మొదటి సారి 2022 ఆగస్టు 16వ తేదీన జారీ చేశారు. రెండోసారి ఇప్పుడు ధ్రువీకరణ పత్రం అందించారు.

'వర్జీనియా'కు రికార్డు ధర



జంగారెడ్డిగూడెం: ఈ ఏడాది వర్జీనియా పొగాకుకు రికార్డుస్థాయిలో ధర పలకడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని ఐదు వర్జీనియా పొగాకు వేలం కేంద్రాల్లో పొగాకు వేలం దశల వారీగా ముగిసింది. గత ఏడాది కంటే కేజీ సరాసరి ధర రూ.50 పైగానే లభించింది. ఎన్ఎల్ఎస్ (ఉత్తర ప్రాంత తేలిక నేలలు) ప్రాంతంలో పండే వర్జీనియాకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. ఈ పరిధిలో జంగారెడ్డిగూడెం 1, 2 వేలం కేంద్రాలు, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి వేలం కేంద్రాలు ఉన్నాయి. ఈ వేలం కేంద్రాల పరిధిలో మొత్తం రూ.1,422.53 కోట్ల విలువైన పొగాకు అమ్మకాలు జరిగాయి. ఎన్ఎల్ఎస్ పరిధిలో 55 మిలియన్ కిలోల పొగాకును రైతులు అమ్ముకున్నారు. గత ఏడాది ఎన్ఎల్ఎస్ పరిధిలో కేజీ సరాసరి ధర రూ.191.72 లభించగా, ఈ ఏడాది కేజీ సరాసరి ధర రూ.248 లభించింది. అంటే ఈ ఏడాది కేజీకి రూ.56.28 అధికంగా లభించింది.

కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా 'చేయూత'

వాల్మీకి, బుడగ జంగాలు, యెనేటి కొండా, బెంతో ఒరియా కులాల వారికి ప్రయోజనం

సాక్షి, అమరావతి: బుడగ జంగం, వాల్మీకి (ఎస్టీ), బెంతో ఒరియా, యెనేటి కొండా సామాజిక వర్గాల వారికి కుల ధ్రువీకరణ పత్రాల జారీలో కొన్ని ఇబ్బందులున్న దృష్ట్యా ఆయా సామాజిక వర్గాల వారికి వైఎస్సార్ చేయూత పథకం దరఖాస్తుకు కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలన్న నిబంధన నుంచి రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఆ సామాజిక వర్గాల వారు వైఎస్సార్ చేయూత పథకానికి స్వీయ ధ్రువీకరణ(సెల్ఫ్ డిక్లరేషన్)తో దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు పరిశీలించి అర్హులుగా గుర్తించవచ్చంటూ సెర్ప్ సీఈవో ఏఎండీ ఇంతియాజ్ అన్ని జిల్లాల డీఆర్‌డీఏ పీడీలకు సర్క్యులర్ జారీ చేశారు. రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల్లో 45–60 ఏళ్ల మధ్య వయసు గల అర్హులైన మహిళలకు ప్రభుత్వం వైఎస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా ఏటా రూ.18,750 చొప్పున ఒక్కొక్కరికీ నాలుగు విడతలుగా రూ.75 వేలు అందజేస్తున్న విషయం తెలిసిందే. నాలుగో విడత చేయూత కోసం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ మొదలైన నేపథ్యంలో సెర్ప్ సీఈవో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.


గుంటూరులోని శ్రీరాంనగర్‌కు చెందిన హుస్సేన్‌బీకి వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మీనా


చిత్తూరులో చికిత్స పొందుతున్న అల్లమడుగుకి చెందిన పాపమ్మకు పింఛను అందిస్తున్న వలంటీర్ భావన


ఒంగోలు కొండయ్యబంకు వీధిలో మంచంపై ఉన్న దివ్యాంగుడు మనోజ్‌కుమార్‌కు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గీతాంజలి


ఏలూరులో క్షత్రియ దుర్గాబాయ్ అనే మహిళకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఎస్‌కే ఆషా


కాకినాడ జిల్లా వలసపాకలలో వృద్ధురాలు పెద్దఅప్పాయమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ వీరప్రసాద్


విశాఖ జిల్లా వడ్డాదికి చెందిన రావయమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కె.వినయ్‌కుమార్

91.97% పింఛన్ల పంపిణీ పూర్తి

సాక్షి, అమరావతి: అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు, వివిధ చేతి వృత్తిదారులతోపాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మొత్తం 91.97 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ పూర్తయింది. శనివారం కూడా వలంటీర్లు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి పింఛన్ల పంపిణీ నిమిత్తం ప్రభుత్వం మొత్తం 64,04,458 మంది లబ్ధిదారులకు రూ.1,764.83 కోట్లు విడుదల చేయగా, శనివారం సాయంత్రం వరకు 58,90,160 మంది లబ్ధిదారులు రూ.1,622.54 కోట్ల మొత్తాన్ని అందుకున్నారు. తిరుపతి జిల్లాలో అత్యధికంగా 94.66 శాతం మంది లబ్ధిదారులకు పంపిణీ పూర్తయినట్లు సెర్ప్ అధికారులు వెల్లడించారు.

రాష్ట్రంలో మరో 54 రైతు బజార్లు

రూ.41.09 కోట్లతో నిర్మాణం.. రూ.4.50 కోట్లతో నాడు-నేడు కింద మరికొన్ని ఆధునికీకరణ

- ఇప్పటికే 15 బజార్లు ప్రారంభం
- మరో 3 బజార్లు ఈ నెల 15న ప్రారంభించేందుకు ఏర్పాట్లు

సాక్షి, అమరావతి:

రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాలతోపాటు మండల కేంద్రాల్లో కొత్తగా మరిన్ని రైతు బజార్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. రూ.41.09 కోట్ల వ్యయంతో ఒకేసారి 54 కొత్త రైతు బజార్లను నెలకొల్పుతోంది. వీటిలో ఇప్పటికే 15 రైతు బజార్లు అందుబాటులోకి రాగా.. మరో 3 రైతు బజార్లు ఈ నెల 15న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులతో పాటు నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా రైతుబజార్లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన సమయానికి ఏపీలో 87 రైతు బజార్లు ఉండేవి. కొత్త రైతు బజార్ల ఏర్పాటు ప్రతిపాదన ఏళ్ల తరబడి ఉన్నప్పటికీ స్థలాల కొరత, నిధుల లేమి సాకుతో గత టీడీపీ ప్రభుత్వం వాటి జోలికి పోలేదు. ఉన్న రైతు బజార్లలోనూ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఫలితంగా రైతులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రైతుబజార్ల ఏర్పాటుతో పాటు ఇప్పటికే ఉన్న రైతు బజార్లలో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టింది. కాకినాడ జిల్లాలో 10, తూర్పు గోదావరి జిల్లాలో 4, విజయనగరం, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాల్లో 3 చొప్పున, విశాఖపట్నం, ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో 2 చొప్పున, అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, బాపట్ల, తిరుపతి, నంద్యాల, కర్నూలు, ఎన్టీఆర్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున నిర్మిస్తారు. వీటిలో 11 టెండర్ల దశలో ఉండగా, 7 బేస్‌మెంట్ దశ, 8 రూఫ్‌స్థాయి, 5 సీలింగ్ స్థాయిల్లో ఉండగా, మరో ఐదుచోట్ల టెండర్లు పిలవాల్సి ఉంది.


విజయవాడ ఏపీఐఐసీ కాలనీలో నిర్మాణం పూర్తయిన రైతుబజార్

నాడు-నేడు కింద మౌలిక వసతుల కల్పన

నాడు–నేడు కింద రూ.4.50 కోట్ల అంచనా వ్యయంతో విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, వైఎస్సార్ జిల్లాల్లోని మొత్తం రైతుబజార్లను ఆధునికీకరిస్తున్నారు. శిథిలమైన షెడ్ల పునర్నిర్మాణంతో పాటు ఆర్వో ప్లాంట్స్, విద్యుత్, మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. పార్కింగ్, హోర్డింగ్స్, ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో స్వయం సంవృద్ధి సాధించే దిశగా రైతుబజార్లను తీర్చిదిద్దుతున్నారు.

ఒకేసారి 54 రైతు బజార్ల నిర్మాణం



గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి 54 కొత్త రైతు బజార్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటిలో 15 రైతుబజార్ల సేవలు అందుబాటులోకి రాగా.. మరో 3 రైతుబజార్లను ఈ నెల 15న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశాం. మిగిలిన వాటిని దశల వారీగా ప్రారంభిస్తాం.

– ముల్లంగి నందకిషోర్, సీఈవో, రైతుబజార్లు

పీఎం విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోండి

- ఈ పథకానికి 18 రకాల చేతివృత్తిదారులు అర్హులు
- అర్హులకు సర్టిఫికెట్, గుర్తింపు కార్డు
- రూ.3లక్షల వరకు హామీ లేని రుణం
- రూ.15వేల రాయితీతో టూల్ కిట్స్
- గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుకు అవకాశం: పరిశ్రమల శాఖ

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను రాష్ట్రంలోని సంప్రదాయ చేతివృత్తిదారులంతా ఉపయోగించుకోవాలని పరిశ్రమల శాఖ కోరింది. వీరి కోసం ఐదేళ్ల వ్యవధిలో రూ.13,000 కోట్లను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే సమకూర్చనుందని తెలిపింది. పరిశ్రమల శాఖ నోడల్ ఏజెన్సీగా ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయనున్నట్లు ఆ శాఖ సంయుక్త సంచాలకులు రామలింగేశ్వరరాజు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా అర్హులైన చేతివృత్తిదారులకు ఆధునిక నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి.. తగిన ఆధునిక పనిముట్లను సరఫరా చేస్తారని చెప్పారు. అలాగే రుణ సదుపాయం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. ఈ పథకానికి.. వడ్రంగి, పడవల తయారీ, కమ్మరి, ఆయుధాల తయారీ, సుత్తి, ఇతర పనిముట్ల తయారీ, తాళాల మరమ్మతులు, శిల్ప కళాకారులు, స్వర్ణకారులు, కుమ్మర్లు, చెప్పులు కుట్టేవారు, తాపీ పనిచేసేవారు, బుట్టలు, చాపలు, చీపుర్లు, బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు అల్లేవారు, బట్టలు ఉతికే రజకులు, బట్టలు కుట్టే దర్జీలు, చేపల వలల తయారీదారులు.. ఇలా 18 రకాల చేతివృత్తిదార్లు అర్హులని తెలిపారు.

5 శాతం వడ్డీకే 3 లక్షల రుణం..

తగిన అర్హతలు ఉన్నవారు పీఎం విశ్వకర్మ యోజనకు నమోదు చేసుకుంటే వారికి సర్టిఫికెట్‌తోపాటు గుర్తింపు కార్డు ఇస్తారు. దీని ద్వారా వారికి ప్రయోజనాలు కల్పిస్తారు. రూ.15 వేల విలువ గల పనిముట్లను రాయితీపై అందిస్తారు. శిక్షణ సమయంలో రోజుకు రూ.500 చెల్లించడంతోపాటు భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తారు. అర్హత కలిగిన వారికి తొలి విడత వ్యాపార వృద్ధి కోసం రూ.లక్ష రుణం ఇస్తారు. ఈ మొత్తాన్ని తీర్చాక రెండో విడతగా రూ.2లక్షలు రుణం అందిస్తారు. ఇలా ఏ హామీ లేకుండానే రూ.3 లక్షలు రుణం ఐదు శాతం వడ్డీకే లభిస్తుంది. అంతేకాకుండా అర్హులైన వారికి మార్కెటింగ్, బ్రాండింగ్ సదుపాయాలు కల్పిస్తారు.

అర్హతలివే..

పీఎం విశ్వకర్మ యోజనకు 18 ఏళ్లు నిండి కుటుంబ వృత్తిగా ఉన్న వృత్తిదారులు అర్హులు. కుటుంబంలో ఒకరికే అవకాశం ఉంటుంది. కుటుంబంలో ఒక్కరు కూడా ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండకూడదు. గత ఐదేళ్లలో ఏ ఇతర పథకం కింద రుణం పొంది బాకీ ఉండకూడదు. అర్హతలు ఉన్నవారు సమీప గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్‌లలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంకు పాస్ పుస్తకం, రేషన్ కార్డు డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది.

డిప్లొమాలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విద్యార్థులకు అత్యున్నతస్థాయి విద్యనందించాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం. సాంకేతిక విద్యలోనూ సీఎం జగన్ పలు సంస్కరణలు చేపట్టారు. విద్యార్థులు చదువు పూర్తి చేయగానే మంచి కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చేలా పాఠ్యాంశాల్లో కూడా మార్పులు చేస్తున్నారు. సాంకేతిక విద్యలో ప్రభుత్వం ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా కరిక్యులమ్‌లో మార్పులు తెచ్చింది. డిప్లొమా స్థాయి నుంచి ఇండస్ట్రీ కనెక్ట్ విధానాన్ని అమలు చేస్తోంది. తాజాగా డిప్లొమాలో తొలిసారిగా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను ముద్రిస్తోంది. ఈ విద్యా సంవత్సరం (2023–24)లో డిప్లొమా మొదటి ఏడాదికి ఆరు బ్రాంచ్‌లలో కొత్త కరిక్యులమ్ ప్రకారం 17 థియరీ, 10 ల్యాబ్ మాన్యువల్స్‌ను ప్రచురిస్తోంది. త్వరలో ఆటోమొబైల్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌లలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. అదనపు సమాచారం కోసం పాఠ్యపుస్తకాల్లో వెబ్ లింక్‌లు, ఆడియో విజువల్ విద్యా సమాచారానికి అనుగుణంగా డిజిటల్ లింక్‌లు పొందుపరిచారు. విద్యార్థులు డిప్లొమా పరీక్షలతోపాటు బహుళ జాతీయ సంస్థ, పలు కంపెనీల్లో ఉద్యోగాలు సాధించేలా మంచి క్వశ్చన్ బ్యాంక్‌లను కూడా రూపొందించడం విశేషం.

విద్యార్థులకు అందుబాటు ధరల్లో

ఇప్పటివరకు డిప్లొమా కోర్సుల్లో బోధనకు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి ఆమోదించిన పాఠ్య పుస్తకాలు అందుబాటులో లేవు. ఈ పరిస్థితుల్లో పుస్తకాల ఎంపికలో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. దీంతో విద్యార్థులకు మేలు చేకూర్చేలా సొంతంగా పాఠ్యపుస్తకాలు రూపొందించాలని సాంకేతిక విద్యా శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో సాంకేతిక విద్య, శిక్షణ మండలి తక్కువ ధరకు నాణ్యమైన పాఠ్య పుస్తకాలు, ప్రయోగశాల కరదీపికల ప్రాజెక్టును ప్రారంభించింది. వీటి రూపకల్పనకు ప్రత్యేక అధ్యాపక బృందాన్ని ఎంపిక చేసింది. పాఠ్య పుస్తక ప్రచురణలో 46 మంది రచయితలు, 20 మంది సంపాదకులు సేవలు అందించారు. నేషనల్ అక్రెడిటేషన్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం అభ్యాస ఫలితాలకు తగినట్లుగా కంటెంట్‌ను రూపొందించింది. మార్కెట్ ధరలతో పోల్చితే తక్కువ ధరకు పాఠ్య పుస్తకాలను అందించనుంది. గతంలో ఏ పుస్తకం కొనాలన్నా రూ.200–రూ.300 ఖర్చు అయ్యేది. ఇప్పుడు మెరుగైన విషయ పరిజ్ఞానంతో ప్రభుత్వమే రూ.100 లోపు ధరలకు పాఠ్యపుస్తకాలను అందించనుంది. ముద్రిత ధరపై మరో 20 శాతం మేర సాంకేతిక విద్య, శిక్షణ మండలి ప్రత్యేక రాయితీని కల్పిస్తోంది.


కొద్ది రోజుల్లోనే అందుబాటులోకి

కొద్ది రోజుల్లోనే డిప్లొమా మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తెస్తాం. ఇప్పటికే సాధారణ సబ్జెక్టుల పుస్తకాలు, ల్యాబ్ మాన్యువల్‌లు సిద్ధంగా ఉన్నాయి. సీఎం జగన్ సూచనలతో సాంకేతిక విద్యా శాఖ, శిక్షణ మండలి పాఠ్యపుస్తకాలను ముద్రిస్తోంది. ఇవి తక్కువ ధరకే లభిస్తాయి.

– చదలవాడ నాగరాణి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్

పీడీఎస్‌లోకి కొర్రలు

- సీఎం జగన్ విజ్ఞప్తితో కొర్రల కొనుగోలుకు అనుమతించిన కేంద్ర ప్రభుత్వం
- ఖరీఫ్‌లో జొన్నలు, రాగులతోపాటు కొత్తగా కొర్రల సేకరణ
- రాగులకు ఇచ్చే మద్దతు ధర క్వింటా రూ.3,846కే కొర్రల సేకరణ
- పీడీఎస్‌లో ఏడాదికి 1.80లక్షల టన్నుల చిరుధాన్యాల వినియోగం
- 750 కొనుగోలు కేంద్రాల్లో చిరుధాన్యాల సేకరణకు ఏర్పాట్లు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంతోపాటు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే రైతులు పండించిన చిరుధాన్యాలు (రాగులు, జొన్నలు) ఉత్పత్తులను మద్దతు ధరకు సేకరించి, తిరిగి వాటిని పీడీఎస్‌లోకి తీసుకొచ్చి లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తోంది. తాజాగా కొర్రలను సైతం కొనుగోలు చేసి పీడీఎస్‌లో పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసింది. ఈ ఖరీఫ్‌లో పౌరసరఫరాల సంస్థ ద్వారా 750 కొనుగోలు కేంద్రాల్లో సుమారు 60వేల టన్నులకు పైగా చిరుధాన్యాల సేకరణకు సమాయత్తం అవుతోంది.

ఫలించిన సీఎం జగన్ ప్రయత్నం

రాష్ట్రంలోని రైతులను చిరుధాన్యాల సాగువైపు నడిపించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పండించే చిరుధాన్యాలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. గత రబీ సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ రాగులు, జొన్నల సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే కొర్రలకు కూడా మద్దతు ధర ఇవ్వాలంటూ సీఎం వైఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల్లో రాగులు, జొన్నలు, మొక్కజొన్న, సజ్జలకు మాత్రమే మద్దతు ధర ప్రకటిస్తోంది. కానీ, సీఎం జగన్ విజ్ఞప్తితో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఖరీఫ్ సన్నద్ధతపై జాతీయ స్థాయి పౌరసరఫరాల శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో రాగులకు ఇచ్చే మద్దతు ధర క్వింటా రూ.3,846కే కొర్రలు కూడా కొనుగోలు చేసుకునేందుకు అనుమతిచ్చింది. ఇక జొన్నలను క్వింటా మద్దతు ధర రూ.3,225గా నిర్ణయించింది.

1.80 లక్షల టన్నుల చిరుధాన్యాలు అవసరం

ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రాగులు, జొన్నల పంపిణీ ప్రారంభించింది. తాజాగా కొర్రలు కూడా అందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏపీలో పీడీఎస్ వినియోగానికి ఏడాదికి రూ.1.80 లక్షల టన్నుల చిరుధాన్యాలను సేకరించాల్సి ఉంది. వీటిలో రాగులు అత్యధికంగా ఏడాదికి 89,760 టన్నుల అవసరం కాగా, మిగిలినవి జొన్నలు, కొర్రలు పంపిణీ చేస్తారు. ఏపీలో రాగులు, జొన్నలు, కొర్రలు పంటల విస్తీర్ణం తక్కువగా ఉండటంతో ఖరీఫ్‌లో రైతుల నుంచి సుమారు 60వేల టన్నుల వరకు సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 1.20లక్షల టన్నులను ఎఫ్‌సీఐ నుంచి సేకరించనున్నారు. సెప్టెంబర్ చివరి వారం నుంచి కొర్రలు, అక్టోబర్ చివరి వారం నుంచి రాగులు, జొన్నలు సేకరించనున్నారు.

చిరుధాన్యాలకు మద్దతు

చిరుధాన్యాల పంపిణీని తొలి దశలో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రారంభించాం. కార్డుదారుల ఇష్టప్రకారం ఉచితంగానే బియ్యం బదులు రెండు కిలోల రాగులు, జొన్నలు అందిస్తున్నాం. రాష్ట్రంలో తక్కువ విస్తీర్ణంలోనే ఈ పంటలు సాగవుతున్నాయి. ఫలితంగా తక్కువ ఉత్పత్తులు వస్తున్నాయి. అందుకే వెనుకబడిన జిల్లాలను ప్రాధాన్యంగా ఎంపిక చేసుకున్నాం. ఇక ధాన్యం సేకరణ మాదిరిగానే చిరుధాన్యాలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది. వ్యవసాయ క్షేత్రం నుంచి గోడౌన్లకు తరలించే వరకు స్వయంగా ప్రక్రియను చేపడుతోంది. రైతే స్వయంగా తరలిస్తే మద్దతు ధరతోపాటు గోనె సంచులు, హమాలీ, రవాణా ఖర్చులు సైతం చెల్లిస్తోంది.

– హెచ్.అరుణ్‌కుమార్, కమిషనర్, పౌరసరఫరాల శాఖ

ఆర్బీకేల పనితీరు అద్భుతం

- అన్ని రాష్ట్రాల్లోనూ ఏర్పాటుకు సిఫార్సు చేస్తాం
- విశాఖ పర్యటనలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు

సాక్షి, విశాఖపట్నం: వ్యవసాయంలో వినూత్న, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల పనితీరు అద్భుతంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ కమిటీ బృంద సభ్యులు కితాబిచ్చారు. కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందం స్టడీ టూర్‌లో భాగంగా రెండు రోజులుగా విశాఖపట్నం జిల్లాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా కమిటీ కన్వీనర్, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ అధ్యక్షతన రాష్ట్రంలో ఎరువులు లభ్యత, పంపిణీ తదితర అంశాలపై శనివారం కేంద్ర, రాష్ట్ర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీలోని పలువురు ఎంపీలు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలను సందర్శించామని, వాటి ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు దేవాలయాలతో సమానంగా ఆర్బీకేలు ఉన్నాయని, ఈ తరహా వ్యవస్థను మిగిలిన రాష్ట్రాల్లోనూ అమలుపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలవడంపై అభినందనలు తెలిపారు. ఈ సమీక్షలో వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ, నానో యూరియా వంటి అత్యాధునిక పద్ధతుల గురించి చర్చించారు. డాక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ యూరియా తదితర ఎరువులను ఆర్బీకేల ద్వారా రైతులకు సరఫరా చేయడం వల్ల వారికి తక్కువ ధరకే అందుబాటులోకి వస్తున్నాయని, ఈ విధానానికి ఎన్ఎఫ్ఎల్, ఆర్‌సీఎఫ్ వంటి సంస్థలు సహకరిస్తే మరింత నాణ్యంగా సేవలందించవచ్చని సూచించారు. ప్రస్తుతం వ్యవసాయంలో వినియోగిస్తున్న డ్రోన్ టెక్నాలజీ ఖర్చుతో కూడుకున్నది కావడం వల్ల రైతులందరికీ అందుబాటులోకి రావడం లేదని, డ్రోన్ ధరలు తగ్గేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు సానుకూలంగా స్పందించి కేంద్ర మంత్రిత్వ శాఖల దృష్టికి తీసుకువెళతామని చెప్పారు.


కేంద్ర, రాష్ట్ర అధికారులతో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు

ఎర్రనేలల్లో పసిడి పంట

కర్నూలు జిల్లాలో గోల్డ్ మైనింగ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు భూమిపూజ

తుగ్గలి(కర్నూలు): ఎర్ర నేలల్లో బంగారం పండనుంది. దాదాపు 45 ఏళ్లకు పైగా చేసిన సర్వేలు ఎట్టకేలకు ఫలించాయి. బంగారు నిక్షేపాలు వెలికితీసేందుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పగిడిరాయి–బొల్లవానిపల్లి మధ్య గోల్డ్ మైనింగ్ ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణానికి జియో మైసూర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ చార్లెస్ డెవినిష్, మేనేజింగ్ డైరెక్టర్ హనుమప్రసాద్ శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణ నమూనాను విడుదల చేశారు. అనంతరం చార్లెస్ డెవినిష్ మాట్లాడుతూ 30 ఎకరాల్లో దాదాపు రూ.200 కోట్లతో గోల్డ్ మైనింగ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

1945 తర్వాత ఇలాంటి ప్లాంట్ నిర్మించడం ఇదే తొలిసారి

దేశంలో 1945 సంవత్సరం తర్వాత ఇలాంటి ప్లాంట్ నిర్మించడం ఇదే తొలిసారి అని చార్లెస్ డెవినిష్ తెలిపారు. రోజుకు 1,000 నుంచి 1,500 టన్నుల వరకు ముడి సరుకును ఈ ప్లాంట్‌లో ప్రాసెసింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద ప్రాసెసింగ్ చేస్తున్నామని, వచ్చే ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ నాటికి ప్లాంట్ నిర్మాణం పూర్తయి పూర్తి స్థాయి ఉత్పత్తిని ప్రారంభిస్తామని వివరించారు. ప్లాంట్ ఏర్పాటైన తర్వాత ఏడాదికి 750 కిలోల బంగారం ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే కంపెనీలో 100 మందికి ఉపాధి కల్పించామని, మరో 200 మందికి ఉద్యోగాలు ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు మానస బిశ్వాల్, హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, గోల్డ్ మైనింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్లాంట్ ఏర్పాటుతో తుగ్గలి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


గోల్డ్ మైనింగ్ ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న చార్లెస్ డెవినిష్

ఏయూ వేదికగా ఉపాధ్యాయ వేడుకలు

- పూర్వ వైస్ చాన్సలర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గౌరవార్థం నిర్వహణ
- 160 మందికి ఉత్తమ సేవా అవార్డులు

సాక్షి, అమరావతి: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన రాష్ట్ర స్థాయి టీచర్స్ డే వేడుకలను విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీ ప్రొఫెసర్‌గా, వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ గౌరవార్థం ఈ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆంధ్రా యూనివర్సిటీలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది విద్యారంగంలో విశిష్ట సేవలందించిన 160 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రదానం చేయనుంది. ప్రభుత్వం ఏటా ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో పాటు ఈ ఏడాది ఇంగ్లిష్ బోధనలో మంచి ప్రావీణ్యం కనబరిచిన వారికి సైతం ప్రత్యేక అవార్డులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకోసం ప్రపంచ స్థాయిలో ఉపాధ్యాయుల నైపుణ్యాలను పరీక్షించే అతిపెద్ద సంస్థ అయిన సెంటర్ ఫర్ టీచర్ అక్రిడిటేషన్ (సెంటా) సహకారాన్ని తీసుకుంది. ఉత్తమ ఇంగ్లిష్ ప్రావీణ్యం గల ఉపాధ్యాయులను సెంటా పరీక్ష ద్వారా ఎంపిక చేసి, వారికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో అవార్డులను ప్రదానం చేస్తుంది.

యెహోవా! డాంబికులు నీ సన్నిధిని నిలువలేరు.
పాపము చేయువారందరు నీకు అసహ్యులు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, నిజ శ్రావణ మాసం, **తిథి:** బ.చవితి రా.11.23 వరకు, తదుపరి పంచమి, **నక్షత్రం:** రేవతి సా.4.10 వరకు, తదుపరి అశ్విని, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** సా.4.31 నుండి 5.20 వరకు, **అమృతఘడియలు:** ప.1.54 నుండి 3.24 వరకు.

సూర్యోదయం : 5.49
సూర్యాస్తమయం : 6.11
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మల్లికార్జున్ ఖర్గే (కాంగ్రెస్ అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ముంబైలో మీటింగ్ అయ్యాక ఢిల్లీ బయల్దేరే ముందు రాహుల్, నేను, సోనియాజీ.. ఇంకా శరద్ పవార్, నానా పటోలే, ఉద్ధవ్ ఠాక్రే మళ్లొకసారి మీట్ అయ్యాం. మీట్ అయింది కూడా వేరే ఎక్కడో కాదు. అదే గ్రాండ్ హయత్ హోటల్‌లో, అదే మీటింగ్ హాల్‌లో!

అయితే మేము ఆరుగురం మీట్ అవుదామనుకుని మీట్ అవలేదు. ఎటు వాళ్లకు అటు వీడ్కోలు చెప్పాక మీటింగ్ హాల్‌లో మేము మాత్రమే మిగిలి ఉన్నప్పుడు, "ఇప్పుడొక మంచి టీ తాగితే ఎలా ఉంటుంది?!" అని రాహుల్ అనడంతో అప్పటికప్పుడు సంభవించిన మీట్ అది. అక్కడున్న సీట్లు దగ్గరకు చేసుకుని అందరం కూర్చున్నాం.

రాహుల్, నేను, సోనియాజీ ఢిల్లీ బయల్దేరాక... బహుశా శరద్‌జీ, పటోలే, ఉద్ధవ్ మధ్య కూడా ఇలాంటిదే మళ్లొక మీటింగ్ సంభవమౌతుందేమో... "ఇప్పుడొక మంచి పూరన్ పోలీ తింటే ఎలా ఉంటుంది?" అని పటోలే గానీ, ఉద్ధవ్ గానీ.. శరద్‌జీతో అంటే!

మొదటి రోజు మీటింగ్‌కి డిన్నర్ ఏర్పాట్లు చేయించింది ఉద్ధవ్ ఠాక్రేనే! "ఖర్గేజీ! పూరన్



పోలీ మరొకటి వేసుకోండి. చాలా బాగుంటుంది.." అని ఆయనే దగ్గరుండి మరీ నా చేత తినిపించారు. కర్ణాటకలో ఒబ్బట్టే మహారాష్ట్రలో పూరన్ పోలీ.

శరద్, ఉద్ధవ్, పటోలే.. ముగ్గురిదీ లోకల్. ముంబై మీటింగ్‌ని హోస్ట్ చేసింది కూడా ఆ ముగ్గురే. శరద్‌జీ ఎన్సీపీ ప్రెసిడెంట్. నానా పటోలే మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రెసిడెంట్. ఉద్ధవ్ శివసేన యూబీటీ ప్రెసిడెంట్.

ఆరుగురం రౌండ్‌గా కూర్చున్నాం.

"సర్! టీ తయారు కావడానికి కొంచెం టైమ్ పడుతుంది. మీరు వేచి ఉండగలరా?" అన్నాడు హెడ్ వెయిటర్ మా దగ్గరకు వచ్చి.

నేను రాహుల్ వైపు చూశాను.

రాహుల్ ఆ వెయిటర్‌ని దగ్గరకు పిలిచి, అతడు ముందుకు ఒంగినప్పుడు అతడి భుజం మీద చేయి వేసి, "టీ తయారు కావడానికా, టీని తయారు చేయడానికా? దేనికి పడుతుంది సమయం?" అని నవ్వుతూ అడిగారు.

"సారీ సర్! టీ తయారు చేయడానికి అనబోయి, టీ తయారు కావడానికి అని అన్నాను..." అన్నాడా హెడ్ వెయిటర్!

రాహుల్ నావైపు, శరద్‌జీ వైపు చూసి నవ్వారు. నానా పటోలే, ఉద్ధవ్ ఠాక్రే.. రాహుల్ వైపు చూసి నవ్వారు.

"టైమ్ పట్టనివ్వండి. మాకింకా టైమ్ ఉంది.. టీ మాత్రం అదిరిపోవాలి.." అని రాహుల్ ఆ వెయిటర్ భుజాన్ని మరోసారి తట్టి పంపించారు.

"అయినా రాహుల్‌జీ.. టీ తయారు కావడానికి, టీని తయారు చేయడానికి తేడా ఏంటి?!" అన్నారు ఉద్ధవ్, నానా పటోలే.

ఆ మాటకు రాహుల్ నవ్వారు.

"టీ తయారు కావడం అంటే గ్రాండ్ హయత్‌లోని మిగతా కస్టమర్‌లు అందరి కోసం తయారు కావడం. టీని తయారు చేయడం అంటే కేవలం మన ఆరుగురి కోసమే తయారు చేయడం..." అన్నారు రాహుల్.

సోనియాజీ రాహుల్ వైపు చూస్తూ మురిపెంగా నవ్వారు.

కొంత టైమ్ గడిచింది.

"సర్! టీ.." అంటూ టీ ట్రాలీతో వచ్చాడు హెడ్ వెయిటర్.

"టీ చాలా బాగుంది" అన్నారు సోనియాజీ.

"ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన కాంప్లిమెంటరీ టీ మేడమ్..." అన్నాడు హెడ్ వెయిటర్.

"ఊ.. చిక్కగా, రుచిగా ఉంది..." అన్నారు పటోలే, ఉద్ధవ్!

"టీ... నిజంగా చాలా బాగుంది..." అన్నారు రాహుల్!

"చాల్లెండి రాహుల్‌జీ ఇప్పటికే మోదీ గురించి చాలా మాట్లాడేశాం..." అన్నాన్నేను నవ్వుతూ.

రాహుల్ ఒక్కసారిగా భళ్లుమన్నారు.

"వచ్చే ఎన్నికల ఫలితాలు మోదీ మనకు కాంప్లిమెంటరీగా ఇచ్చే టీ అవుతుంది చూస్తుండండి" అన్నారు.

కాళ్ల బేరం ఖరీదెంత?

జనతంత్రం



వర్ధెల్లి మురళి

'**నూ**రు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకే గోవిందా' అంటారు. అది ఎగిరే రాబందుల గురించి మాత్రమే. వేలాది మందిని పీడించి పిప్పిచేసిన పెత్తందారీ రాబందుల సంగతి కాదు. లక్షలాది మంది మూలుగల్ని పీల్చేసిన రాజకీయ రాబందుల విషయం కాదు. ఈ రాబందులకు ఒక్క గాలివాన చాలదు. ఇంకో ప్రచండ మారుతం కావాలి. ఝుంఝూనిలం పరివ్యాప్తం కావాలి. దావానలమై దహించాలి. కానీ, మొదటి గాలివానలోంచే రానున్న ముప్పును ఆఘ్రాణించే నేర్పు వీటి నాసికలకున్నది. ఆ గ్రహింపు రాగానే వాటి రెక్కల పొగరు తాత్కాలికంగా ముడుచుకుపోతుంది. నక్క వినయాలు ఒంటబడతాయి. నంగినంగి మాట్లాడే కుటిలత్వం, వంగివంగి ప్రణమిల్లే అతి వినయం అలవాటవుతాయి.

ఆతడనేక స్కాములయందు ఆరియు తేరిన వృద్ధ రాజకీయ వృకోదరుడు. మొదటి తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిత్వంలోనే అవినీతి కేసులపై 20 స్టేలు తెచ్చుకోగలిగిన తాంత్రికుడు. రెండో దఫా ఐదేళ్ల పాలనలో మరో డజన్ స్కాములకు వ్యూహకర్త. ఈసారి లెక్క లక్షల కోట్లలో! ఎందుకో మంత్రం పారట్లేదేమో నన్న అనుమానం మొదలైంది. ముప్పు ముంచుకొస్తున్నదని ముక్కుపుటాలు హెచ్చరిస్తున్నవి. గుండె లోతుల్లోంచి తీతువు కూత వినిపిస్తున్నది. ఎక్కడో ఒక జంబూకం ఊళ వేస్తున్నది. సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త వేగంగా స్పందించారు. ఎక్కడెక్కడో తీగలు కలిపారు. ఫలితంగా సమీప బంధువుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి లభించింది. ఆమె సహకారంతో మరోసారి ఢిల్లీ 'పవర్' హౌస్‌లో పాదం మోపారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎదుట వంగివంగి విన్నపాలు చేసుకున్నారు. తన కంటే ఎంతో చిన్నదైన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎదుట చేతులు కట్టుకొని నిలుచున్నారు.. క్లాస్ టీచర్ ఎదుట పనిష్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న స్టూడెంట్ మాదిరిగా! ఆదాయ పన్ను (ఐటీ) విభాగం ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉంటుందన్న విషయం తెలిసిందే!

ఈ నెల నాలుగో తేదీనాడు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారు చంద్రబాబుకు ఒక నోటీసు ఇచ్చారు. దీనిపై ఒక వార్త 'హిందూస్థాన్ టైమ్స్'లో వచ్చింది. మరుసటి రోజున 'దక్కన్ క్రానికల్'లో నోటీస్ కాపీతో సహా మరింత వివరంగా వార్త అచ్చయ్యింది. అయినా చంద్రబాబు నుంచి గానీ, ఆయన పార్టీ నుంచి గానీ ఎలాంటి స్పందనా లేదు. యెల్లో మీడియా కూడా నిశ్శబ్దాన్ని పాటిస్తున్నది. ఎందుకంటే బుకాయించడానికి ఇక్కడ ఆస్కారం లేదు. చడీచప్పుడు లేకుండా స్టే తెచ్చుకోవాలి. స్టేలు తెచ్చుకోవడంలో చంద్రబాబుది గిన్నిస్ రికార్డు.

మొన్నటి నోటీసు కంటే ముందే ఐటీ శాఖ చంద్రబాబుకు ఇంకో నోటీసు ఇచ్చింది. రెండింటి సారాంశం ఒక్కటే. అమరావతిలో తాత్కాలిక భవనాల నిర్మాణం కోసం కాంట్రాక్టులు పొందిన ఎల్ అండ్ టీ, షాపూర్‌జీ పల్లోంజీ సంస్థలు అందుకు ముడుపుల కింద చెల్లించిన రూ.118 కోట్లు వివిధ మార్గాల ద్వారా చంద్రబాబుకు చేరాయి. ఈ ఆదాయాన్ని చంద్రబాబు వెల్లడించలేదు. ఐటీ శాఖ వారు ముంబయ్‌లో మనోజ్ వాసుదేవ్ పార్థసాని అసోసియేట్స్ సంస్థలో సోదా చేసినప్పుడు వారికి అనుకోకుండా చంద్రబాబు తీగ దొరికింది. ఆనవాయితీ ప్రకారం వారు చంద్రబాబుకు నోటీసు పంపించారు. తనకు ముడుపులు వచ్చాయా, లేదా అనే విషయాల జోలికి వెళ్లకుండా టెక్నికల్ అంశాలను ప్రస్తావిస్తూ చంద్రబాబు ఐటీ శాఖకు సమాధానం ఇచ్చారు. తనకు నోటీసు ఇచ్చిన అధికారి పరిధిలోకి తాను రాననే దబాయింపు తప్ప కేసు మెరిట్ జోలికి చంద్రబాబు వెళ్లలేదు. చంద్రబాబు తన మీద వచ్చిన అన్ని రకాల కేసుల్లోనూ ఇటువంటి టెక్నికల్ పాయింట్లను వాడుకోవడం, వ్యవస్థలను లిటిగేషన్లతో ప్రభావితం చేయడం వంటి పద్ధతుల ద్వారానే స్టేలు పొందుతూ వచ్చారు, అయితే ఈ కేసులో బాబు అభ్యంతరాలను తోసిపుచ్చుతూ ఐటీ శాఖ రెండో నోటీసు ఇచ్చింది.

ఈ 118 కోట్ల రూపాయల ముడుపులు అనేవి టిప్ ఆఫ్ ది ఐస్‌బర్గ్ మాత్రమే. వేరే కేసులో సోదాలు జరుపుతుండగా యథాలాపంగా దొరికింది మాత్రమే. దీనిమీద మరికొంత ముందుకెళ్లిన ఐటీ అధికారులకు విస్తుపోయే ఆధారాలు లభించినట్లు సమాచారం. అమరావతి తాత్కాలిక భవనాల నిర్మాణంలోనే బాబు అందుకున్న ముడుపులు వేల కోట్లలో ఉన్నాయట! వీటికి సంబంధించిన ఆధారాలన్నీ అధికారులు సేకరించారు.



నోటీసులకు సంబంధించిన 118 కోట్ల రూపాయలను వెల్లడించనందుకు గాను అంతకు రెట్టింపు మొత్తాన్ని

ఆతడనేక స్కాములయందు ఆరియు తేరిన వృద్ధ రాజకీయ వృకోదరుడు. మొదటి తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిత్వంలోనే అవినీతి కేసులపై 20 స్టేలు తెచ్చుకోగలిగిన తాంత్రికుడు. రెండో దఫా ఐదేళ్ల పాలనలో మరో డజన్ స్కాములకు వ్యూహకర్త. ఈసారి లెక్క లక్షల కోట్లలో! ఎందుకో మంత్రం పారట్లేదేమో నన్న అనుమానం మొదలైంది. ముప్పు ముంచుకొస్తున్నదని ముక్కుపుటాలు హెచ్చరిస్తున్నవి. గుండె లోతుల్లోంచి తీతువు కూత వినిపిస్తున్నది. ఎక్కడో ఒక జంబూకం ఊళ వేస్తున్నది. సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త వేగంగా స్పందించారు. ఎక్కడెక్కడో తీగలు కలిపారు. ఫలితంగా సమీప బంధువుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి లభించింది. ఆమె సహకారంతో మరోసారి ఢిల్లీ 'పవర్' హౌస్‌లో పాదం మోపారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎదుట వంగివంగి విన్నపాలు చేసుకున్నారు. తనకంటే ఎంతో చిన్నదైన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎదుట చేతులు కట్టుకొని నిలుచున్నారు.. క్లాస్ టీచర్ ఎదుట పనిష్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న స్టూడెంట్ మాదిరిగా! ఆదాయ పన్ను (ఐటీ) విభాగం ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉంటుందన్న విషయం తెలిసిందే!

ఈ నెల నాలుగో తేదీనాడు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారు చంద్రబాబుకు ఒక నోటీసు ఇచ్చారు. దీనిపై ఒక వార్త 'హిందూస్థాన్ టైమ్స్'లో వచ్చింది. మరుసటి రోజున 'దక్కన్ క్రానికల్'లో నోటీస్ కాపీతో సహా మరింత వివరంగా వార్త అచ్చయ్యింది. అయినా చంద్రబాబు నుంచి గానీ, ఆయన పార్టీ నుంచి గానీ ఎలాంటి స్పందనా లేదు. యెల్లో మీడియా కూడా నిశ్శబ్దాన్ని పాటిస్తున్నది. ఎందుకంటే బుకాయించడానికి ఇక్కడ ఆస్కారం లేదు. చడీచప్పుడు లేకుండా స్టే తెచ్చుకోవాలి. స్టేలు తెచ్చుకోవడంలో చంద్రబాబుది గిన్నిస్ రికార్డు.

పెనాల్టీగా చెల్లించాలి. పన్నెండు శాతం వడ్డీ అదనం. ఆదాయం పన్ను శాఖ నోటీసులను గౌరవించి చంద్రబాబు ఆ పెనాల్టీని చెల్లిస్తే ముఖ్యమంత్రిగా ఉండి లంచాలను తీసుకున్నట్టు అంగీకరించినట్టే! అలా అంగీకరించినట్టయితే ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8ఏ ప్రకారం అధికార పదవులకు అనర్హుడవుతాడు. దాంతోపాటు ఐపీసీ సెక్షన్ 409ని కూడా ప్రయోగించవచ్చు. నేరపూరిత విశ్వాస ఘాతుకానికి గాను పదేళ్ల వరకు జైలుశిక్ష ఉంటుంది. అవినీతి నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు, జరిమానా వేయవచ్చు. మనీలాండరింగ్ చట్టాన్ని కూడా ప్రయోగించవచ్చు. ఈ లంచాల్లో భాగంగానే ఆయన జూబ్లీ హిల్స్ ఇంటిని నిర్మించినట్టు రుజువైతే బినామీ చట్టం కింద ఆ ఇంటి మార్కెట్ విలువలో 25 శాతం జరిమానా విధించవచ్చు. నోటీసులకు స్పందించకపోతే కూడా జైలుశిక్షకు ఆస్కారమున్నది. కనుక ముందుకు వెళ్లలేడు, వెనక్కు వెళ్లలేడు. ఇప్పుడాయనకు కావలసింది స్టే!

చంద్రబాబు, ఆయన గురువు రామోజీల తిరుమంత్రం స్టే! సాంకేతిక కారణాలు చూపి దబాయించడం రామోజీకి పెన్నుతో పెట్టిన విద్య. దాన్ని ఆయన వెన్నతో పెట్టి చంద్రబాబుకు నేర్పించారు. ఆయన ఈ కళలో పరిపూర్ణత సంపాదించి వ్యవస్థలను నియంత్రించగలగడం దాకా ఎదిగారు. తాజాగా చిట్‌ఫండ్స్ కేసులోనూ రామోజీది ఇదే వరస! చిట్‌ఫండ్స్ చట్టాన్ని రామోజీ దారుణంగా ఉల్లంఘించారని ఆంధ్రప్రదేశ్ సీఐడీ విభాగం ఆధారాలను చూపిస్తున్నది. రామోజీ మాత్రం చట్టాన్ని ఉల్లంఘించానని గానీ, ఉల్లంఘించలేదని గానీ చెప్పరు. ఎవరూ ఫిర్యాదు చేయందే కేసెట్లా పెడతారని వాదిస్తారు. ఎవరూ ఫిర్యాదు చేయకపోతే చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘించవచ్చనేది గురుశిష్యుల సిద్ధాంతం.

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేను ప్రలోభపెడుతూ చంద్రబాబు అడ్డంగా బుక్కయిన సంగతి అందరికీ తెలిసిందే. అక్కడ ఎమ్మెల్యే ఉన్నారు. ఆయనతో బేరమాడుతూ చంద్రబాబు మనిషి రేవంత్‌రెడ్డి ఉన్నారు. అక్కడ డబ్బుల బ్యాగ్ చేతులు మారిన వీడియో ఉన్నది. చంద్రబాబును ఎమ్మెల్యేతో మాట్లాడించడం కోసం రేవంత్‌రెడ్డి ఫోన్ కలిపిన దృశ్యం ఉన్నది. 'మావాళ్లు బ్రీఫ్‌డ్ మీ' అన్న బాబు కంఠస్వరం వినిపించింది. అంత చక్కటి ఇంగ్లిష్ ఈ దేశంలో బాబు తప్ప ఇంకెవ్వరూ మాట్లాడలేరని కేటీఆర్ ఇచ్చిన సర్టిఫికెట్ కూడా ఉన్నది. అయినా సరే అసలు విషయాన్ని వదిలేసి 'నా ఫోన్‌ను ఎట్లా ట్యాప్ చేస్తార'న్న బాబు దబాయింపు కూడా జ్ఞాపకం ఉన్నది.

ఇదే పద్ధతిలో ఇప్పటిదాకా ఆయన ఇరవై స్టేలు తెచ్చుకున్నారు. ఆయన అవినీతి మీద ఆధారాలతో సహా లక్ష్మీపార్వతి రెండుసార్లు వేసిన కేసుల్లో రెండు స్టేలు. ఐఎమ్‌జీ భారత్ అనే ఠికానా లేని కంపెనీకి అత్యంత ఖరీదైన ప్రాంతంలో 850 ఎకరాలు కేటాయించిన కేసులో స్టే. ఏలేరు కేసులో అడ్డంగా దొరికిపోయి కూడా తెచ్చుకున్న స్టే. ఇంకా మద్యం ముడుపుల కేసు – వగైరాలు ఈ స్టేల జాబితాలో ఉన్నాయి. ఇప్పుడెందుకో తాజా ఐటీ కేసు కొంచెం భిన్నంగా తోస్తున్నది. ఈ నోటీసుల వ్యవహారం బయటకు రాకుండా, ఐటీ అధికారులు ఇంకా ముందుకు వెళ్లకుండా చేసేందుకు బాబు చేసిన ప్రయత్నాలు ఇప్పటివరకైతే ఫలితాలనివ్వలేదు.

ఇది ఇక్కడితో ఆగే పరిస్థితి కనిపించడం లేదు. ఇటువంటి ఐటీ నోటీసులు మరికొన్ని రావచ్చు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం ఇటువంటిదే! ఈ పేరుతో ప్రభుత్వ ఖజానా నుంచి

ఐటీ కేసు ముందుకు కదలడమంటే కేసుల తేనెతుట్టెను కదిలించినట్టే! కనుక అదిక్కడ ఆగాలి. స్టే మంత్రం ఫలించాలి. అందుకోసం ఏ నిర్ణయం తీసుకోవడానికైనా చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని టీడీపీ ఆంతరంగిక సమాచారం. ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీని ఎవరూ తిట్టనన్ని తిట్లు తిట్టిన బాబు ఆ తర్వాత ఎవరూ పొగడని స్థాయిలో పొగుడుతున్న వైనాన్ని జనం గమనిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్డీఏలో చేరిపోయి బీజేపీ – జనసేనల తోడ్పాటుతో అధికారంలోకి రాగలిగితే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని బాబు భావిస్తున్నట్టు వినికిడి. బీజేపీ అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి.

దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థతో కేంద్రం చేయించిన సర్వేలో జగన్‌మోహన్‌రెడ్డికి 53 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్టు వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో బాబు అవినీతి భారాన్ని మోయడం కంటే జనసేన – బీజేపీ కూటమిగా ఏర్పడితే 2029 ఎన్నికల నాటికి ప్రధాన ప్రత్యర్థి కూటమిగా అవతరించవచ్చని దాని ఆలోచనగా చెబుతున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఏ స్థాయికి తగ్గయినా సరే కూటమి ఏర్పాటుకు ప్రయత్ని స్తున్నారు. బీజేపీ – జనసేనలకు కలిపి 75 అసెంబ్లీ సీట్లు, 12 లోక్‌సభ సీట్లను తాజాగా ప్రతిపాదించారట. పార్టీలోని విశ్వస నీయ వర్గాల ద్వారా ఇంకా ఆసక్తికరమైన సమాచారం వినిపిస్తున్నది. ఆయన ఎంత నిస్పృహలో ఉన్నారంటే, 'తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇస్తే, పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి కూడా వెనకాడకపోవచ్చ'ని చెబుతున్నారు.

విడుదల చేసిన 371 కోట్ల రూపాయలు వివిధ మార్గాల ద్వారా ప్రయాణం చేసి బాబు గారింటికి చేరుకున్నాయి. ఇక్కడ స్కిల్లూ లేదు, డెవలప్‌మెంటూ లేదు. ఇప్పటికే ఈడీ రంగప్రవేశం చేసి నలుగురిని అరెస్టు చేసింది. రాజధాని కుంభకోణాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్' అంటున్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద అవినీతి పురాణంగా ఈ స్కామ్ చరిత్ర పుటల కెక్కబోతున్నది. ల్యాండ్ పూలింగ్, ఇన్‌సైడర్ ట్రేడింగ్, పూలింగ్ పరిధి నుంచి తప్పించినందుకు క్విడ్ ప్రో కో ప్యాలెస్, అసైన్డ్ కుంభకోణం, సింగపూర్ కన్సార్టియం... ఇలా అనేక ఉప కుంభకోణాలతో కూడిన భారీ స్కామ్ ఇది. ఈ కేసుల్లోనే ఇరుక్కున్న సింగపూర్ మంత్రి, బాబు మిత్రుడు ఈశ్వరన్ ఇప్పటికే అరెస్టయ్యాడు. ఇంకో డజన్ స్కామ్‌లు విచారణ కోసం వెయిటింగ్ లిస్టులో ఉన్నాయి.

ఐటీ కేసు ముందుకు కదలడమంటే కేసుల తేనెతుట్టెను కదిలించినట్టే! కనుక అదిక్కడ ఆగాలి. స్టే మంత్రం ఫలించాలి. అందుకోసం ఏ నిర్ణయం తీసుకోవడానికైనా ఆయన సిద్ధంగా ఉన్నారని టీడీపీ ఆంతరంగిక సమాచారం. ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీని ఎవరూ తిట్టనన్ని తిట్లు తిట్టిన బాబు ఆ తర్వాత ఎవరూ పొగడని స్థాయిలో పొగుడుతున్న వైనాన్ని జనం గమనిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్డీఏలో చేరిపోయి బీజేపీ – జనసేనల తోడ్పాటుతో అధికారంలోకి రాగలిగితే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని బాబు భావిస్తున్నట్టు వినికిడి. బీజేపీ అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి.

దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థతో కేంద్రం చేయించిన సర్వేలో జగన్‌మోహన్‌రెడ్డికి 53 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్టు వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో బాబు అవినీతి భారాన్ని మోయడం కంటే జనసేన – బీజేపీ కూటమిగా ఏర్పడితే 2029 ఎన్నికల నాటికి ప్రధాన ప్రత్యర్థి కూటమిగా అవతరించవచ్చని దాని ఆలోచనగా చెబుతున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఏ స్థాయికి తగ్గయినా సరే కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. బీజేపీ – జనసేనలకు కలిపి 75 అసెంబ్లీ సీట్లు, 12 లోక్‌సభ సీట్లను తాజాగా ప్రతిపాదించారట. పార్టీలోని విశ్వసనీయ వర్గాల ద్వారా ఇంకా ఆసక్తికరమైన సమాచారం వినిపిస్తున్నది. ఆయన ఎంత నిస్పృహలో ఉన్నారంటే, 'తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇస్తే, పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి కూడా వెనకాడకపోవచ్చ'ని చెబుతున్నారు. ఇటువంటి దయనీయ స్థితి ఏర్పడితే దశాబ్దాలుగా పార్టీనే నమ్ముకొని ఉన్న శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com

తినే హక్కు గురించి కదా అడగాలి?

విశ్లేషణ



మాడభూషి శ్రీధర్

ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) వెంటనే రావాలనే వైపుంటారా, వ్యతిరేకంగా ఉంటారా అని లెక్కలు ఎందుకు? యూసీసీ కావాలా, వద్దా అనే పోటీ పెట్టి, ఎవరికి ఎక్కువ ఓట్లు వచ్చాయి అనేది సమాధానం కాదు. ఫేస్‌బుక్‌లో, సామాజిక మీడియాలో, ఆలోచించే వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. హిందువులు, ముస్లింలు, జైనులు, క్రైస్తవులు, యూదులు, ఇతర మతాల వారు, ముతాల వారు, అనేక రకాల వర్ణాల వారు, కులాల వారు, అటూ ఇటూ చీలిపోవడం న్యాయం కాదు. ఏమైనా చేసి ఎన్నికల్లో గెలవడం అత్యవసరమైపోయింది. కొన్ని పార్టీలు ఓడిపోయేందుకు సిద్ధం. వందల కోట్ల రూపాయలు రాజకీయ నాయకులకు ఇస్తున్నారంటే అనేక పార్టీలు ఓడిపోవడానికీ, ఓట్లు చీల్చడానికీ సిద్ధం. అందుకే రాజకీయ అవసరాలతో సంస్కరణ చేయాలనడం దారుణం.

పర్సనల్ లా అంటే 'వ్యక్తిగతమైన' అని అర్థం కాదు. ఒక మతానికి చెందిన చట్టాల ప్రకారం అని అర్థం. వివాహం, ఆస్తుల వారసత్వం ఇందులోని అంశాలు. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయడానికి వైవిధ్యపూరిత దేశంలో ముందు సమానత్వం, దాంతో మొత్తం మీద భారతదేశానికి ఏకత్వాన్ని కూడా సాధించాల్సి ఉంటుంది. ఇంతవరకు ఉమ్మడి పౌర స్మృతి మీద కోర్టులు సలహాలు ఇచ్చాయే గానీ స్పష్టమైన తీర్పులు ఇవ్వలేదు. గత 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా 'దేశ సమైక్యత' కోసం ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలంటూ సుప్రీం కోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. ఇటువంటి సంక్లిష్టమైన యూసీసీ విషయంలో పార్లమెంట్ చట్టం చేయాల్సిందే కానీ సుప్రీంకోర్టు ఆదేశాలు కావాలని స్పష్టం చేయడం సాధ్యం కాదు.

హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులకు తమ తమ మతాలకు వర్తించే విభిన్న చట్టాలున్నాయి. భారత రాజ్యాంగం కింద ఈ మతాలలో అమలు చేసుకునే హక్కులు ఉన్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం



మైనారిటీలకున్న ఈ హక్కులను ఉల్లంఘించి పార్లమెంటులో చట్టం చేస్తుంది కావచ్చు. కొన్ని సంవత్సరాల తరువాత దాన్ని సవరించి కొట్టివేసేదాకా జనం ఎన్నికల్లో తమను సమర్థించాలనే ఆలోచన కూడా ఉండవచ్చు.

అనేక చట్టాలు అందరికీ వర్తించేలా ఉంటాయి. ఉదాహరణ: ప్రొటెక్షన్ ఫ్రమ్ డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్. గృహ హింస నిరోధక చట్టం! ఈ చట్టం అన్ని మతాల వారికీ ఉపయోగమే. అందులో 'వయొలెన్స్' అన్నంత మాత్రాన దాన్ని క్రిమినల్ చట్టం అనుకుంటారు. కానీ అది సివిల్ కేసు. అవన్నీ సివిల్ కోర్టులో విచారణ చేస్తారు. క్రిమినల్ కేసులు కూడా అన్ని మతాల వారికీ ఉపయోగపడేవి. వీటిని ఎక్కువగా వాడుకునేది హిందువులే. వారితోపాటు ముస్లింలు, క్రైస్తవులు కూడా వినియోగిస్తున్నారనడం నిజం. చాలామంది దుర్వినియోగం అంటారు. దానికి కారణం ఎక్కువమంది అబద్ధాలు ఆడతారు. భార్యలైనా భర్తలైనా లేదా వారి బంధువులైనా అబద్ధాలు విపరీతంగా చెబుతూ అంటారు. లాయర్లని బద్నాం చేస్తాం గానీ, అబద్ధాలు ఆడని వారెవరు?

ఎవరూ కోరని యూసీసీ ఇప్పుడెందుకు? తినే హక్కు గురించి ఎవరూ అడగడం లేదు. సంపాదించుకున్న ప్రకారం వండుకొని తినే హక్కు, ఇష్టమైన వస్త్రాలు వేసుకునే హక్కు, నచ్చిన భగవద్గీత, ఖురాన్, బైబిల్ చదువుకుని, పాడుకునే హక్కు ఉన్నాయి. ఇవి యూసీసీకి అతీతమైనవి కదా! రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలనే శాసనం, లేదా చట్టం ఉండనవసరం లేదు. అది స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశం. టమాటా ధరలను నియంత్రించే చట్టం ప్రభుత్వాలు చేయగలవా? దేశంలో పెళ్లి, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తి, పిల్లలను దత్తత తీసుకోవడం వంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. ఆచరించే మతం, విశ్వాసాలు, నమ్మకాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలా ఉంటుంది.

వ్యాసకర్త డీన్, స్కూల్ ఆఫ్ లా, మహీంద్రా యూనివర్సిటీ

జగత్తు గెలిచేవాడు!

అనుపమ నియమాన్వితులై
యనూన దక్షిణల గ్రతు సహస్రంబులు సే
సినవారికంటె నక్రో
ధనుడ గరం బధికు డండ్రు తత్త్వవిధిజ్ఞుల్.

ఆంధ్రమహాభారతం, ఆదిపర్వం, తృతీయాశ్వాసంలోని కందపద్యం పైది. అక్షర రమ్యతను తన కవిత్వానికి ఒక ముఖ్య లక్షణముగా చెప్పుకున్న నన్నయభట్టు 'అక్రోధనుడు' అనే అందమైన, అర్థవంతమైన మాటకు రూపకల్పన చేసి ప్రయోగించాడు ఈ పద్యంలో. 'కోపం తెచ్చుకునే గుణం లేని వాడు' అని ఆ మాటకు అర్థం. 'అతిగొప్పవైన నియమాలతో జీవనం సాగిస్తూ, అసమానమైన దక్షిణలను ఇస్తూ చేసిన క్రతువులు వెయ్యి చేసినవారి కంటె కూడా అక్రోధనుడు, అనగా అతి శాంత స్వభావుడు, ఎల్లవేళలా శాంతమే తన లక్షణంగా కలవాడు, చాలా గొప్పవాడు అని తత్త్వం తెలిసిన పెద్దలు చెప్పేమాట!' అని పై పద్యం భావం. ఈ పద్యానికి మూలమైన శ్లోకం వ్యాసభారతంలోనిది ఈ విధంగా ఉంటుంది.

జ్యోతిర్మయం


యః సముత్పతితం క్రోధ మక్రోధేన నిరస్యతి
దేవయాని విజానీహి తేన సర్వమిదం జితమ్

తన కుమార్తెయైన దేవయానిని సముదాయిస్తూ శుక్రాచార్యుడు చెప్పిన మాటలలో ఒకటి పై శ్లోకం. దానవుల రాజైన వృషపర్వుడి కూతురు శర్మిష్ఠ. దానవులకు గురువైన శుక్రాచార్యుడికి వృషపర్వుడు శిష్యుడు. ఒక సందర్భంలో శర్మిష్ఠకు దేవయానికి మధ్య గొడవ జరిగి, మాటలు పెరుగుతూ పోయి, దేవయాని వృషపర్వుడి నగరాన్ని విడిచి వెళ్ళే పంతం పడుతుంది. ఆ సందర్భంలో కూతురైన దేవయానిని ఒకసారి సముదాయించి చూసే ప్రయత్నం చేస్తాడు శుక్రాచార్యుడు. 'అమ్మా దేవయానీ! వచ్చిన కోపాన్ని కూడా ఎవడైతే తన మనసులోని 'అక్రోధం' అనే క్షమాభావం చేత మనస్సులో నుంచి తొలగించి వేస్తాడో అతడు జగత్తంతటినీ గెలువగలిగే సామర్థ్యం కలిగి ఉంటాడు సుమా!' అని చెప్పిన శుక్రాచార్యుని మాటలు పై శ్లోకం భావం. ఆ శ్లోకంలోని 'అక్రోధం' అనే వ్యాసులవారి మాటను ఆధారంగా చేసుకుని 'అక్రోధనుడు' అనే మాటను సృష్టించి, అతడిని సర్వోత్కృష్టుడిని చేసి ప్రతిష్ఠించాడు నన్నయభట్టు ఆంధ్రమహాభారతం, ఆదిపర్వంలోని పై పద్యంలో!

– భట్టు వెంకటరావు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899


ముడుపులివ్వకపోతే మూడినట్లే!



S.No	From Shapoorji Pallonji	Amount paid out	Total amount received by Sh. Chandra Babu Naidu	A.Y
1	Written in code as steel in tonnes	189300000	18,93,00,000	2018-19
2	From Haigreeva	525062120	11,12,06,897	2019-20
3	Shalaka, Annai (Excel from Vinay Nangalia)	629000000	33,76,18,207	2020-21
	From Everett & Naolin (sheet from Vicky Mobile)		50,43,00,000	2020-21
4	From L& T			
5	Pour Trading	109000000	9,42,00,000	2020-21
6	Phoneix	207700000	16,14,59,220	2019-20
7	From Handwritten sheet (Luckstone& Co.)	102300000	10,23,00,000	2020-21
8	Payments in Dubai		15,13,95,000	2020-21

In view of the same, please state as to why an amount of Rs 118,98,13,207/- for AY 2020-21 should not be treated as your undisclosed income.

రూ.118 కోట్లకు లెక్కల్లేవని చంద్రబాబుకు ఐటీ జారీ చేసిన నోటీసుల్లో ఒక భాగం



సాక్షి, అమరావతి

''అమరావతిలో రాజధాని భవనాల నిర్మాణ పనుల సమయంలో షాపూర్జీ పల్లోంజీ సంస్థ తరఫున నేను చాలాసార్లు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో సమావేశమయ్యేవాడిని. ఇలా కలుస్తున్న సమయంలో ఒకసారి ఆయన తన పీఏ పెండ్యాల శ్రీనివాస్‌ను పరిచయం చేశారు. ఇక నుంచి శ్రీనివాస్ చెప్పినట్లుగా నడుచుకోవాలని నన్ను ఆదేశించారు'' అని ఆదాయపు పన్ను శాఖకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మనోజ్ వాసుదేవ్ పార్థసాని వెల్లడించాడు. తదనంతరం పీఏ శ్రీనివాస్ చంద్రబాబు నాయుడికి ముడుపులు ఏ రూపంలో ఎలా ఇవ్వాలో చెప్పేవారని, లేకపోతే తమ బిల్లులు పాస్ చెయ్యకుండా పెండింగ్‌లో పెట్టేవారని, చేసేదేమీ లేక చంద్రబాబుకు వందల కోట్ల రూపాయలు ముడుపులుగా ఇచ్చామని మనోజ్ పార్థసాని ఐటీ శాఖకు స్పష్టంగా చెప్పటంతో... రాజధానిలో తాత్కాలిక భవనాలను నిర్మిస్తున్నామనే ముసుగులో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాగించిన ముడుపుల దందా స్పష్టంగా బయటపడింది. కాంట్రాక్టు సంస్థలను బెదిరించి వాటి నుంచి వందల కోట్ల ముడుపులను షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు నాయుడు ఎలా తన జేబులో వేసుకున్నారో ఐటీ శాఖ సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టింది.

మనోజ్ పార్థసానికి చెందిన కార్యాలయాలపై 2019లో సోదాలు జరిపిన ఐటీ శాఖ.... అదే ఏడాది నవంబరు 1, 5 తేదీల్లో ఆయన్ను విచారించి ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. తదనంతరం ఆయన చెప్పిన వివరాల ఆధారంగా 2020లో చంద్రబాబు పీఏ పెండ్యాల శ్రీనివాస్ ఇల్లు, కార్యాలయాల్లో కూడా సోదాలు జరిపింది. అందులో చంద్రబాబు పాత్రను నిర్ధారించే పలు కీలక డాక్యుమెంట్లు దొరకటంతో... అలా ముడుపుల రూపంలో అందిన మొత్తాన్ని బయటకు వెల్లడించకుండా దాచిన అక్రమ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో చెప్పాలంటూ చంద్రబాబు నాయుడుకు నోటీసులిచ్చింది. నాకు నోటీసులిచ్చే అధికారం మీకు లేదంటూ చంద్రబాబు ఎదురు తిరగటంతో... ఐటీ శాఖ తాజాగా వివిధ చట్టాలను ఉటంకిస్తూ చంద్రబాబుకు మళ్లీ నోటీసులిచ్చింది. ఆ నోటీసులతో పాటు మనోజ్ పార్థసాని ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కూడా జత చేయటంతో చంద్రబాబు సాగించిన ముడుపుల దందా కళ్లకు కట్టినట్లు బయటపడింది. దీంతోపాటు అక్రమంగా రూ.118.98 కోట్లు చంద్రబాబు సొంత ఖాతాల్లోకి ఎలా చేరాయన్న విషయాన్ని ఐటీ శాఖ స్పష్టంగా ఓ పట్టిక రూపంలో వివరించింది. ఇంత స్పష్టమైన ఆధారాలున్నాయి కనక దీన్ని చంద్రబాబు సంపాదించిన అక్రమ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది.

మనోజ్ పార్థసాని ఏం చెప్పారంటే...

మనోజ్ పార్థసాని కార్యాలయంలో సోదాల అనంతరం ఆయన్ను ఐటీ శాఖ కొన్ని ప్రశ్నలడిగింది. దానికి ఆయనిచ్చిన సమాధానాలను రికార్డు చేసింది. ఆ ప్రశ్న జవాబులు ఎలా సాగాయంటే...

ఐటీ శాఖ

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మీరు తరచూ కలిసేవారా? ఎక్కడ? ఏం మాట్లాడుకునేవారు?

ఎంవీపీ

రాజధాని తాత్కాలిక భవనాల నిర్మాణ పనులు షాపూర్జీ పల్లోంజీ సంస్థకు దక్కాయి. ఆ సమయంలో అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడిని పలు సమావేశాలు, ప్రజంటేషన్ల సమయంలో కలిశాను. ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణం (2017లో షాపూర్జీ పల్లోంజీ 1.40 లక్షల ఇళ్లను నిర్మించే కాంట్రాక్టును దక్కించుకుంటే 2019 మార్చి నాటికి కేవలం 23వేల ఇళ్ల నిర్మాణాన్నే పూర్తి చేసింది) ఈడబ్ల్యూఎస్ హౌసింగ్, హైకోర్టు నిర్మాణం, అమరావతి రాజధాని ప్రాంతంలో ఇతర విభాగాధిపతులు కార్యాలయాల నిర్మాణాల సమయంలో చంద్రబాబును పలు సందర్భాల్లో కలిశా. ఇవి పూర్తిగా ప్రభుత్వం నిర్వహించిన సమావేశాలు. ఏపీ టిడ్కో, ఏపీ సీఆర్‌డీఏ వాళ్లు నిర్వహించే ఈ సమావేశాలకు షాపూర్జీ పల్లోంజీ ప్రతినిధులతో కలిసి నేను హాజరయ్యాను.చంద్రబాబు నాయుడిని తొలిసారిగా వ్యక్తిగతంగా కలిసినప్పుడు... ఆయన 2019, ఫిబ్రవరిలో విజయవాడలోని తన ఇంటికి వచ్చి కలవాలని చెప్పారు. ఆయన చెప్పిన ప్రకారం ఆయన ఇంటికి వెళ్లా. అక్కడకు వెళ్లి కలిసినపుడు రాజధానిలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనుల స్థితి గతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు తన వ్యక్తిగత కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌ను నాకు పరిచయం చేశారు. ఆయన చెప్పినట్టుగా నడుచుకోవాలని ఆదేశించారు.

ఐటీ శాఖ

చంద్రబాబు నాయుడు తరఫున శ్రీనివాస్ మీకు ఎలాంటి సూచనలిచ్చారు?

ఎంవీపీ

శ్రీనివాస్ నాకు కొన్ని కంపెనీల జాబితాను పంపిస్తానని చెప్పాడు. ఆ కంపెనీల ద్వారా ముడుపులు తరలించాలని చెప్పారు. శ్రీనివాస్ ఆదేశాల మేరకు సబ్ కాంట్రాక్టు పనులు పొందిన విక్కీజైన్ అనే వ్యక్తి టచ్‌లోకి వచ్చారు. విక్కీ జైన్ నయోలిన్, ఎవరెట్ అనే కంపెనీల పేర్లను ఇచ్చారు. శ్రీనివాస్ ఆదేశాల మేరకు మార్చి, 2019లో నన్ను విజయ్ నంగాలియా అనే వ్యక్తి కలిశారు. ముంబై కొలాబాలో ఉన్న షాపూర్జీ పల్లోంజీ ఆఫీసు బయట ఆయన నన్ను కలిశారు. నంగాలియా, హయగ్రీవ, అన్నై, షలాక కంపెనీలకు సబ్ కాంట్రాక్టు రూపంలో వర్క్ ఆర్డర్ల పేరిట ముడుపుల నగదు తరలించాల్సిందిగా సూచించారు. ఇలా తరలించిన నగదును విక్కీ, వినయ్ నంగాలియాలు చంద్రబాబు నాయుడు ఎక్కడకు చేరవేయమంటే అక్కడకు చేరవేసేవారు. ఈ కంపెనీల్లోకి ఇంకా బోలెడంత నగదు వచ్చింది. అది ఎక్కడి నుంచి వచ్చింది? దాన్ని ఎక్కడకు తరలించారన్న సంగతులు నాకు తెలియవు. ఎందుకంటే కేవలం షాపూర్జీ పల్లోంజీ కంపెనీ నుంచి జరిగిన చెల్లింపుల వరకే నాకు తెలుసు. ఆ విషయం నాకు తెలుసు కనక దాన్ని శ్రీనివాస్‌కు చెప్పి... ఆ మొత్తం చంద్రబాబుకు చేరిందా లేదా అన్న విషయాన్ని కనుక్కునేవాడిని.

ఐటీ శాఖ

చంద్రబాబు నాయుడు, శ్రీనివాస్ చెప్పినంత మాత్రాన బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నగదు తరలించడం తప్పు కదా? దాన్ని మీరు ఎందుకు వ్యతిరేకించలేదు?

ఎంవీపీ

శ్రీనివాస్ ఈ కంపెనీల ద్వారా బోగస్ బిల్లులతో నగదు తరలించాలని చేసిన ప్రతిపాదనను మొదట్లో నేను వ్యతిరేకించాను. షాపూర్జీ పల్లోంజి అనేది అతిపెద్ద కార్పొరేట్ సంస్థ అని, అవసరమైతే వాళ్లు అడిగిన మొత్తాన్ని నేరుగా పార్టీ ఫండ్ రూపంలోనే చెల్లిస్తుందని చెప్పాను. అప్పుడు వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు... ''ఇది పార్టీ ఫండ్ కాదు. ఈ కంపెనీల ద్వారా మేం చెప్పిన వ్యక్తులకు నేరుగా నగదును తరలించాల్సిందే. ఒకవేళ మీరు గనక మా ఆదేశాలు పాటించకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది'' అని. నిజానికి అప్పటికే మేం రాజధానిలో చాలా ప్రాజెక్టుల్లో ఇరుక్కుపోయి ఉన్నాం. నడుస్తున్న అనేక ప్రాజెక్టులతో భారీగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వాళ్లు చెప్పినట్లుగా వినటం తప్ప మాకు వేరే దారి కనిపించలేదు.

ఐటీ నోటీసులపై బాబు నోరువిప్పాలి

- ఇక ఆయన స్పందించక తప్పదు
- మనీల్యాండరింగ్‌కు పాల్పడ్డారు.. ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారు
- ఈడీ విచారణ జరపాలి
- ప్రభుత్వ సలహాదారు సజ్జల

సాక్షి, అమరావతి : 'ఐటీ (ఆదాయపు పన్ను) శాఖ నీకు జారీచేసిన నోటీసులు.. వాటిపై జాతీయ మీడియా ప్రచురించిన కథనాలపై 48 గంటలైనా ఎందుకు నోరు విప్పవు? అంటూ చంద్రబాబును ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. అవినీతికి పాల్పడకపోతే.. నీకు జారీచేసిన నోటీసులపై ఐటీ శాఖను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. నీ అవినీతి రుజువైంది కాబట్టే వాటికి స్పందించలేదన్నది స్పష్టమవుతోందన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం 'సజ్జల' మీడియాతో మాట్లాడుతూ ఐటీ శాఖ నోటీసులను బట్టి చూస్తే.. చంద్రబాబు మనీల్యాండరింగ్‌కు పాల్పడినట్లు, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టమవుతోందని.. ఈ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జోక్యం చేసుకుని, విచారణ జరపాలని కోరారు. సజ్జల ఇంకా ఏమన్నారంటే..

అవినీతికి బలమైన సాక్ష్యాలు..

అధికారంలో ఉన్నప్పుడు ఎల్ అండ్ టీ, షాపూర్జీ పల్లోంజీ సంస్థలకు మీరు పనులు అప్పగిస్తే.. వాటి నుంచి మీ షెల్ కంపెనీల ద్వారా మీకు రూ.118.98 కోట్లు చేరినట్లు.. మాకు బలమైన సాక్ష్యాలు దొరికాయి. ఆ రూ.118.98 కోట్ల ఆదాయాన్ని మీరు ప్రకటించలేదు. దానిపై లెక్కలు ఎందుకు చెప్పలేదో వివరణ ఇవ్వాలంటూ ఐటీ శాఖ చంద్రబాబుకు నోటీసులు జారీచేసింది. ఒకవేళ ఇందులో వాస్తవం లేకపోతే.. ఇప్పటికే చంద్రబాబు, ఆయన పార్టీ నాయకులు ఘాటుగా స్పందించేవారు. కానీ, వారు మౌనం పాటిస్తున్నారు.

రకరకాల సాకులతో కాలయాపన..

ఐటీ శాఖ ఇచ్చిన నోటీసులకు 2022 నుంచి ఈ ఏడాది జూన్ వరకు చంద్రబాబు నాలుగుసార్లు సమాధానమిచ్చారు. అయితే.. పరిధిపై ఒకసారి.. తగిన మెటీరియల్ లేకుండా ప్రశ్నలు అడిగారంటూ మరోసారి ఇలా ఏదో సాకు చెబుతూపోయాడు తప్ప, ఐటీ శాఖ స్పష్టంగా అడిగిన రూ. 118.98 కోట్లకు మాత్రం లెక్కలు చెప్పలేదు. బాబుది ఎప్పుడైనా ఇదే వైఖరి. చాలా కేసుల్లో స్టేలు తెచ్చుకున్నాడు.

అవినీతిపై ఆనాడే ప్రశ్నించాం..

- తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాల్లో 6 లక్షల చదరపు అడుగుల నిర్మాణ పనులను రూ.600 కోట్లకు పైగా మొత్తానికి ఎల్ అండ్ టీ, షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీలకు చంద్రబాబు అప్పగించారు. అంటే చదరపు అడుగు నిర్మాణానికి రూ.పది వేల చొప్పున బిల్లులు చెల్లించారు. కానీ, చదరపు అడుగు నిర్మాణానికి రూ.వెయ్యి నుంచి రూ.1,200లకు మించదని.. రాజధాని తాత్కాలిక నిర్మాణ పనుల్లో చంద్రబాబు పాల్పడుతున్న అవినీతిని అప్పట్లోనే మేం ప్రశ్నించాం. కమీషన్ల కోసం చంద్రబాబు పోలవరాన్ని ఏటీఎంగా మార్చుకున్నారని ప్రధాని మోదీ అప్పట్లో అన్నారు. పోలవరం కంటే రాజధానిలో చంద్రబాబు పాల్పడిన అవినీతి పెద్దది.
- టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని చదరపు అడుగుకు రూ.2,200 చొప్పున ఇచ్చారు. నిజానికి.. ఎస్ఎఫ్‌టీకి రూ.1,000కి మించదు. కానీ, పేదల జేబుకొట్టి.. వారిని కూడా దోచుకున్న ప్రభుత్వం చంద్రబాబుది. పేదలు తమ ఇంటికోసం అప్పుచేస్తే.. దాన్ని వారు 20 ఏళ్ల పాటు తిరిగి చెల్లించేలా చేశారు. అలా రాజధానిలో నిర్మాణాలు, నిరుపేదల ఇళ్లలోనూ అవినీతి ఆ రోజు అందరికీ తెలిసినా.. ఇప్పుడు ఆధారాలు బయటపడ్డాయి.
- అమరావతి పేరుతో చంద్రబాబు చేసిన అవినీతికి అంతులేదు. కేవలం రాజధాని నిర్మాణాల ప్లానింగ్‌కే కన్సల్టెన్సీలకు రూ.వందల కోట్లు ఇచ్చారు. చంద్రబాబుకు రాజధానిపై ఏనాడూ చిత్తశుద్ధి లేదు. నిజానికి అయనకు రాజధాని కట్టాలన్న ఆలోచన కూడా లేదు. ఆ పేరుతో అడ్డగోలుగా దోచుకోవడమే బాబు ప్రణాళిక. రాజధానిని అవినీతికి కామధేనువుగా మార్చుకున్న చంద్రబాబు తరతరాలకు సరిపోయే ఆస్తి సంపాదించాడు. ఎప్పటికప్పుడు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ.. బయటపడే చంద్రబాబు ఐటీ నోటీసుల విషయంలో కూడా ఏదో విధంగా వ్యవస్థలను మేనేజ్ చేయడం కోసం విశ్వప్రయత్నం చేస్తాడు. కాగా దేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరగాలి. ఏకాభిప్రాయం కావాలి. ఈ ఎన్నికల్లోపు సాధ్యమవుతుందని అనుకోవడం లేదు.

'గోరుముద్ద'కు నాణ్యమైన వంట పాత్రలు

▶ మొదటి పేజీ తరువాయి

అవసరమైన పాత్రలను సిద్ధం చేశారు. మొత్తం రూ.41 కోట్ల బడ్జెట్‌తో ఈ పాత్రలను తయారీదార్ల నుంచే నేరుగా కొనుగోలు చేసేందుకు మధ్యాహ్న భోజన డైరెక్టరేట్ టెండర్లను పిలిచింది. పాత్రల నాణ్యత, మన్నికలను పరిశీలించి నాలుగు కంపెనీలకు ఆర్డర్లు ఇచ్చింది. విద్యార్థుల ఆరోగ్యం రీత్యా స్టెయిన్‌లెస్ స్టీల్ వంట పాత్రలనే కొనుగోలు చేస్తోంది. రాష్ట్రంలో చివరిగా 2010లో పాఠశాలలకు అల్యూమినియం పాత్రలను అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఉన్న తక్కువ పాత్రలతోనే సర్దుకొస్తున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం నాణ్యమైన స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను కొనుగోలు చేసింది.



25 కిలోల వరకు వండేలా పాత్రలు

ప్రస్తుతం రాష్ట్రంలో 44 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. వీటిలో సుమారు 3 వేల పాఠశాలలకు సెంట్రల్ కిచెన్ నుంచి మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నారు. మిగిలిన 41 వేల స్కూళ్లకు వాటి ప్రాంగణాల్లోనే విద్యార్థుల కోసం భోజనం సిద్ధం చేస్తున్నారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాత్రలను అందించనున్నారు. 30 మంది లోపు విద్యార్థులు ఉండే పాఠశాలల నుంచి 401 మందికి పైగా పిల్లలు ఉండే పాఠశాలల వరకు ఆరు గ్రూపులుగా విభజించారు. వాటికి 5 కిలోల బియ్యం నుంచి 25 కిలోల బియ్యం వరకు వండేలా పాత్రలను ఎంపిక చేశారు. అలాగే హస్తాలు, బేసిన్లు, అన్నం వండే నాలుగు రకాల దబారా గిన్నెలు, కడాయిలు, కురిపీలు వంటి 9 రకాలు పాత్రలు, పనిముట్లను కూడా అందించనున్నారు.

త్వరలోనే పాత్రల పంపిణీ..

41 వేల పాఠశాలలకు ఈ స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను అందించేందుకు ఏర్పాట్లు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా సగటున ప్రతి నెలా 6.15 కోట్ల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తీసుకుంటున్నారు. వారందరికీ త్వరలో స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల్లో వంటలు చేయనున్నారు. వీటిని మండలాల వారీగా ఎండీయూ వాహనాల ద్వారా పాఠశాలలకే నేరుగా అందించేందుకు ఏర్పాట్లు చేశాం.

– నిధి మీనా,
ఎండీ, మధ్యాహ్న భోజనం విభాగం

భారతీయ సంస్కృతి జీవన వేదం

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



పద్మశ్రీ అన్నవరపు రామస్వామికి నాద విద్యాభారతి పురస్కారం ప్రదానం చేస్తున్న వెంకయ్యనాయుడు

మద్దిలపాలెం (విశాఖ తూర్పు): భారతీయ సంస్కృతి, సంప్రదాయం మన జీవన వేదమని.. సనాతన ధర్మానికి సంగీత, నృత్య కళలకు విశ్వ గురువుగా మన దేశం భాసిల్లుతోందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, కళాభారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న 35వ జాతీయ సంగీత, నాటకోత్సవాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంగీతం, నృత్యం, సంస్కృతిని భావితరాలకు అందించి వాటిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. హిందూస్థానీ, కర్ణాటక సంగీతాల్లో యువతరం ప్రావీణ్యం కల్పించాలన్నారు.

రామస్వామికి నాద విద్యాభారతి పురస్కారం

ప్రఖ్యాత వయొలిన్ విద్వాంసుడు పద్మశ్రీ అన్నవరపు రామస్వామికి నాద విద్యాభారతి పురస్కారంతో వెంకయ్యనాయుడు, వైస్ అడ్మిరల్ జి.శ్రీనివాసన్, వీఎండీఏ అధ్యక్షుడు సత్యనారాయణరాజు, కార్యదర్శి వీఆర్‌కే రాంబాబు అందజేశారు. రూ.2లక్షల విలువైన స్వర్ణకమలం బహూకరించారు. పురస్కార గ్రహీత అన్నవరపు మాట్లాడుతూ కర్ణాటక సంగీతానికి అంత ఆదరణ లభించడానికి కారణం తెలుగు భాషేనన్నారు.

బహుజనుల ఆశాజ్యోతి వైఎస్సార్

- 1,070వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో దివంగత సీఎం వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బహుజన నేతలు

తాడికొండ: అణగారిన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనలో బహుజనులు పట్టెడన్నానికి నోచుకున్నారని, ఆయన మరణం పేద ప్రజలకు తీరని లోటని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,070వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. రాష్ట్రంలో కులవాద అరాచకం రాజ్యమేలుతూ పేదలను అణగదొక్కుతున్న సమయంలో నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆరోగ్య శ్రీ, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలు అమలు చేశారన్నారు. కేంద్రంలో రెండు మార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఒంటి చేత్తో ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే బాటలో నడిచిన ఆయన తనయుడు వైఎస్ జగన్ రెండడుగులు ముందుకేసి మరింత సంక్షేమ పాలన అందిస్తున్నారని తెలిపారు. కులవాద పార్టీలను రాబోయే ఎన్నికల్లో రాష్ట్రం నుంచి తరిమి కొడతామని హెచ్చరించారు. నాయకులు పల్లె బాబు, మాదిగాని గురునాథం, పులి దాసు, ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజ్, బేతపూడి సాంబయ్య, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

'రిజిస్ట్రేషన్' వికేంద్రీకరణ వైఎస్ జగన్ ఘనతే

- తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్‌కుమార్

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): రాష్ట్ర చరిత్రలో రిజిస్ట్రేషన్ శాఖ సేవలను గ్రామ స్థాయి వరకు వికేంద్రీకరించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ జి.శ్రీరామ్‌కుమార్ చెప్పారు. సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానంలో 'రిజిస్ట్రేషన్–విధి విధానాలు' అనే అంశంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. శ్రీరామ్‌కుమార్ మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అనేది కొనుగోలు, అమ్మకం దారుల ఇష్టం మేరకు గ్రామ సచివాలయాలు లేదా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ చేయించుకోవచ్చునని శ్రీరామ్‌కుమార్ స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆధునీకరించడంలో భాగంగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు చేసే విధానంలో 2.ఓ సాంకేతిక టెక్నాలజీని ప్రవేశ పెట్టిందన్నారు. ఇది నూటికి నూరు శాతం ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేదిగా ఉంటుందని చెప్పారు.



వైభవంగా శ్రీరాఘవేంద్రుడి మహారథోత్సవం

మంత్రాలయం(కర్నూలు): మంత్రాలయం పుణ్యక్షేత్రంలో శ్రీరాఘవేంద్ర స్వామి 352వ ఆరాధన సప్తరాత్రోత్సవాల్లో భాగంగా ఉత్తరారాధనను పురస్కరించుకుని శనివారం మహారథోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆశీస్సులతో ఉదయం 12.30 గంటలకు రథయాత్ర ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా మూలబృందావన పంచామృతాభిషేకం, వసంతోత్సవం, మహారథోత్సవం జరిపారు. రథయాత్ర సమయంలో ఏటా మాదిరిగా ప్రత్యేక హెలికాప్టర్ నుంచి పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు పూల వర్షం కురిపించారు. రథయాత్ర సందర్భంగా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రతో పాటు దేశం నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అశేష భక్తజనం మధ్య రథయాత్ర కనుల పండువగా సాగింది. వేడుకలో కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రసన్న బి.వరాలె, న్యాయమూర్తులు ఉమా, అశోక్, రామచంద్రన్, శ్రీషానంద, పండిత కేసరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గిరియాచార్, ఏఏవో మాధవశెట్టి పాల్గొన్నారు.

చంద్రునిపై వీరవల్లి వాసికి రెండెకరాల భూమి

- లూనార్ రిపబ్లిక్ సొసైటీ ద్వారా కొనుగోలు చేసిన బొడ్డు జగన్నాథరావు

హనుమాన్ జంక్షన్ రూరల్: కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లికి చెందిన ఎన్ఆర్ఐ బొడ్డు జగన్నాథరావు చంద్రుడిపై రెండెకరాల భూమిని కొనుగోలు చేశారు. అమెరికాలోని న్యూయార్క్‌కు ఉద్యోగరీత్యా వెళ్లిన ఆయన 2005లో ఇంటర్నేషనల్ లూనార్ ల్యాండ్స్ రిజిస్ట్రీ గురించి తెలుసుకున్నారు. చంద్రునిపై భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ క్లెయిమ్ డీడ్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. చంద్రునిపై ప్రయోగాలు, చంద్ర మండల ప్రదేశాలపై అన్వేషణ, అభివృద్ధి, పరిశోధనలకు ఆర్థిక సాయం చేసేందుకు అంతర్జాతీయంగా క్రౌడ్ ఫండింగ్ చేపట్టేందుకు లూనార్ రిపబ్లిక్ సొసైటీ ఏర్పడింది. దీంతో న్యూయార్క్‌లోని లూనార్ రిపబ్లిక్ సొసైటీ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన బొడ్డు జగన్నాథరావు తన కుమార్తెలు మానస, కార్తీక పేరిట చెరో ఎకరం చొప్పున భూమి కొనుగోలు చేశారు. చంద్రునిపై ఏయే అక్షాంశాలు, రేఖాంశాల మధ్య భూమి కొనుగోలు చేశారో సవివరంగా లూనార్ రిపబ్లిక్ సొసైటీ ఇచ్చిన రిజిస్ట్రేషన్ క్లెయిమ్ డీడ్‌పై స్పష్టంగా పేర్కొన్నారు. ల్యాండ్ పార్శిల్ నంబర్లు, చంద్రునిపై అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు గుర్తించిన ప్రాంతాల పేర్లను కూడా ఇందులో ముద్రించారు. దీంతోపాటు చంద్రునిపై ఉపరితలం వీడియో సీడీ, కొనుగోలు చేసిన ల్యాండ్ మ్యాప్‌ను జగన్నాథరావుకు ఇచ్చారు. తాజాగా భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావటం, పలు అంతర్జాతీయ సంస్థలు కూడా చంద్ర మండలంపైకి మానవుల ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండటం సంతోషకరమని జగన్నాథరావు అంటున్నారు.

HDFC BANK
We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్., 50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తుల కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబాయి-400013 మరియు కార్యాలయం / రీజనల్ కార్యాలయం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, # 50-96-6, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013 [illegible] కింది సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 [illegible] సెక్షన్ 13(12) [illegible] డిమాండ్ నోటీసు [illegible] 60 రోజుల లోపు [illegible] తేది. 15.02.2023 నాటికి రూ.14,77,28,467/- (అక్షరాల పద్నాలుగు కోట్ల డెబ్బై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ట్రస్టీస్ శ్రీ సతీష్ చంద్ర పేర్ని, శ్రీ రాధాకృష్ణ పేర్ని, శ్రీ రమేష్ చంద్ర పేర్ని & శ్రీమతి జరుగుల రజని, డి.నెం.4-182, అపార్ట్‌మెంట్ నెం.766, [illegible], చీరాల-523190. 2) శ్రీ సతీష్ చంద్ర పేర్ని, తండ్రి. రాధాకృష్ణ మూర్తి పేర్ని, ఫ్లాట్ నెం.303, లావణ్య ఎన్‌క్లేవ్, [illegible] రోడ్డు, ఇంకొల్లు, చీరాల-523167. 3) శ్రీ రాధాకృష్ణ మూర్తి పేర్ని, తండ్రి. [illegible] పేర్ని, ఫ్లాట్ నెం.302, లావణ్య ఎన్‌క్లేవ్, [illegible] రోడ్డు, ఇంకొల్లు, చీరాల-523167. 4) శ్రీమతి జరుగుల రజని, తండ్రి. [illegible] జరుగుల, ఫ్లాట్ నెం.303, లావణ్య ఎన్‌క్లేవ్, [illegible] రోడ్డు, ఇంకొల్లు, చీరాల-523167. 5) శ్రీ రమేష్ చంద్ర పేర్ని, తండ్రి. రాధాకృష్ణ మూర్తి పేర్ని, ఫ్లాట్ నెం.1016, బ్లాక్ 1, [illegible] కర్ణాటక-560035 [illegible] తేది. 12.04.2023 న డిమాండ్ నోటీసు జారీచేసినారు మరియు తేది. 19.03.2023 న "ప్రజాశక్తి & ఈనాడు కర్ణాటక (తెలుగు)" మరియు "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)" దినపత్రికలలో డిమాండ్ నోటీసును ప్రచురించినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత, హామీదారులు(లు) మరియు తనఖాదారు(లు) [illegible] సెక్షన్ 13(4) [illegible] హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్, వారు తేది.01.09.2023 న [illegible] స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత, హామీదారులు(లు) మరియు తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్ [illegible] ఋణగ్రహీత, హామీదారులు(లు) మరియు తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి [illegible] హెచ్చరించడమైనది.

[illegible] ఋణగ్రహీత, హామీదారులు(లు) మరియు తనఖాదారు(లు) సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తుల వివరాలు

ప్రకాశం జిల్లా-523190, ఇంకొల్లు మండలం, [illegible] గ్రామ పంచాయితీ, [illegible] ఆర్.ఎస్.నెం.324/2&14, 324/2B [illegible] ఎకరా 2.08 సెంట్లు లేదా 10067.20 చ.గ.లు విస్తీర్ణంతో గల స్కూల్ ఆస్తి. (దస్తావేజు హోల్డర్స్ శ్రీ పేర్ని రమేష్ చంద్ర & శ్రీ పేర్ని సతీష్ చంద్ర వారి దస్తావేజు నెం.2157/2017, తేది.23.09.2017 & దస్తావేజు నెం.2158/2017, తేది.23.09.2017 ఎస్.ఆర్.ఓ. ఇంకొల్లు ప్రకారం) [illegible] ఐటమ్-1 : తూర్పు : [illegible] రెడ్డి భూమి, దక్షిణం : పేర్ని సతీష్ చంద్ర భూమి, పడమర : [illegible], ఉత్తరం : పేర్ని రమేష్ చంద్ర భూమి. స్థలం యొక్క విస్తీర్ణం ఎకరా 0.27 సెంట్లు.

ఐటమ్-2 : తూర్పు : [illegible] రెడ్డి భూమి, దక్షిణం : [illegible] రెడ్డి భూమి, పడమర : [illegible], ఉత్తరం : పేర్ని రమేష్ చంద్ర భూమి.
స్థలం యొక్క విస్తీర్ణం ఎకరా 0.90 సెంట్లు.

ఐటమ్-3 : తూర్పు : [illegible] రెడ్డి భూమి, దక్షిణం : పేర్ని సతీష్ చంద్ర భూమి, పడమర : [illegible], ఉత్తరం : [illegible] రెడ్డి భూమి.
స్థలం యొక్క విస్తీర్ణం ఎకరా 0.91 సెంట్లు.

మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం (ఐటమ్-1 + ఐటమ్-2 + ఐటమ్-3) అనగా ఎకరా 0.27 సెంట్లు + ఎకరా 0.90 సెంట్లు + ఎకరా 0.91 సెంట్లు = ఎకరా 2.08 సెంట్లు లేదా 10027 చ.గ.లు.

2) ప్రకాశం జిల్లా-523169, [illegible] గ్రామ పంచాయితీ & మండలం, [illegible] సర్వే నెం. 396/1, (396-1బి) లోని ఎకరా 0.91 సెంట్లు లేదా 4404.4 చ.గ.లు విస్తీర్ణంలోని ఖాళీ ఆస్తి. (దస్తావేజు హోల్డర్స్ శ్రీ పేర్ని రాధాకృష్ణ మూర్తి, శ్రీ పేర్ని సతీష్ చంద్ర & పేర్ని రమేష్ చంద్ర వారి దస్తావేజు నెం.29/2009, తేది.16.01.2009 ఎస్.ఆర్.ఓ. [illegible] ప్రకారం) దస్తావేజు ప్రకారం హద్దులు : [illegible]

3) ప్రకాశం జిల్లా-523190, [illegible] గ్రామ పంచాయితీ & మండలం, [illegible] "డ్రీమ్స్ హై స్కూల్", డి.నెం.307/8ఎ, డోర్ నెం.4-182, అపార్ట్‌మెంట్ నెం.766 [illegible] ఎకరా 1.70.5 సెంట్లు లేదా 8259.08 చ.గ.లు విస్తీర్ణంలోని స్కూల్ ఆస్తి. (దస్తావేజు హోల్డర్ మెస్సర్స్ శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సెక్రటరీ శ్రీ పేర్ని సతీష్ చంద్ర వారి దస్తావేజు నెం. 2548/2009, తేది.25.09.2009 ఎస్.ఆర్.ఓ. ఇంకొల్లు ప్రకారం) దస్తావేజు ప్రకారం హద్దులు : [illegible]

తేది : 01.09.2023
ప్రదేశం : గుంటూరు
సం/-అధీకృత అధికారి
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

మిషన్ సూర్య సక్సెస్

- ఐదోసారి గ్రహాంతర ప్రయోగం విజయవంతం
- నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశించిన ఆదిత్య-ఎల్1

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సూర్యుడిపై పరిశోధనలు చేయాలనే కల నెరవేరింది. సూర్యయాన్-1 పేరుతో చేసిన ఆదిత్య -ఎల్1 ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించి ఇస్రో మంచి జోష్ మీదుంది. నిన్న చంద్రయాన్-3, నేడు సూర్యయాన్ ప్రయోగంతో వరుసగా రెండు గ్రహాంతర ప్రయోగాలను విజయవంతం చేసి చరిత్రాత్మక విజయాలను సొంతం చేసుకుంది. ఈ ప్రయోగంతోనే చంద్రయాన్-4, శుక్రుడిపై ప్రయోగానికి బీజం పడింది. ప్రపంచంలో నాసా ఇప్పటికే సూర్యుడిపై అధ్యయనం చేయడానికి ప్రయోగాలను చేసింది. ఆ తరువాత మొదటిసారి సూర్యుడిపై పరిశోధనలకు శ్రీకారం చుట్టింది. సూర్యుడు అగ్నిగోళం కదా! అక్కడికి ఉపగ్రహాన్ని పంపిస్తే కాలిపోదా! అనే సందేహం చాలామందిలో ఉంది. అందుకే భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని సూర్యునికి దగ్గరగా ఉన్న లాంగ్రేజియన్ బిందువు 1 వద్ద ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టి అధ్యయనం చేయనున్నారు. సౌర తుఫాన్ సమయంలో వెలువడే రేణువుల వల్ల భూమిపై సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు కాంతిమండలం (ఫొటోస్పియర్), వర్ణ మండలం (క్రోమోస్పియర్)లపై అధ్యయనం చేసి సమాచారాన్ని సేకరించాలని ఈ ప్రయోగాన్ని నిర్వహించేందుకు పూనుకున్నారు. సూర్యుడి వెలుపలి వలయాన్ని కరోనా అంటారు. సూర్యగోళానికి వేల కిలోమీటర్ల దూరం వరకు ఇది విస్తరించి ఉంటుంది. కరోనాలో వేడి పెరిగిపోతుండడానికి కారణం శాస్త్రవేత్తలకు అంతు చిక్కడం లేదు. ఈ అంశంపై ఆదిత్య-ఎల్1 దృష్టి సారించి పరిశోధనలు చేయనుంది. చంద్రుడు, అంగారకుడిపై చేసిన పరిశోధనలు మొదటి ప్రయత్నంలోనే విజయవంతం కావడంతో సూర్యుడిపై కూడా పరిశోధనలు కూడా మొదటి ప్రయత్నంలోనే చేసేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమై ప్రయోగంలో మొదటి ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసి అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచంలో భారత్‌కు తిరుగులేదని మరోమారు నిరూపించారు.

తిరుపతి జిల్లాలోని సతీష్ ధవన్ అంతరిక్ష ప్రయోగం కేంద్రంలోని రెండో ప్రయోగవేదిక నుంచి సూర్యయాన్-1 పేరుతో పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ ద్వారా 1,480 కిలోలు ఆదిత్య -ఎల్1 ప్రయోగాన్ని నిర్వహించి ఇస్రో చరిత్రలోచరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. మొన్న చంద్రయాన్-3 సక్సెస్ జోష్‌లో ఉన్న ఇస్రో శాస్త్రవేత్తలు సూర్యుడిపై అధ్యయనం కోసం ఆదిత్య-ఎల్1 ప్రయోగాన్ని కూడా విజయవంతంగా నిర్వహించి ప్రపంచంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో తిరుగులేని దేశంగా మరోమారు నిలిపారు. సూర్యుడి మీద అధ్యయనం చేసే ప్రయోగం కావడం, కక్ష్య దూరం కొత్తగా ఉండడంతో మిషన్ కంట్రోల్‌రూంలో నిశ్శబ్ద వాతావరణం ఆవరించింది. శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 23.40 గంటలపాటు కొనసాగింది. కౌంట్‌డౌన్ ముగిసే సమయం దగ్గర పడింది. కౌంట్‌డౌన్ సమయంలో జీరో పడడమే తరువాయి.. తూర్పువైపున నిప్పులు చెరుగుతున్న భగభగ మండే ఎండను, మబ్బులను చీల్చుకుంటూ ఎరుపు, నారింజ రంగు మంటలను చిమ్ముతూ పీఎస్ఎల్వీ సీ57 ఉపగ్రహ వాహకనౌక ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని మోసుకుని నింగివైపునకు దూసుకెళ్లింది. వెంటనే మిషన్ కంట్రోల్‌రూంలోని శాస్త్రవేత్తలు టెన్షన్‌గా కంప్యూటర్లను ఆపరేట్ చేస్తూ కంటి మీద రెప్ప వాల్చకుండా రాకెట్ గమనాన్ని పరిశీలించారు. నాలుగు దశలతో కూడిన ప్రయోగాన్ని 01.03.31 గంటల వ్యవధిలో పూర్తి చేశారు. 1,480 కిలోల ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని గంటా మూడు నిమిషాల వ్యవధిలో భూమికి దగ్గరగా (పెరిజీ)235 కిలోమీటర్లు, భూమికి దూరంగా (అపోజి) 19,500 కిలోమీటర్లు ఎత్తులో ఎసెన్‌ట్రిక్ ఎర్త్ బౌండ్ అర్బిట్(అత్యంత విపరీతమైన కక్ష్య)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహం 125 రోజులకు లాంగ్రేజియన్ బిందువు వద్ద ప్రవేశపెట్టి, 12 రోజుల తర్వాత సూర్యుడు సమీపంలోని లాంగ్రేజియన్ బిందువు-1 వద్ద అధ్యయనం చేసి సూర్యునిపై రహస్యాలను భూమికి చేర్చుతుంది. అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో 90వ సారి ప్రయోగాన్ని కూడా విజయవంతంగా నిర్వహించి మరో ఘనవిజయాన్ని నమోదు చేసుకున్నారు. గ్రహాంతర ప్రయోగాల్లో ఆదిత్య ఎల్1 మిషన్ ఐదో ప్రయోగాన్ని విజయవంతం గా నిర్వహించారు.



ప్రయోగాన్ని వీక్షించేందుకు వచ్చిన జనం



చూసేదేమిటి? చేసేదేమిటి?

సౌర కుటుంబం మొత్తానికి తన వెలుగుల ద్వారా శక్తిని అందించే సూర్యుడిపై అధ్యయనానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) వదిలిన బాణం ఆదిత్య-ఎల్1 లక్ష్యం వైపు దూసుకెళుతోంది. సుమారు 4 నెలల ప్రయాణం, 15 లక్షల కిలోమీటర్ల దూరాన్ని అధిగమించి ఈ అబ్జర్వేటరీ (వేధశాల) భూమి, సూర్యుడు ఆకర్షణ శక్తి రెండూ లేని లగ్రాంజ్ పాయింట్ వద్దకు చేరుకోనుంది. ఆదిత్య-ఎల్1లో ఏ పరికరాలున్నాయి? వాటితో చేసే ప్రయోగాలేమిటి? పరిశీలనలేమిటి? ప్రయోజనాలేమిటి? స్థూలంగా....


ఆదిత్య-ఎల్1లో మొత్తం 7శాస్త్రీయ పరికరాలు ఉంటాయి. వీటిల్లో నాలుగు సూర్యుడిని పరిశీలించేందుకు ఉపయోగిస్తే.. మిగిలిన మూడు లగ్రాంజ్ పాయింట్ దగ్గరే వేర్వేరు ప్రయోగాలు చేస్తాయి. ఒక్కో పరికరం.. దాని ప్రాశస్త్యం, చేసే పని గురించి తెలుసుకుందాం...

■ **విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనాగ్రాఫ్ (వీఈఎల్సీ):** సూర్యుడు ఓ మహా వాయుగోళం. హైడ్రోజన్ అణువులు ఒకదాంట్లో ఒకటి కలిసిపోతూ (కేంద్రక సంలీన ప్రక్రియ) అపారమైన శక్తిని విడుదల చేస్తూండే ప్రాంతం. కంటికి కనిపించే సూర్యుడి భాగాన్ని ఫొటోస్ఫియర్‌గా పిలుస్తారు. దీని దిగువన ఉన్న ఇంకో పొరను క్రోమోస్ఫియర్ అని.. దీని దిగువన ఉన్న మరో పొరను కరోనా అని పిలుస్తారు. వీఈఎల్సీ అనేది ఈ కరోనా పొర ఛాయాచిత్రాలను తీస్తుంది. అలాగే వేర్వేరు కాంతుల్లో (పరారుణ, అతినీలలోహిత, ఎక్స్-రే) కరోనాను పరిశీలిస్తుంది కూడా. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్, ఇస్రోలు కలిసి తయారు చేసిన ఈ పరికరం కరోనా నుంచి వెలువడే శక్తిమంతమైన కణాల ప్రవాహం (కరోనల్ మాస్ ఎజెక్షన్స్)పై ఓ కన్నేస్తుంది. కరోనల్ మాస్ ఎజెక్షన్లతో వెలువడే శక్తిమంతమైన ఫోటాన్లు భూవాతావరణంపై ప్రభావం చూపగలవని అంచనా.

■ **సోలార్ అల్ట్రావయలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్(ఎస్‌యూఐటీ):** వీఈఎల్సీ కరోనా అధ్యయనానికి ఉపయోగిస్తూంటే ఈ ఎస్‌యూఐటీని ఫొటో స్ఫియర్, క్రోమోస్ఫియర్ల ఛాయాచిత్రాలు తీసేందుకు ఉపయోగిస్తారు. అది కూడా అతినీలలోహిత కాంతి మాధ్యమం ద్వారా. అలాగే ఈ ప్రాంతంలో సూర్యుడి ఇర్రేడియన్స్ (నిర్దిష్ట ప్రాంతంలో పడే రేడియోధార్మిక శక్తి మొత్తాదు)ను కూడా కొలుస్తారు. ఇస్రో సహకారంతో పుణేలోని ఇంటర్ యూనివర్శిటీ సెంటర్ ఫర్ అస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ నిర్మించింది ఈ పరికరాన్ని.

■ **సోలార్ లో ఎనర్జీ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ (సోలెక్స్):** హై ఎనర్జీ ఎల్-1 ఆర్బిటింగ్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ (హీలియోస్) సూర్యుడి నుంచి వెలువడే ఎక్స్-రే కిరణాల పరిశీలనకు ఈ రెండు పరికరాలను ఉపయోగిస్తారు. కాకపోతే సోలెక్స్ అనేది కరోనా నుంచి వెలువడే ఎక్స్-రే కిరణాల్లో తక్కువ శక్తి కలిగిన వాటి ధర్మాలు, మార్పులను అధ్యయనం చేస్తే హీలియోస్ ఎక్కువ శక్తిగల వాటిపై దృష్టి పెడుతుంది. ఈ రెండు పరికరాలను బెంగళూరులోని యు.ఆర్.రావు శాటిలైట్ సెంటర్ అభివృద్ధి చేసింది.

మన ఆదిత్యుడి కథ కమామిషు...



- సౌర కుటుంబంలోనే అతిపెద్ద ఖగోళ వస్తువు, నక్షత్రం అయిన సూర్యుడి వయసు సుమారు 460 కోట్ల సంవత్సరాలు
- భూమి వ్యాసార్థం కంటే దాదాపు 864,938 రెట్లు ఎక్కువ వ్యాసార్థం సూర్యుడిది. కొంచెం అటు ఇటుగా 13.9 లక్షల కిలోమీటర్లు!!
- అతి భారీ వాయుగోళమైన సూర్యుడిలో 75 శాతం హైడ్రోజన్ కాగా.. మిగిలిన 25 శాతం హీలియం. లేశమాత్రంగా కొన్ని ఇతర అణువులు కూడా ఉంటాయి.
- కేంద్రక సంలీన ప్రక్రియ ద్వారా సూర్యుడిపై హైడ్రోజన్ కాస్తా హీలియంగా మారుతూంటుంది.
- సూర్యుడిపై ఉష్ణోగ్రత అన్నిచోట్ల ఒకేలా ఉండదు. కంటికి కనిపించే సూర్యుడి ఉపరితలం (ఫొటోస్ఫియర్) ఉష్ణోగ్రత సుమారు 5,500 డిగ్రీ సెల్సియస్. ఈ ఫొటోస్ఫియర్‌కు దిగువన క్రోమోస్ఫియర్ ఉంటే.. దాని దిగువన ఉండే కరోనా ప్రాంతంలో ఉష్ణోగ్రత 10 నుంచి 30 లక్షల డిగ్రీల సెల్సియస్. కరోనా కంటే లోతైన ప్రాంతం లేదా సూర్యుడి మధ్యభాగంలో వేడి కోటీ యాభై లక్షల డిగ్రీల సెల్సియస్ అని అంచనా.
- సముద్రానికి ఆటుపోట్ల మాదిరిగా సూర్యుడిపై జరిగే కార్యకలాపాల్లో కూడా ఒక క్రమపద్ధతి ఉంటుంది. పదకొండేళ్లకు ఒకసారి ఆ కార్యకలాపాల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని శాస్త్రవేత్తలు గుర్తించారు.

2019 డిసెంబరులో సూర్యుడు 25వ సోలార్ సైకిల్‌లోకి ప్రవేశించినట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు.

■ **ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్ (ఎస్పెక్స్):** పేరులో ఉన్నట్లే ఇది సౌరగాలుల్లోని కణాలపై ప్రయోగాలు చేస్తుంది. ఈ కణాల వేగం, సాంద్రత, ఉష్ణోగ్రతల వంటివి గుర్తిస్తుంది. తద్వారా ఈ గాలులు ఎక్కడ పుడుతున్నాయి? ఎలా వేగం పుంజుకుంటున్నాయన్నది తెలుస్తుంది. అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ దీన్ని అభివృద్ధి చేసింది.

■ **ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య (పాపా):** సూర్యుడి కరోనా పౌర వెలువరించే ప్లాస్మా ధర్మాలను, సౌర గాలుల్లో ఏమేం ఉంటాయి? ఉష్ణోగ్రత, సాంద్రతలను గుర్తిస్తుంది. తిరువనంతపురంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్‌లోని స్పేస్ ఫిజిక్స్ లాబొరేటరీ తయారు చేసింది.

■ **అడ్వాన్స్‌డ్ ట్రై ఆక్సియల్ హై రెజల్యూషన్ మాగ్నెటోమీటర్:** ఆదిత్య ఎల్-1 సూర్యుడిని పరిశీలించే ప్రాంతంలో గ్రహాంతర అయస్కాంత క్షేత్రాలను లెక్కగట్టేందుకు ఉపయోగిస్తున్నారు. ఈ అయస్కాంత క్షేత్రాలకు సౌర గాలులు, కరోనా తాలూకా ప్లాస్మాల మధ్య సంబంధాలను గమనిస్తుంది. బెంగళూరులోని లాబొరేటరీ ఫర్ ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్ అభివృద్ధి చేసిందీ పరికరాన్ని.

- నేషనల్ డెస్క్, సాక్షి

క్లుప్తంగా...

8న ప్రధాని మోదీతో బైడెన్ భేటీ

వాషింగ్టన్: జీ20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత్ రానున్న అధ్యక్షుడు బైడెన్ ఈ నెల 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారని వైట్ హౌస్ తెలిపింది. భారత్ అధ్యక్షతన ఈ నెల 9, 10వ తేదీల్లో జీ20 సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. 'జీ20 సదస్సులో పాల్గొనేందుకు సెప్టెంబర్ 7వ తేదీన అధ్యక్షుడు బైడెన్ ఢిల్లీకి చేరుకుంటారు. 8న ప్రధాని మోదీతో ఆయన సమావేశమవుతారు' అంటూ వైట్ హౌస్ శుక్రవారం రాత్రి బైడెన్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌లో వివరించింది. 9, 10వ తేదీల్లో జరిగే జీ20 శిఖరాగ్ర భేటీల్లో ఆయన పాల్గొంటారు. ఇతర జీ20 భాగస్వామ్య దేశాల నేతలతో ఆయన క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్, వాతావరణ మార్పులను నిలువరించడం వంటి అంతర్జాతీయ అంశాల్లో ఉమ్మడి ప్రయత్నాలపై చర్చిస్తారని వైట్ హౌస్ తెలిపింది. 10న వియత్నాంకు బయలుదేరి వెళతారని పేర్కొంది.

డిగ్రీ సర్టిఫికెట్లపై ఆధార్ నంబర్లొద్దు

న్యూఢిల్లీ: విద్యార్థుల డిగ్రీ సర్టిఫికెట్లు, ప్రొవిజినల్ సర్టిఫికెట్లపై ఆధార్ నంబర్లను ముద్రించరాదని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) విశ్వవిద్యాయాలను ఆదేశించింది. ఉద్యోగ నియామకాలు, ప్రవేశాల సమయంలో వెరిఫికేషన్‌కు ఉపయోగపడేలా యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలు, ప్రొవిజినల్ సర్టిఫెట్లపై ఆధార్ నంబర్లను ప్రచురించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయని వస్తున్న వార్తలపై యూజీసీ ఈ మేరకు స్పందించింది. 'నిబంధనల ప్రకారం, ఆధార్ నంబర్‌ను కలిగి ఉన్న ఏ సంస్థ కూడా ఆ నంబర్‌ను పూర్తిగా బహిర్గత పరచరాదు. ఇటువంటివి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించవచ్చు' అని యూజీసీ పేర్కొంది.

ఈడీ కస్టడీకి జెట్ ఎయిర్‌వేస్ ఫౌండర్ నరేష్ గోయల్

న్యూఢిల్లీ: కెనరా బ్యాంకును మోసం చేసిన కేసులో శుక్రవారం రాత్రి అరెస్టయిన జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్‌ను.. మనీ లాండరింగ్ కేసులను విచారించేందుకు ఏర్పాటైన ముంబైలోని ప్రత్యేక కోర్టు సెప్టెంబర్ 11 వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీకి పంపుతూ శనివారం ఆదేశించింది. కెనెరా బ్యాంక్ ఫిర్యాదు మేరకు జెట్ ఎయిర్‌వేస్ ఛైర్మన్ నరేష్ గోయల్, భార్య అనితపై సీబీఐ మే 3న ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. జెట్ ఎయిర్‌వేస్‌కు రూ.848.86 కోట్ల రుణ పరిమితులు, రుణాలు మంజూరు చేశామని.. అందులో రూ.538.62 కోట్లు బకాయిలున్నాయన్న కెనరా బ్యాంకు ఫిర్యాదుపై కేసు నమోదైంది.

జమిలి ఎన్నికలపై...హై లెవెల్ కమిటీ

- అధికార, విపక్షాలకు చోటు
- మాజీ రాష్ట్రపతి కోవింద్ సారథి
- సభ్యుల్లో అమిత్ షా, అధీర్ రంజన్
- సాధ్యమైనంత త్వరలో సమగ్ర సిఫార్సులు
- కమిటీలో చేరేందుకు నిరాకరించిన అధీర్ రంజన్ చౌదరి

న్యూఢిల్లీ: అధికార బీజేపీ ఎంతోకాలంగా తెరపైకి తెస్తున్నారు జమిలి ఎన్నికల ప్రతిపాదనపై మరో కీలక ముందడుగు పడింది. లోక్‌సభతో పాటు, అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల దాకా అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరిపే అంశంపై లోతుగా అధ్యయనం జరిపి సిఫార్సులు చేసేందుకు ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ మేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కమిటీకి మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ సారథ్యం వహిస్తారు. అధికార బీజేపీతో పాటు కాంగ్రెస్ సహా విపక్షాలకు కూడా కమిటీలో చోటు దక్కడం విశేషం. కేంద్ర ప్రభుత్వం తరఫున హోం మంత్రి అమిత్ షా, ప్రధాన విపక్షం కాంగ్రెస్ నుంచి లోక్‌సభలో ఆ పక్ష నేత అధీర్ రంజన్ చౌదరి కమిటీలో సభ్యులుగా తదితరులు ఉన్నారు. కమిటీ తక్షణం రంగంలో దిగి పని చేయడం ప్రారంభిస్తుంది. సాధ్యమైనంత త్వరగా సిఫార్సులు చేస్తుంది. ఈ కమిటీలో చేరడానికి అధీర్ రంజన్ చౌదరి నిరాకరించారు.

కమిటీ ఏమేం చేస్తుందంటే...

■ జమిలి ఎన్నికలు సాధ్యపడాలంటే ఏం చేయాలో సిఫార్సులు చేస్తుంది.

■ ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో, ప్రజా ప్రాతినిధ్య చట్టం తదితర చట్టాలు, నిబంధనలకు చేయాల్సిన నిర్దిష్టమైన సవరణలు తదితరాలను సూచిస్తుంది.

■ రాజ్యాంగంలోని సంబంధిత అధికరణలకు చేయాల్సిన సవరణలను రాష్ట్రాలు కూడా విధిగా ఆమోదించాల్సిన ఆవశ్యకత ఉందో లేదో పరిశీలిస్తుంది.

■ జమిలి ఎన్నికలు సాధ్యపడాలంటే అందుకు అడ్డంకిగా మారగల హంగ్‌సభ, అవిశ్వాస తీర్మానాలు, పార్టీ ఫిరాయింపులు తదితర సమస్యలు, వాటిని అధిగమించాల్సిన విధానం తదితరాలను పరిశీలిస్తుంది.

■ తమ పరిశీలన, అధ్యయనానికి తోడ్పడేలా, తుది సిఫార్సుల రూపకల్పనలో ఉపకరించేలా ఎవరు ఎలాంటి సలహాలు, సూచనలు చేసినా, విజ్ఞాపనలు చేసినా కమిటీ స్వీకరిస్తుంది.

ఇదే కమిటీ...

సారథి... రామనాథ్ కోవింద్

సభ్యులు

1. అమిత్ షా, కేంద్ర హోం మంత్రి
2. అధీర్ రంజన్ చౌదరి, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత
3. గులాం నబీ ఆజాద్, రాజ్య సభలో మాజీ విపక్ష నేత
4. ఎన్.కె.సింగ్, ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్
5. సుభాష్ కె.కశ్యప్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్
6. హరీశ్ సాల్వే, సీనియర్ అడ్వొకేట్
7. సంజయ్ కొఠారి, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్

ప్రత్యేక ఆహ్వానితుడు

- కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మెఘావల్ (ఈ హోదాలో కమిటీ భేటీల్లో పాల్గొంటారు)

కమిటీ కార్యదర్శి

- కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శి నితేన్ చంద్ర

'ఇండియా' కమిటీల్లో నియామకాలు

న్యూఢిల్లీ: ప్రతిపక్ష ఇండియా కూటమిలోని వివిధ కమిటీలకు మరికొన్ని నియామకాలు చేపట్టారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు కూటమిని సన్నద్ధం చేసే క్రమంలో శుక్రవారం ప్రకటించిన సమన్వయ, ఎన్నికల వ్యూహ కమిటీలోకి వివిధ పార్టీలకు చెందిన 14 మంది సభ్యులను తీసుకున్నారు. తాజాగా, ప్రచార కమిటీలోకి కాంగ్రెస్ నేత గుర్దీప్ సింగ్ సప్పాల్, జేడీయూ నేత సంజయ్ ఝా, శివసేనకు చెందిన అనిల్ దేశాయ్, ఆర్జేడీ సంజయ్ యాదవ్, ఎన్సీపీ నుంచి పీసీ చాకో, జేఎంఎం నేత చంపాయి సోరెన్, ఎస్పీకి చెందిన నందా కిరణ్మయ్, ఆప్ నేత సంజయ్ సింగ్, సీపీఎం నేత అరుణ్ కుమార్, సీపీఐఎంఎల్ నుంచి రవి రాయ్, వీసీకే నుంచి తిరుమావలన్, ఐయూఎంఎల్ నేత కేఎం కాదర్ మొయిదిన్, కేసీ-ఎం నేత జోస్ కె మణి, డీఎంకేకు చెందిన తిరుచి శివ, పీడీపీ నేత మెహబూబ్ బేగ్‌లను నియమించారు. టీఎంసీ నుంచి ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంది.



స్లీప్ మోడ్‌లోకి ప్రజ్ఞాన్..

శ్రీహరికోట: చంద్రయాన్-3 మిషన్‌లోని ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి ఉపరితలంపై తన కార్యాచరణను పూర్తి చేసి స్లీప్ మోడ్‌లోకి వెళ్లిందని ఇస్రో శనివారం తెలిపింది. లూనార్ మిషన్‌లోని రోవర్ ప్రజ్ఞాన్, ల్యాండర్ విక్రమ్‌లు సక్రమంగా పనిచేస్తున్నాయని, చంద్రుడి ఉపరితలంపై రాత్రిళ్లు ఉండే అతిశీతల పరిస్థితులను తట్టుకుని ఉండేలా వాటిని స్లీప్ మోడ్‌లోకి పంపుతామని ఇస్రో చైర్మన్ సోమనాథ్ చెప్పారు. ల్యాండర్ చుట్టూ 100 మీటర్ల మేర రోవర్ ఇప్పటివరకు ప్రయాణించిందని చెప్పారు. అందులోని రిసీవర్‌ను ఆన్‌లోనే ఉంచి, పేలోడ్స్‌ను ఆఫ్ చేసి ఉంచుతామన్నారు. అందులోని డేటా బేస్ ల్యాండర్ ద్వారా ఇప్పటికే తమకు చేరిందన్నారు. ప్రస్తుతం వీటి బ్యాటరీ పూర్తి స్థాయిలో చార్జి అయి ఉన్నాయని, ఈ నెల 22వ తేదీన తిరిగి అక్కడ సూర్య కిరణాలు ప్రసరించిన తర్వాత వాటికి తిరిగి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. చంద్రుడిపై భారత రాయబారిగా రిసీవర్ ఎప్పటికీ అక్కడే ఉంటుందని చెప్పారు.

ప్రశ్నోత్తరాలు లేకుండానే పార్లమెంటు ప్రత్యేక భేటీ

న్యూఢిల్లీ: ఈ నెల ద్వితీయార్థంలో జరగబోయే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు మరెన్నో రకాలుగా కూడా ప్రత్యేకంగా నిలవనున్నాయి. సెప్టెంబర్ 18-22 మధ్య ఐదు రోజుల పాటు వాటిని నిర్వహించనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద జోషీ గురువారం ప్రకటించడం తెలిసిందే. ఉభయ సభల్లో సాధారణంగా ఉదయాన్నే చేపట్టే ప్రశ్నోత్తరాలు ఈ సమావేశాల్లో ఉండబోవు. అలాగే ప్రైవేట్ సభ్యుల బిల్లులు ప్రవేశ పెట్టేందుకు కూడా అవకాశం ఇవ్వబోరు. రాజ్యసభ, లోక్‌సభ సచివాలయాలు శనివారం ఈ మేరకు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. '17వ లోక్‌సభ 13వ సమావేశాలు సెప్టెంబర్ 18 సోమవారం మొదలవుతాయి. ఉభయ సభలు సభ్యులకు ఈ మేరకు సమాచారం ఇవ్వడం జరిగింది' అని లోక్‌సభ సచివాలయం; 'రాజ్యసభ 261వ సమావేశాలు మొదలవుతాయి' అని రాజ్యసభ సచివాలయం వేర్వేరు బులెటిన్లలో పేర్కొన్నాయి. ఈ ప్రత్యేక సమావేశాల అజెండాను కేంద్రం ఇప్పటిదాకా గోప్యంగా ఉంచడం తెలిసిందే.

ప్రత్యేక భేటీ కొత్త భవనంలో...?

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రస్తుత లోక్‌సభకు చివరివి అయ్యే అవకాశముందని భావిస్తున్నారు. భేటీ అనంతరం ఉభయ సభలు సభ్యులకు ప్రత్యేక గ్రూప్ ఫోటో సెషన్‌కు ఏర్పాట్లు జరుగుతుండటం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది. అయితే ఈ సమావేశాలు కొత్త భవనంలో జరిగే అవకాశముందని కూడా అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇవి కొత్త భవనంలో జరిగే తొలి సమావేశాలు గనుక ఫోటో సెషన్ ఏర్పాటు చేస్తుండవచ్చని కూడా కొందరు అంటున్నారు. అత్యాధునిక రీతిలో సర్వ హంగులతో రికార్డు సమయంలో నిర్మితమైన పార్లమెంటు కొత్త భవనాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గత మే 28న ప్రారంభించడం తెలిసిందే.

ప్రత్యేక సమావేశాలు ఇలా...

ఈ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మొత్తం ఐదు సెషన్లు ఉంటాయి. సమావేశాలకు సంబంధించిన ప్రొవిజనల్ కేలండర్‌ను ఎంపీలకు విడిగా తెలియజేస్తారు.

ఇస్రో శాస్త్రవేత్తల విశేష కృషి: సోమనాథ్



సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): ఆదిత్య-ఎల్1 ప్రయోగం విజయవంతం కావడం వెనుక ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఎంతో ఉందని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. ఆదిత్య-ఎల్1 ప్రయోగం సక్సెస్ అయిన వెంటనే ఆయన మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడారు. ఈ ప్రయోగాన్ని ముందుగా అనుకున్న విధంగానే చేయగలిగామని చెప్పారు. జూలై 14న నిర్వహించి చంద్రయాన్-3 మిషన్‌ను ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండర్‌ను దించి సక్సెస్‌ను ఆస్వాదిస్తున్న సమయంలోనే సూర్యయాన్-1కి రెడీ అయిపోయామని చెప్పారు. రేపటి నుంచి 16 రోజుల పాటు ఆర్బిట్ రైజింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. 125 రోజుల తర్వాత ఉపగ్రహాన్ని సూర్యుని దిశగా పయనింపజేసి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాంగ్రేజియన్-1 బిందువు వద్ద ప్రవేశపెడతామన్నారు. భవిష్యత్తులో చంద్రయాన్-4 ప్రయోగం, ఆ తర్వాత శుక్రుడి మీదకు కూడా ప్రయోగానికి సిద్ధమవుతామని తెలిపారు. ఈ ఏడాది ఆక్టోబర్‌లో గగన్‌యాన్ ప్రయోగాత్మక ప్రయోగం, జీఎస్ఎల్వీ మార్క్-2 రాకెట్ ద్వారా త్రీడీఎస్ అనే సరికొత్త ఉపగ్రహాన్ని పంపించబోతున్నామని చెప్పారు.

ఇస్రోకు ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ: దేశం యొక్క మొదటి సోలార్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. మానవాళి సంక్షేమం కోసం విశ్వాంతరాళాన్ని అర్థం చేసుకునే క్రమంలో మన శాస్త్రీయ పరిశోధనలు అవిశ్రాంతంగా కొనసాగుతాయని ఎక్స్‌లో ఆయన పేర్కొన్నారు. ఆదిత్య-ఎల్1 ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో ఇంజినీర్లు, శాస్త్రవేత్తలకు అభినందనలు అని తెలిపారు.


ఇస్రో బృందానికి ఏపీ సీఎం వైఎస్ జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో.. పరిశోధనల క్రమంలో సోలార్ మిషన్ ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని నింగిలోకి విజయవంతంగా ప్రవేశపెట్టడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇస్రో బృందాన్ని అభినందించారు. భారతీయ అంతరిక్ష సాంకేతికతను మరింత ఎత్తుకు తీసుకెళ్లే మిషన్‌ను సాధించాలని సీఎం వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

తెలంగాణ సీఎం కేసీఆర్ అభినందనలు

సాక్షి, హైదరాబాద్: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శనివారం 'ఆదిత్య ఎల్-1' ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో అంతరిక్ష పరిశోధనా రంగంలో మరో కీలక మైలురాయిని దాటిందని అన్నారు. అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రపంచానికి ఆదర్శంగా దేశ శాస్త్రవేత్తలు సాధిస్తున్న ప్రగతి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందన్నారు. ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఉదయ్ కొటక్ రాజీనామా



న్యూఢిల్లీ: ప్రైవేటు రంగ బ్యాంక్ కొటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు, ప్రమోటర్ అయిన ఉదయ్ కొటక్ తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పటి వరకు ఆయన బ్యాంక్ ఎండీ, సీఈవోగా వ్యవహరించారు. సెప్టెంబర్ 1 నుంచి ఆయన రాజీనామా అమలులోకి వచ్చిందని బ్యాంక్ శనివారం ప్రకటించింది. బ్యాంక్‌లో ఆయనకు 26 శాతం వాటా ఉంది. ఇక నుంచి నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉదయ్ కొటక్ వ్యవహరిస్తారని కొటక్ మహీంద్రా బ్యాంక్ వెల్లడించింది. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తులు ఎవరైనా 15 ఏళ్ల మాత్రమే ఆ పదవిలో పనిచేయాల్సి ఉంటుంది. గడువు కంటే 3 నెలల ముందే ఉదయ్ రాజీనామా చేయడం గమనార్హం.

వచ్చే వారం ఇండోనేషియాకు మోదీ

న్యూఢిల్లీ: ఏషియాన్, ఈస్ట్ ఆసియా సదస్సుల్లో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 6, 7 తేదీల్లో ఇండోనేషియాకు వెళ్లనున్నారు. రాజధాని జకార్తాలో జరిగే ఈ సమావేశాలకు ఏషియాన్ చైర్ హోదాలో ఇండోనేషియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఏషియాన్‌లోని సభ్యదేశాలతో వ్యాపార, భద్రతా సంబంధాల బలోపేతంపై మోదీ దృష్టి సారించనున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ 6, 7వ తేదీల్లో జకార్తాకు వెళుతున్నారని విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

సాక్షి 24|7 కర్ణాటక
KARNATAKA
ఆదివారం । 3 । సెప్టెంబర్ । 2023



జయ రాఘవ
మంత్రాలయ క్షేత్రంలో శనివారం రాఘవేంద్ర స్వామి ఉత్సవాల్లో ఉత్తరారాధన వేడుకల దృశ్యం. వేలాదిగా భక్తులు పాల్గొన్నారు

న్యూస్‌రీల్

స్కూల్ బ్యాగులో నాగుపాము



సంచిలో ఉన్న సర్పం

శివమొగ్గ: బూట్లు, బైక్‌లలో పాములు దూరడం చూశాం, కానీ విద్యార్థి స్కూల్ బ్యాగులో కూడా నాగుపాము తిష్ట వేసింది. ఈ ఘటన శివమొగ్గ జిల్లా హొసనగర తాలూకా రిప్పన్‌పేట సమీపంలోని బాళూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. భువన్ అనే విద్యార్థి బ్యాగు తగిలించుకుని పాఠశాలకు వెళ్లాడు. టీచర్ బోధన ప్రారంభించగా భువన్ పుస్తకాల కోసం బ్యాగు జిప్ తెరిచి పుస్తకం తీస్తుండగా అందులో పాము ఉండడం చూసి భయంతో గట్టిగా అరిచాడు. పక్కనే ఉన్న మరో విద్యార్థి మణికంఠ వెంటనే భువన్ బ్యాగ్ జిప్పును మూసివేశాడు. ఉపాధ్యాయుడు ఆ బ్యాగును బయటకు తీసుకొచ్చారు. తరువాత దానిని పట్టుకుని దూరంగా వదిలేశారు. అదృష్ట వశాత్తు ఎవరికీ ఏమీ కాకపోవడంతో హమ్మయ్య అనుకున్నారు.

ఘాటిలో క్రికెటర్ రాహుల్ పూజలు



సుబ్రమణ్యస్వామి సన్నిధిలో రాహుల్

దొడ్డబళ్లాపురం: ప్రముఖ క్రికెటర్ కేఎల్ రాహుల్ శనివారం దొడ్డ తాలూకాలోని ప్రసిద్ధి చెందిన ఘాటి సుబ్రమణ్య దేవాలయాన్ని సందర్శించారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో దేవాలయానికి భార్య అధియా శెట్టితో కలిసి వచ్చిన ఆయన స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికి పూజలు చేయించారు.

50వ వసంతంలోకి కిచ్చ



యశవంతపుర: ప్రముఖ నటుడు కిచ్చ సుదీప్ 50వ వసంతంలోకి అడుగు పెట్టారు. శుక్రవారం అర్ధరాత్రి నగరంలో మైసూరు రోడ్డులోని నంది లింక్ మైదానంలో జరిగిన వేడుకలో అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేశారు. శనివారం తెల్లవారు నుంచి జేపీ నగరలోని కిచ్చ నివాసం అభిమానులతో సందడిగా మారింది. సుదీప్ జిందాబాద్ అని నినాదాలతో హోరెత్తించడంతో పోలీసులు అదుపు చేశారు. ఈ సందర్భంగా కిచ్చతో కొత్త సినిమా తీస్తున్నట్లు నిర్మాత ఆర్.చంద్రు తెలిపారు. నిర్మాణంలో ఉన్న మ్యాక్ సినిమా పోస్టర్‌ను విడుదల చేశారు. అనేకమంది సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

10 మంది ఐపీఎస్‌ల బదిలీ

శివాజీనగర: రాష్ట్ర ప్రభుత్వం 10 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. సీఐడీ ఎస్పీగా పృథ్వీక్ శంకర్, కనికా సిక్రివాల్‌ను అదే శాఖలో ఎస్పీగా, గుంజన్ ఆర్యను, కుశాల్ చౌక్స్‌ను ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా, సిద్ధార్థ గోయల్‌ను మంగళూరు డీసీపీగా నియమించారు. రోహన్ జగదీశ్‌ను బెళగావి డీసీపీగా, శివాంశు రాజపుత్‌ను బెంగళూరు ఉగ్రవాద నిరోధక కేంద్రం ఎస్పీ, జితేంద్రకుమార్ దయామను ఉడుపి నక్సల్ నిరోధక దళం ఎస్పీ నియమించారు. ఎంఎన్ దీపన్‌ను రిజర్వ్ పోలీస్ 1వ బెటాలియన్‌కు బదిలీ చేశారు. మిథున్ హెచ్.ఎన్‌ను బెంగళూరు వైర్‌లెస్ ఎస్పీగా బదిలీ చేశారు. కోన వంశీకృష్ణ, నికం ప్రకాశ్ అమృత్, అంశుకుమార్‌లకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది.

చక్కెర అనుకుని రసాయనం తిని..



పిల్లలు తిన్న డ్రైన్ క్లీనర్

దొడ్డబళ్లాపురం: చక్కెర అనుకుని పిల్లలు డ్రైన్ క్లీనర్ తిని తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన దేవనహళ్లి దొడ్డ పట్టణ పరిధిలోని వినాయకనగర్‌లో జరిగింది. సుచిత్ర (3), లోహిత్య (4), వేదాంత (3) ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా, రోడ్డుపక్కన పడేసిన డ్రైన్ క్లీనర్ పాకెట్ కనిపించింది. చక్కెరగా భావించి దానిని తలా కొంత తిన్నారు. ఇళ్లలో సింక్ పైపులను, టాయ్‌లెట్లను శుభ్రం చేయడానికి దీనిని ఉపయోగిస్తారు. వెంటనే కడుపులో నొప్పి, వాంతులతో తీవ్ర అస్వస్థులయిన పిల్లలను పెద్దలు గమనించి దేవనహళ్లిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే పిల్లలకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

113 కరువు తాలూకాలు

- మరో 73 త్వరలో గుర్తింపు
- రాష్ట్రంలో వర్షాభావం: సీఎం సిద్దు



బాగల్‌కోట జిల్లాలో వర్షాలు లేక ఎండిపోయిన ఘటప్రభ నది (ఫైల్)

సాక్షి, బళ్లారి: ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రంలో కరువు ఛాయలు నెలకొన్నాయని సీఎం సిద్దరామయ్య అన్నారు. ఆయన శనివారం ఆల్మట్టి డ్యాంకు వెళ్తూ హొసపేటె వద్ద తోరణగల్లు జిందాల్ విమానాశ్రయంలో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే 113 తాలూకాలను కరువు ప్రాంతాలుగా గుర్తించారన్నారు. మరో 73 తాలూకాలను గుర్తించడం, కరువు సమస్యలపై చర్చించేందుకు ఈనెల 4న కేబినెట్ భేటీ జరుగుతుందని తెలిపారు. తర్వాత కరువు తాలూకాలను పూర్తిగా ప్రకటిస్తామన్నారు. జూన్ నెల నుంచి సరైన వర్షాలు కురవలేదన్నారు. ఆగస్టు నెలలో కూడా వర్షాలు సరిగా రాలేదన్నారు. 56 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందన్నారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు, జనం ధైర్యంగా ఉండాలన్నారు. కాగా రాష్ట్రంలో సుమారు 230 తాలూకాలు ఉండగా, వాటిలో 186 తాలూకాల్లో కరువు తాండవిస్తున్నట్లు సీఎం మాటలతో వెల్లడైంది. ఇందులో అత్యధికం ఉత్తర కర్ణాటకలోనే ఉన్నట్లు అంచనా.



రాష్ట్రంలో వేలాది ఎకరాల్లో ఎండిన పంటలు

మేకెదాటుతోనే కావేరి పరిష్కారం

కేఆర్‌ఎస్ డ్యాంలో తగినంత నీరు లేనందున తమిళనాడుకు కావేరి నీటి విడుదల క్లిష్టతరం అవుతోందని సీఎం అన్నారు. కేఆర్‌ఎస్ డ్యాంకు ఎగువన ఉన్న కబిని నుంచి నీరు రావాల్సి ఉంది, అయితే అక్కడ కూడా సరైన వర్షాలు రానందున డ్యాంలోకి నీరు రాలేదన్నారు. ఈ విషయాన్ని తాము సుప్రీంకోర్టుకు విన్నవించామని చెప్పారు. కావేరి జలాల సమస్య పరిష్కారం కావాలంటే మేకెదాటు ప్రాజెక్టు గురించి ఆలోచించాలని, కానీ దీనిని తమిళనాడు అనవసరంగా వ్యతిరేకిస్తోందన్నారు. మేకెదాటు నిర్మాణమైతే 67 టీఎంసీల నీటిని కాపాడుకోవచ్చన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిత్వం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి బళ్లారి నాయకులు సీఎంకు స్వాగతం పలికారు.

చెక్కల కింద చుక్కల మందు

- బెళగావిలో భారీగా గోవా మద్యం పట్టివేత



పై వుడ్ చెక్కల కింద అరల్లో దాచిన మద్యం పెట్టెలు

యశవంతపుర: ఖరీదైన మద్యాన్ని గోవా నుంచి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తుండగా బెళగావి వద్ద పోలీసులు, అబ్కారీ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కరావళి మార్గం నుంచి వచ్చిన మినీ లారీని పూణె– బెంగళూరు హైవేలో బెళగావి సువర్ణసౌధ అసెంబ్లీ భవనం వద్ద శనివారం వేకువజామున పోలీసులు తనిఖీ చేయగా పై వుడ్ చెక్కల మధ్య బ్రాండెడ్ మద్యం బాటిళ్లు దాచినట్లు గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసికి చెందిన లారీ డ్రైవర్ వీరేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వందల సంఖ్యలో ఫుల్ బాటిళ్లు దొరికాయి, వాటి విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని అబ్కారీ డిప్యూటీ కమిషనర్ వై.మంజునాథ్ తెలిపారు.



మద్యం, డ్రైవర్‌తో అబ్కారీ అధికారులు

ఉప్పందడంతో తనిఖీలు

అబ్కారీ డీసీ మాట్లాడుతూ గోవా నుంచి కర్ణాటకకు లగ్జరీ మద్యం వస్తోందని సమాచారం అందింది. దీంతో నిఘా పెట్టి తనిఖీలు చేశామని చెప్పారు. మొదట మేం డ్రైవర్‌ను నీవు మద్యం ఏమైనా తెస్తున్నావా? అని అడిగాం, అతడు తన కోసం కొన్ని క్వార్టర్ బాటిళ్లు తెచ్చుకున్నట్లు చెప్పాడు. మేం మామూలుగానే లారీ లోపల పై వుడ్ చెక్కలను వెతికితే ఒక క్వార్టర్ సీసా లభించింది. మాకు అందిన సమాచారం తప్పేమో అని అనుకున్నాం, తరువాత కొన్ని చెక్కలను తొలగించి చూడగా భారీ మొత్తంలో ఖరీదైన మద్యం బాటిళ్లు కనిపించాయి. పై వుడ్ షీట్ల కింద మద్యం అక్రమ రవాణా చేయడాన్ని మేం తొలిసారిగా చూస్తున్నాం అని చెప్పారు. ఎవరు, ఎక్కడికి రవాణా చేస్తున్నదీ విచారణ చేపట్టారు.

ఓం శనేశ్వరాయ

- పావగడ ఆలయంలో శ్రావణ మాస విశేష పూజలు



స్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

పావగడ: శ్రావణ మాసం సందర్భంగా తృతీయ శనివారోత్సవం నిజ శ్రావణ శుద్ధ తదియను శనీశ్వరాలయంలో శనివారం వైభవంగా నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు శనీశ్వరుని దర్శనం తరలివచ్చారు. ఎక్కువగా శని దోష పరిహార పూజలు, శనీశ్వరస్వామి కి తైలాభిషేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ప్రత్యేక భవనంలో ఏర్పాటు చేసిన నవ గ్రహ పూజల్లో పాల్గొని సకల పాపాలు తొలగించమని ప్రార్థించారు. ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో 9 నల్ల ఒత్తులు సమర్పించి 9 సార్లు అగ్ని గుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కర్ణాటకే కాకుండా ఆంధ్ర కర్ణాటక తెలంగాణ భక్తులు శని, నవగ్రహ దోష నివారణ పూజల కోసం పావగడకు వచ్చారు.



దర్శనానికి వచ్చిన భక్తులు

జూలను మెరుగుపరచాలి: మంత్రి



బనశంకరి: మైసూరులో ఖ్యాతి గడించిన చామరాజేంద్ర జూ, బెంగళూరులోని బన్నేరుఘట్ట జూ సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అటవీ మంత్రి ఈశ్వర్‌ఖండ్రే అధికారులకు సూచించారు. శనివారం బెంగళూరులో అటవీశాఖ కార్యాలయంలో కర్ణాటక మృగాలయ ప్రాధికార పాలకమండలి సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో మృగాలయాల్లో జంతువుల సంతానోత్పత్తి ఉత్తమంగా ఉందన్నారు. బాలలకు వివిధ ప్రాణుల గురించి తెలియజేసే మాదిరిగా జూలను తీర్చిదిద్దాలన్నారు. గదగ, కలబురిగిలోని మృగాలయాలను మెరుగుపరచాలన్నారు. అటవీశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి జావేద్ అఖ్తర్ పాల్గొన్నారు.

కులాసాగా గజరాజులు



మైసూరు: ప్రపంచ ప్రఖ్యాత దసరా మహోత్సవంలో పాల్గొనేందుకు బయలుదేరిన ఏనుగులు ప్రస్తుతం మైసూరులోని అటవీ శాఖ భవన ఆవరణలో సేద తీరుతున్నాయి. కెప్టెన్ అభిమన్యు నేతృత్వంలోని 9 ఏనుగులకు అటవీ శాఖాధికారులు పూజలు చేసి స్వాగతించారు. నాలుగు రోజుల పాటు అటవీ భవన్‌లో ఈ ఏనుగులు ఉంటాయి. సెప్టెంబర్ 5న ఊరేగింపుగా మైసూరు ప్యాలెస్ ఆవరణకు చేరుకుంటాయి. గజరాజులకు మావటీలు స్నానం చేయించి పౌష్టికాహారం అందించారు.

మాజీ మంత్రి గన్‌మ్యాన్ వసూళ్లు

శివాజీనగర: బీజేపీ నేత, మాజీ మంత్రి హాలప్ప ఆచార్ గన్‌మ్యాన్ రాఘవేంద్రపై విధానసౌధ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మంత్రి వద్ద పనులు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేశాడని హెచ్.రాజానాయక్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. 2020–21లో రాజానాయక్ దావణగెరె జిల్లా శ్రీరామనగర గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం చేసేందుకు మంత్రి వద్ద నిధులు కోరేందుకు విధానసౌధకు రాగా రాఘవేంద్ర ఆయనను పరిచయం చేసుకుని నీకు మాజీ మంత్రి నుంచి రూ.30 కోట్ల నిధులు ఇప్పిస్తాను, నాకు 12 శాతం కమీషన్ ఇవ్వాలని చెప్పగా, అందుకు రాజానాయక్ అంగీకరించాడు. అలా అతని వద్ద నుంచి రూ.10 లక్షలు తీసుకుని ముఖం చాటేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న రాఘవేంద్ర కోసం గాలింపు చేపట్టారు.

ఇళ్లు ఖాళీ చేసి వెళ్తుండగా ఘోరం

- బస్సును ఢీకొన్న టెంపో
- ఇద్దరి మృతి, ఏడుగురికి గాయాలు



వాహనంలోనే ఇరుక్కుపోయిన మహంతప్ప మృతదేహం



సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు

తుమకూరు: ప్రైవేటు బస్సును టెంపో ఢీకొని ఇద్దరు మృతి చెందగా ఏడుగురు గాయపడ్డారు. ఈ ఘటన శిరా తాలూకా చిక్కనహళ్లి వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. మృతులను సింధగికి చెందిన భీమాభాయి (70), ఆమె కుమారుడు మహంతప్ప (50)గా గుర్తించారు. వీరు బెంగళూరులో ఇల్లు ఖాళీ చేసి సామగ్రిని టెంపోలో వేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి బయల్దేరారు. శుక్రవారం అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో కళ్లంబెళ్ల పోలీసు స్టేషన్ సమీపంలో చిక్కనహళ్లి వద్ద టెంపో ప్రైవేటు బస్సును వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు టెంపో నుజ్జయ్యింది. కళ్లంబెళ్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనంలో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. భీమాబాయి, మహంతప్ప మృతి చెందగా మిగతవారికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారి–48పై ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు ప్రమాదానికి గురైన వాహనాన్ని పక్కకు తరలించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

మండ్యలో కావేరి నిరసనలు

మండ్య: తమిళనాడుకు ప్రతిరోజూ 5 వేల క్యూసెక్కుల నీటి విడుదలను వ్యతిరేకిస్తూ జిల్లా రైతు రైతు రక్షణ సమితి చేపట్టిన సత్యాగ్రహ ఆందోళన మూడో రోజుకు చేరుకుంది. నగరంలోని సర్ ఎంవీ విగ్రహం ఎదుట రైతులు, పలు కన్నడ పోరాట సంఘాల ప్రతినిధులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. శనివారం జేడీఎస్‌కు చెందిన మాజీ మంత్రులు, పాల్గొని మద్దతు తెలిపారు. డీసీ ఆఫీసు ముట్టడికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. శ్రీరంగపట్నంలో రైతులు తలపై బండరాళ్లు పెట్టుకుని నిరసన తెలిపారు.

మైసూరులో

మైసూరు: కావేరి నీటి నిర్వహణ ప్రాధికారను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ మైసూరు జడ్పీ ఆఫీసు వద్ద కర్ణాటక సేనాబృందం సభ్యులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. తమిళనాడుకు, సీఎం సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



శ్రీరంగపట్నంలో తలపై రాళ్లతో రైతుల ధర్నా

ఆదిత్య విజయం



బెంగళూరు నెహ్రూ ప్లానెటోరియంలో సూర్యుడు- ఆదిత్య ఉపగ్రహం నమూనా ప్రదర్శన



ఆదిత్య జయప్రదం కావడంతో ధార్వాడలో స్కూలు బాలల సంబరాలు

- ప్లానెటోరియంలో విజ్ఞాన ప్రదర్శన

శివాజీనగర: చంద్రయాన్–3 విజయం తరువాత ఇస్రో సూర్యుని గురించి పరిశోధనలకు శనివారం ప్రయోగించి ఆదిత్య ఎల్1 కూడా విజయవంతం కావడంతో బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలో సంబరాలు మిన్నంటాయి. అనేకచోట్ల పాఠశాలల్లో వేడుకలు చేసుకున్నారు. నగరంలోని హైగ్రౌండ్స్ చౌడయ్య రోడ్డులో ఉన్న నెహ్రూ ప్లానెటోరియంలో ఆదిత్య మిషన్ ప్రయోగాన్ని పెద్ద తెరపై ప్రత్యక్ష ప్రసారం చేయడంతో ఎక్కువ మంది వీక్షించారు. ఈ సందర్భంగా బృహత్ త్రీడీ చిత్రాలతో ఆదిత్య ఉపగ్రహం సూర్యుని చుట్టూ నిర్ణీత కక్షలో తిరుగుతూ ఎలా పని చేస్తుందో వివరించే ప్రదర్శన ఆకట్టుకుంది. ఇస్రో రిటైర్డు శాస్త్రవేత్త గురుప్రసాద్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జాబిల్లిపై విక్రమ్ ల్యాండర్ దిగి ఇప్పటికే 11 రోజులు పూర్తయింది. మరో రెండు రోజుల్లో అక్కడ రాత్రి మొదలవుతుంది, ఈ నేపథ్యంలో రోవర్, ల్యాండర్‌ను నిద్రాస్థితిలోకి పంపే ప్రక్రియ ఒకటి రెండు రోజుల్లో ప్రారంభిస్తారని తెలిపారు. ఎందుకంటే అవి చంద్రునిపై రాత్రివేళ అతి శీతల వాతావరణాన్ని తట్టుకోవాల్సి ఉంటుందన్నారు. చంద్రయాన్ 3 ఇప్పటి వరకు కూడా చంద్రుని గురించి ఎవరికీ తెలియని సమాచారాన్ని సేకరించింది, చందమామపై ఆక్సిజన్, సల్ఫర్, మాంగనీస్ వంటి మూలకాలు ఉన్నట్లు రోవర్ కనుగొందని చెప్పారు.

ఇద్దరబ్బాయిలకు పెళ్లి

- వర్షం కోసం తంతు

చింతామణి: ఈ ఏడాదిలో వానలు లేకపోవడంతో గ్రామస్తులు వినూత్నంగా ఇద్దరు మగ పిల్లలకు పెళ్లిచేసి వరుణ దేవుడు కరుణించాలని పూజలు చేశారు. ఈ విచిత్ర సంఘటన చింతామణి తాలూకాలోని హిరేకట్టిగానహళ్లి గ్రామంలో జరిగింది. ఈ మాదిరిగా పెళ్లిళ్లు చేస్తే వర్షాలు పడతాయని నమ్మకం. దీంతో ఆ గ్రామానికి చెందిన శివానందకు వరుడు, నాగప్ప అనే బాలునికి వధువు తరహాలో సింగారించి మూడుముళ్ల వేడుక జరిపించారు. కాగా, వరుణుడు కొండెక్కడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వేసిన పంటలు ఎండిపోయాయి, చెరువులు, వాగుల్లో నీరు కరువై పశుగ్రాసం, పశువులకు నీళ్ల కరువయ్యాయి. ప్రజలకు మంచినీటికి కూడా కొరత ఏర్పడింది.



వరుడు శివానంద, వధువు నాగప్పకు పెళ్లి వేడుక

క్లుప్తంగా

విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

బళ్లారిఅర్బన్: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు వెళ్లాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్.బసవరాజ్ అన్నారు. శనివారం ఎస్‌జీటీ కళాశాల పీయూసీ మొదటి సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పీయూసీలో అడుగు పెట్టిన ప్రతి విద్యార్థి తమకు ఇష్టమైన రంగంలో సాధన చేయాలన్నారు. అనంతరం కళాశాల ముఖ్యగురువులు ఎస్ఎస్.తిప్పేరుద్ర మాట్లాడుతూ ఉత్తమ ర్యాంక్‌ల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు షీల్డ్, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌జీటీ సంస్థ కార్యదర్శి తిప్పేరుద్ర, నాగరాజ్, కావ్య బసవరాజ్, మంజుల, ఆర్.రూప, శ్రీదేవి, ఇర్షాద్‌అలీ, డాక్టర్ హయాత్‌అలీ, రమణచౌదరి, కవితా కృష్ణప్ప, శారద, శశిధర్, చందన్, చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కమలకు బీజేపీ స్వస్తి

- ఐదేళ్లూ కాంగ్రెస్సే పాలించాలి: శ్రీరాములు



శ్రీరాములు

రాయచూరు రూరల్: రాష్ట్రంలో స్పష్టమైన మెజారిటీతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్లు పాలన సాగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మాజీ మంత్రి శ్రీరాములు పేర్కొన్నారు. ఆయన శనివారం యాదగిరిలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సంచాలకుడు బీఎల్ సంతోష్ 40 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి 136 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉందన్నారు. ఆపరేషన్ కమలతో ప్రభుత్వాన్ని కూల్చుతామనే పదాన్ని డిక్షనరీ నుంచి తొలగించాలన్నారు. బీజేపీ నుంచి ఎంపీ, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రశ్న లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి, ఆపరేషన్ కమలపై వ్యాఖ్యానించడాన్ని ఖండించారు. బీజేపీలో ప్రతిపక్ష నాయకుడు, రాష్ట్రాధ్యక్షుడి ఎంపికలో ఆలస్యాన్ని ఆయన ప్రస్తావించారు. కలబుర్గి జిల్లాలో బీజేపీ కార్యకర్తలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర రైతుల శ్రేయస్సును కాపాడకుండా తమిళనాడుకు కావేరి నీటిని ఎందుకు వదిలారో స్పష్టతనివ్వాలన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

హొసపేటె: చేసిన అప్పులు తీర్చే దారి కానరాక మనస్తాపం చెంది నదిలో దూకి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. విజయనగర జిల్లా హూవినహడగలి తాలూకా హొళెముద్దాపుర తాండా నివాసి తిమ్మానాయక్(55) పొలంలో పంటల సాగు కోసం కొంబళి గ్రామీణ బ్యాంక్‌లో రూ.60 వేలతో పాటు ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో కూడా రూ.4 లక్షల వరకు అప్పు చేశాడు. అయితే వర్షాలు సరిగా కురవక పోవడంతో వేసిన పంటలు ఎండిపోవడంతో నష్టం వాటిల్లింది. దీంతో చేసిన రుణాలు ఎలా తీర్చాలో దిక్కుతోచక మనస్తాపం చెంది నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు హూవినహడగలి పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తులో ఉంది.

చింతామణిలో వర్షం



చింతామణి: వర్షాల కోసం ప్రజలు పూజలు చేస్తుండగా, శనివారం వరుణ దేవుడు కరుణించినట్లు చింతామణిలో భారీ వర్షం కురిసింది. దీంతో ప్రజల్లో సంతోషం వ్యక్తమైంది. చెత్తా చెదారం కొట్టుకుపోయి రోడ్లు, వీధులు శుభ్రమయ్యాయి.

స్త్రీ శక్తి సంఘాలకు చెక్కులు



చెక్కులు అందజేస్తున్న మంత్రి సుధాకర్

చింతామణి: పట్టు ఉత్పత్తుల సంఘం, రైతు సహకార సంఘం, డీసీసీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు మంత్రి సుధాకర్ శనివారం రూ.3.55 కోట్ల వడ్డీ రహిత రుణాలు అందజేశారు. పట్టణ శివార్లలోని కరియప్పల్లి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఐదు హామీల్లో నాలుగింటిని అమలుచేసిందన్నారు.

వేరుశనగ పొట్టుకు భలే గిరాకీ

- పెరుగుతున్న పశువులమేత ధరలు
- పశుగ్రాసం నిల్వపై రైతుల్లో గుబులు



పొలంలోని వేరుశనగ పొట్టును గంపల్లో నింపి తరలిస్తున్న రైతులు



కొనుగోలు చేసిన వేరుశనగ పొట్టును ట్రాక్టర్‌లోకి నింపుతున్న దృశ్యం

సాక్షి,బళ్లారి: ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో తుంగభద్ర ఆయకట్టుతో పాటు వర్షాధారిత భూముల్లో రైతులు అనుకున్న లక్ష్యం మేరకు పంటలు సాగు చేయలేదు. దీనికి తోడు అష్టకష్టాలతో రైతన్నలు ఖరీఫ్‌లో అంతో ఇంతో సాగు చేసిన పంటలకు కూడా వరుణుడు ముఖం చాటేయడంతో ఎక్కడ చూసినా ఎండిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తుండటంతో రైతన్నల కష్టాలు రోజురోజుకు దయనీయంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో మరో వారం రోజుల్లో వానలు కురవకపోతే వర్షాధారిత భూముల్లో సాగు చేసిన పంటలు దాదాపు ఎండుముఖం పట్టిన తరుణంలో రైతులకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందే సూచనలు కనిపించడం లేదు. దీంతో పంటలు సాగు చేసిన రైతులు అప్పుల పాలు కానుండటంతో పాటు మనుషులకే కాదు పశువులకు కూడా కరువు ప్రభావం వెంటాడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

కరువు ఛాయల ప్రభావం వల్లే

ప్రతి ఏటా జిల్లాలో పశుగ్రాసం నిల్వపై రైతులు పెద్దగా ఆసక్తి కనబరిచేవారు కాదు. తుంగభద్ర ఆయకట్టులో సాగు చేసిన వరికోతలు జరిగేటప్పుడు ఎక్కడబడితే అక్కడ కొందరు వృథాగా వదిలివేసేశారు. మరికొందరు తక్కువ ధరకు అమ్ముకునే వారు. అయితే ప్రస్తుతం పశుగ్రాసం కొరత ఏర్పడుతుందన్న విషయం రైతులు గ్రహించి ముందు చూపుతో పశుగ్రాసం కొనుగోలుపై దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో విస్తారంగా పాడిపరిశ్రమ ఉన్న తరుణంలో వాటికి పశుగ్రాసం అవసరం ఉంది. దీంతో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతన్నలు పశుగ్రాసం కొనుగోలు చేసేందుకు మరింత శ్రద్ధ కనబరుస్తున్నారు.

టన్ను పొట్టు ధర రూ.10 వేలు

వరిగడ్డి, జొన్న, మొక్కజొన్న, ముఖ్యంగా వేరుశనగ పొట్టుకు మరింత డిమాండ్ ఏర్పడింది. ఒక లోడ్ వేరుశనగ పొట్టు ధర టన్ను రూపంలో ఒక టన్నుకు రూ.10 వేలు పలుకుతోంది. జిల్లాలో విస్తారంగా పశుగ్రాసం ఉండటంతో ఇతర జిల్లాలతో పాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా జిల్లాలో పశుగ్రాసంపై దృష్టి సారించారు. అనంతపురం జిల్లా నుంచి వేరుశనగ పొట్టును రైతులు కొనుగోలు చేస్తున్నారు. వేరుశనగ పొట్టు ధర పొరుగు జిల్లాలో కొంత తక్కువ పలుకుతుండటంతో అక్కడ కొనుగోలు చేసి ట్రాక్టర్లలో తరలించుకుంటున్నారు. కరువు ఛాయలు ఏర్పడే అవకాశం ఉందని గ్రహించిన రైతులు పశుగ్రాసం కోసం పొలాల బాట పడుతున్నారు.

జటిలమవుతున్న సమస్య

వర్షాలకు నానకుండా జాగ్రత్తగా భద్రపరుచుకున్నా పశుగ్రాసం ధర అమాంతంగా పెరగడంతో కొందరు రైతులకు మేలు జరుగుతుండగా, పశుగ్రాసం కొనుగోలు చేసే రైతులకు కన్నీరు తెప్పిస్తోంది. తుంగభద్ర ఆయకట్టులో ఖరీఫ్‌లో సాగు చేసినా వరి పంట చేతికందే వరకు జిల్లాలో పశుగ్రాసం సమస్య మరింత జటిలంగా మారుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్యాంలో కూడా రోజురోజుకు నీటిమట్టం తగ్గిపోవడం, ఇన్‌ఫ్లో కూడా పతనమవడంతో ఆయకట్టులో సాగు చేసిన పంటలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు భయాందోళన చెందుతున్నారు. ఈనేపథ్యంలో అందుబాటులో ఉన్న పశుగ్రాసం కొనుగోలు చేసి తమ వద్ద ఉంచుకుంటే పశువులకు, పాడిపశువులకు మేత(ఆహారం) అందించేందుకు ఇబ్బందులు ఉండవనే ఉద్దేశ్యంతో అప్పులు చేసైనా పశుగ్రాసం కొనుగోలు చేయడంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి సన్మానం



హైకోర్టు న్యాయమూర్తి ప్రసన్న వరలేని సన్మానిస్తున్న న్యాయవాదులు

బళ్లారిటౌన్: కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రసన్న బి.వరలేను జిల్లా న్యాయవాదుల సంఘం శనివారం ఘనంగా సత్కరించింది. తాళూరు రోడ్డులోని నూతన కోర్టు సముదాయం, న్యాయవాదుల సంఘం కార్యాలయాలను పరిశీలించేందుకు వచ్చిన ఆయనను జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కే.ఎర్రెగౌడ ఆధ్వర్యంలో సంఘం పదాధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పాలన న్యాయమూర్తి అశోక్ కిణిగి, సంఘం నేతలు నాగరాజ్ నాయక్, రవీంద్రనాథ్, త్రివేణి పత్తార్, వీరేష్ పాల్గొన్నారు.

గూడ్స్ వాహనం చోరీ



గూడ్స్ వాహనాన్ని దొంగలు చోరీ చేసి తీసుకెళ్తున్న దృశ్యం

దొడ్డబళ్లాపురం: గూడ్స్ వాహనం చోరీకి గురైన సంఘటన దొడ్డబళ్లాపురం పట్టణ పరిధిలోని డీక్రాస్ రైల్వే అండర్‌పాస్ వద్ద చోటుచేసుకుంది. డీక్రాస్ సమీపంలో నిసార్ అహ్మద్ అనే వ్యక్తి గుజరీ దుకాణం నడుపుకుంటున్నాడు. భార్య చేత స్త్రీశక్తి మహిళా సంఘంలో రూ. 2లక్షల రుణం తీసుకుని ఈఎంఐలో రూ.9 లక్షలు పెట్టి అశోక్ లేల్యాండ్ దోస్త్‌మోడల్ గూడ్స్ వాహనాన్ని కొనుగోలు చేశాడు. గత నెల 24న దుకాణం ముందు నిలిపి ఉంచగా చోరీకి గురైంది. ఈ దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

అధికారులు మాట వినడం లేదు

- సీఎంకు లేఖ రాసిన రాయరెడ్డి

శివాజీనగర: మంత్రులు తమ మాటలను పెడచెవిన పెడుతున్నారని ఇటీవల ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేయగా సీఎం స్పందించి మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించిన విషయం తెలిసిందే. అయితే అధికారులు కూడా తమను ఖాతరు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి బసవరాజ రాయరెడ్డి సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాశారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు సమస్యలు చెప్పుకుంటే అది అసంతృప్తి కిందకు రాదన్నారు. తమ పార్టీలో క్రమశిక్షణ ఉందన్నారు.

నందీహిల్స్‌లో చౌకధరలతో క్యాంటీన్

- రూ.20కే అన్నం, సాంబారు
- హర్షం వ్యక్తం చేస్తున్న పర్యాటకులు



చిక్కబళ్లాపురం: నందీహిల్స్‌లో చౌకధరలతో ఇందిరా క్యాంటీన్ తరహాలో హోటల్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఉపశమనం కల్పించారు. కొండపైకి రోజూ వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. అయితే అక్కడి హోటల్స్ నిర్వాహకులు తిండి పదార్థాలకు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ఇటీవల పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ నందీహిల్స్‌ను సందర్శించిన సమయంలో హోటల్స్‌లో ధరలను చూసి అవాక్కయ్యారు. భోజనం, టిఫిన్లు తక్కువ ధరతో అందించేలా చూడాలని కేఎస్‌టీడీసీ ఎండీ జగదీష్‌ను ఆదేశించారు. దీంతో ఇందిరా క్యాంటీన్ తరహాలో మయూర హోటల్ ఏర్పాటు చేసి తక్కువ ధరలతో ఆహార పదార్థాలు అందిస్తున్నారు. అన్నం, సాంబారు రూ.20, పెరుగన్నం రూ.15, కేసరిబాత్ రూ.20, ఉప్పిట్టు రూ.20, రైస్‌బాత్ రూ.20, టీ, కాఫీ రూ.10తో అందజేస్తున్నారు.

ఆక్రమణల తొలగింపునకు నోటీసులు

మైసూరు: అజ్మేరా గ్రూప్ వంచనకు సంబంధించి దేవనూరు గ్రామంలో స్వాధీనం చేసుకున్న స్థలంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను ఖాళీ చేయాలని శనివారం నోటీసులు జారీ చేశారు. దేవనూరు గ్రామం సర్వే నంబర్ 194లో సుమారు 15కు పైగా ఇళ్లను నిర్మించారు. అక్రమ ఇళ్ల నిర్మాణం చేసిన యజమానులకు నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఈ నోటీసులు జారీ చేశారు.

మహదేశ్వరునికి భారీగా రాబడి

మైసూరు: కర్ణాటక రాష్ట్ర శ్రీమంత దేవాలయాల్లో ఒకటైన చామరాజనగర జిల్లా హనూరు తాలూకా మలే మహదేశ్వర బెట్టలో కానుకల లెక్కింపు జరిగింది. ప్రాధికార కార్యదర్శి సరస్వతి నేతృత్వంలో ఆలయ సిబ్బంది, ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది మధ్య హుండీల్లోని కానుకలను లెక్కించారు. మొత్తం రూ.2.38 కోట్ల నగదు, 3 కేజీల వెండి, 63 గ్రాముల బంగారం లెక్కతేలింది.

కరువులోనూ ఆదుకున్న ఆల్మట్టి

- అప్పర్ కృష్ణా మూడో దశకు సర్కార్ సిద్ధం: సీఎం



ఆల్మట్టి డ్యాంకు వాయినం సమర్పిస్తున్న సీఎం సిద్ధరామయ్య, డీకేశి తదితరులు

సాక్షి,బళ్లారి: రాష్ట్రంలో కరువు ఛాయలు ఏర్పడుతున్నా ఆల్మట్టి డ్యాం నిండటం మనందరి అదృష్టమని సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఆయన శనివారం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పలువురు మంత్రులతో కలిసి ఆల్మట్టికి ప్రత్యేక పూజలు చేసి వాయనం సమర్పించిన అనంతరం మాట్లాడారు. అప్పర్ కృష్ణా మూడో దశ పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి ఆమోదం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. పథకానికి లక్ష కోట్ల నిధులు వెచ్చించాల్సినందున జాతీయ పథకంగా గుర్తిస్తే సాధ్యం అవుతుందన్నారు. అఖిల పక్ష బృందంతో వెళ్లి రాష్ట్రంలో నీటి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కావేరి జలాలకు సంబంధించి రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యం అన్నారు. కావేరి నీటి సమస్య పరిష్కారానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి వద్దకు వెళ్లేందుకు సమయం కోరామని, వారు అనుమతి ఇస్తే వెళ్లి చర్చిస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ వర్షాలు తక్కువగా కురిసినా ఆల్మట్టి నిండటం ఈ ప్రాంత రైతులు చేసుకున్న పుణ్యమన్నారు. ఈసందర్భంగా మంత్రులు ఎం.బీ పాటిల్, శివానంద పాటిల్, కృష్ణబైరేగౌడ, తిమ్మాపూర్, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

దేవెగౌడ కుటుంబం టెంపుల్ రన్

యశవంతపుర: జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ కుటుంబాన్ని సమస్యలు చుట్టుముట్టడంతో టెంపుల్ రన్ చేపట్టారు. మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి జ్వరంతో ఆస్పత్రిలో చేరగా, మనవడు, హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పదవిని హైకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో హొళె నరసీపుర తాలూకా మావినకెరె రంగనాథస్వామి దేవస్థానంలో శనివారం దేవెగౌడ భార్య చెన్నమ్మ, పెద్ద కొడుకు రేవణ్ణ దంపతులు, ఎమ్మెల్సీ సూరజ్ పూజలు చేశారు. పదవి రద్దుపై ప్రజ్వల్ బెంగళూరులో న్యాయవాదులతో చర్చలు జరిపారు.

మంత్రాలయం-మచిలీపట్నం రైలుకు పచ్చజెండా



రైలును స్వాగతిస్తున్న బాబూరావ్ తదితరులు

రాయచూరు రూరల్: ఆంధ్రప్రదేశ్‌లోని మంత్రాలయం నుంచి కర్ణాటకలోని రాయచూరు మీదుగా మచిలీపట్నం వెళ్లే(07067–07068)కు రైలు సర్వీసు ప్రారంభమైంది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రాయచూరు రైల్వే స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే బోర్డు మాజీ సలహాదారుడు బాబూరావ్ రైలుకు పచ్చజెండాతో స్వాగతం పలికారు. ఈ రైలు మంత్రాలయం, రాయచూరు, గద్వాల, కర్నూలు, డోన్, నంద్యాల, కంభం, వినుకొండ, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, గుడివాడ మీదుగా మచిలీపట్నం వెళుతుంది. ఈ రైలు వల్ల మాన్వి, సింధనూరు, గంగావతి, షాపుర, యాదగిరి ప్రాంతాల్లోని ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయాణానికి అనుకూలంగా ఉంటుంది. ఈ సందర్భంగా రైల్వే సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ డాక్టర్ శరవణ్, అశోక్ కుమార్ జైన్, ప్రసాద్, ఆనంద్‌రావ్, రమేష్, శేషు, రాము, సూర్యదేవర నాగేశ్వరరావు తదితరులున్నారు.

ఇక ఆర్టీసీ బస్సుల్లోనూ నగదు రహిత ప్రయాణం

హుబ్లీ: ఆర్టీసీ బస్సుల్లోనూ నగదురహిత ప్రయాణ సౌకర్యం ప్రారంభమైంది. వాయువ్య కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో యూపీఐ ద్వారా డబ్బు చెల్లించి టికెట్ తీసుకొనే ప్రక్రియ శుక్రవారం నుంచి మొదలైంది. ప్రయోగాత్మక దశలో సంస్థ హుబ్లీ గ్రామీణ విభాగం నుంచి దూర ప్రాంతాలకు ప్రయాణించే బస్సుల్లో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. దీని విజయవంతాన్ని బట్టి దశలవారీగా విస్తరిస్తామని సంస్థ ఐటీ విభాగం చీఫ్ పీఆర్ఓ హెచ్.రామన్నగౌడర్ తెలిపారు. నగరంలో నగదు రహిత టికెట్ వ్యవస్థను ప్రారంభించిన సందర్భంగా ముఖ్య ట్రాఫిక్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ ఇటీవల అన్ని రంగాల్లో నగదు రహిత లావాదేవీలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో కూడా యూపీఐ ద్వారా డబ్బు చెల్లించి టికెట్ పొందే సౌకర్యం కల్పించామన్నారు. దీంతో చిల్లర సమస్య తీరడమే గాక సమయం ఆదా అవుతుందన్నారు. అలాగే ప్రయాణ సమయంలో పెద్ద మొత్తంలో నగదు వెంట తీసుకువెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. దీని వల్ల ప్రయాణికులకు, కండెక్టర్లకు కూడా ఎంతో అనుకూలం అన్నారు. ప్రధాన కార్మిక సంక్షేమ అధికారి శశిధర్ కుంబార్, హుబ్లీ రూరల్ డివిజన్ డీసీటీఎల్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

బనశంకరి: సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. ప్రాథమిక పాఠశాలల నుంచి 20 ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల నుంచి 11 మందిని ఎంపిక చేశారు. 5న వారికి బెంగళూరులో నగదు పురస్కారాలను అందజేస్తారు.

శ్రావణ శనివార ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

కోలారు: శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని నగరంలోని పేటె వేంకటరమణస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, తోమాల సేవ, సుప్రభాత సేవ, వేదమంత్ర పారాయణం తదితర పూజలను చేశారు. ఉదయం 6 గంటల నుంచే భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు. స్వామి వారిని ప్రత్యేక పూజలతో అలంకరించారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

కోలారు వార్తలు...

ప్రజాభివృద్ధికి ఎల్ఐసీ దోహదం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

శ్రీనివాసపురం: ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చడంలో భారతీయ జీవిత బీమా సంస్థ ఉత్తమ పాత్రను పోషిస్తోందని ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ హెచ్‌వీ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 67వ ఎల్ఐసీ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఎల్ఐసీలో లావాదేవీలు పారదర్శకంగా ఉంటాయన్నారు. అందువల్లనే ప్రజలు ఎల్ఐసీలో డబ్బులు పొదుపు చేస్తున్నారని తెలిపారు. ఎల్ఐసీ ప్రతినిధులు సంస్థ వివిధ పథకాలను ప్రజలకు పరిచయం చేయాలన్నారు. డిప్యూటీ మేనేజర్ రవిశంకర్, ఎల్ఐసీ అభివృద్ధి అధికారి బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు



ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

మాలూరు: పురాణప్రసిద్ధ తాలూకాలోని చిక్క తిరుపతి ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. తెల్లవారు జాము నుంచే స్వామి దర్శనం కోసం భక్తులు క్యూలో నిలబడాడరు. ఉదయం 6 గంటలకు ప్రధాన అర్చకులు రవి, గోపాలకృష్ణ భారద్వాజ్ నేతృత్వంలో స్వామి వారికి పూజలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం 8 గంటల వరకు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని భక్తులు సందర్శించారు. స్వామి వారిని ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. పలువురు ప్రముఖులు ఆలయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో రాఘవేంద్రుల ఉత్తరారాధన



ప్రత్యేక అలంకరణలో రాయర బృందావనం

శ్రీనివాసపురం: రాఘవేంద్రస్వామి ఆరాధనా మహోత్సవంలో భాగంగా శనివారం రాయర ఉత్తరారాధన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్తరారాధన సందర్భంగా బృందావనానికి ప్రత్యేక పూజలను చేశారు. ఉదయం బృందావనానికి అభిషేకం, వేదఘోషల మధ్య ప్రత్యేక పూజలను నెరవేర్చారు. మధ్యాహ్నం రథోత్సవం జరిగింది. అపార సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు అన్న సంతర్పణ జరిగింది. సాయంత్రం ప్రాకారోత్సవం, భజన కార్యక్రమాన్ని జరిపారు. ఆరాధన మహోత్సవాల్లో రాయర మఠం అధ్యక్షుడు వెంకోబరావ్, శ్రీనాథ్, గురురాజారావ్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ సౌకర్యం ప్రారంభం



లిఫ్ట్ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ అక్రంపాషా

కోలారు: కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్ సౌకర్యాన్ని శనివారం జిల్లాధికారి అక్రంపాషా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని పైఅంతస్తులకు వచ్చివెళ్లడానికి వృద్ధులు, మహిళలు పడుతున్న కష్టాన్ని గుర్తించి ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యాలయంలో ఈ సౌకర్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేస్తుందన్నారు. దీనిని వృద్ధులు, ఆసక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నారాయణ గురు అందరివాడు

కోలారు: బ్రహ్మశ్రీ నారాయణ గురు అన్ని సముదాయాల వారు ఆరాధించదగిన వ్యక్తి అని ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ తెలిపారు. శనివారం నగరంలోని టి.చెన్నయ్య రంగమందిరంలో నిర్వహించిన బ్రహ్మశ్రీ నారాయణ గురు 169వ జయంతిలో పాల్గొని ఆయన మాట్లాడారు. నారాయణ గురు ఒకే జాతి, ఒకే మతం, ఒక్కరే దేవుడు అని చాటిచెప్పారన్నారు. ఆయన చూపించిన మార్గంలో ప్రతిఒక్కరు సాగాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ ఇంచర గోవిందరాజులు మాట్లాడుతూ కేరళ బసవణ్ణగా ప్రఖ్యాతి గాంచిన నారాయణ గురు తమ జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసిన మహనీయుడన్నారు. ఇదే సమయంలో నారాయణ గురు సంక్షిప్త చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం ఎల్ అనిల్‌కుమార్, తహసీల్దార్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కఠోర సాధన అవసరం



మాట్లాడుతున్న నోడల్ అధికారి నాగేంద్ర ప్రసాద్

కోలారు: పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కఠోర సాధన చేసి పరీక్షలకు అన్ని విధాలుగా సంసిద్ధులు కావాలని నివృత్త జిల్లా పరీక్ష నోడల్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని అమరజ్యోతి పాఠశాలలో పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు మార్గదర్శనంలో పాల్గొని మాట్లాడారు. ప్రశ్నాపత్రికలు ప్రతియేటా సులభంగా ఉండవు. ఒక్కోసారి కఠిన ప్రశ్నపత్రాలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. ఇందుకు విద్యార్థులు మానసికంగా సిద్ధం కావాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను ఏరోజుకారోజు చదవాలన్నారు. చదివిన విషయాలను మనసులో పెట్టుకోవాలన్నారు. పరీక్షల్లో 100 శాతం మార్కుల సాధనకు పాఠ్యపుస్తకాలను చదవడం తప్పనిసరి అన్నారు. విద్యార్థులు రాతను అభివృద్ధి చేసుకోవాలన్నారు. సుందరమైన దస్తూరికి కూడా మార్కులు ఉంటాయన్నారు. పాఠశాల కార్యదర్శి అశోక్, ప్రిన్సిపాల్ చెంగారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

పదేళ్ల తర్వాత పట్టుబడిన కిలేడీలు



నిందితులు రత్నపెరుమాళ్, కృష్ణవేణి

బనశంకరి: బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన కిలేడీలు పదేళ్ల తర్వాత పట్టుబడ్డారు. తమిళనాడుకు చెందిన రత్నపెరుమాళ్, కృష్ణవేణి అనే ఇద్దరని బనశంకరి పోలీసులు అరెస్ట్ చేశారు. సదరు మహిళలు బంగారం దుకాణంలోకి వెళ్లేవారు. యజమాని దృష్టి మళ్లించి నకిలీ బంగారు ఆభరణాలు పెట్టి అసలైన బంగారు నగలతో ఉడాయించేవారు. బెంగళూరు నగరంలో పలుచోట్ల బంగారు దుకాణాల్లో చోరీలకు తెగబడ్డారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ ఇద్దరు కిలేడీలు చోరీలకు పాల్పడుతూ పోలీసులనుంచి తప్పించుకొని తిరుగుతున్నారు. బంగారు నగల దుకాణాల్లోని సీసీకెమెరా ఫుటేజీల్లోని ఆనవాళ్ల ఆధారంగా నిందితులు తమిళనాడుకు చెందినవారని గుర్తించారు. ఒక బృందం తమిళనాడుకు వెళ్లి గాలింపు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసింది.

పాము కాటుతో మహిళ మృతి

మైసూరు: పాము కాటుకు మహిళ మృతి చెందిన ఘటన జిల్లాలోని హెచ్‌డీ కోటి తాలూకా గెండత్తూరు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన వెంకటేగౌడ తన పొలంలో అల్లం సాగు చేశాడు. వ్యవసాయ కూలీల కోసం అయన భార్య భాగ్య (28) రేకుల షెడ్‌లో వంట చేస్తుండగా అక్కడున్న పాము కాటు వేసింది. తక్షణమే ఎన్.బేగూరు పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. అంతరసంతె పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పంటనష్ట పరిహారం చెల్లించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చింతామణి: వివిధ డిమాండ్ల సాధన కోసం రైతు సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. రైతు నాయకుడు రంగనరసింహయ్య మాట్లాడుతూ తాలూకాలో వర్షాభావం ఏర్పడి పంటలు ఎండిపోయాయన్నారు. రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రసాయన ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సుదర్శన్‌కు వినతి పత్రం అందించారు.

రైతుపై ఏనుగు దాడి

మైసూరు: ఏనుగు దాడిలో రైతు గాయపడిన ఘటన సరగూరు తాలూకా కుందూరు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు సిద్ధరాజయ్య గ్రామ శివార్లలోని తన పొలానికి వెళ్లిన సమయంలో ఏనుగు దాడి చేసి గాయపరిచింది. సమీపంలోని రైతులు కేకలు వేయడంతో ఏనుగు వెళ్లిపోయింది. అనంతరం సిద్ధరాజయ్యను ఆస్పత్రికి తరలించారు.

ముగిసిన వాసవీమాత ఆలయ సువర్ణ మహోత్సవాలు



కళాకారిణి సనాను సన్మానిస్తున్న దృశ్యం

గౌరిబిదనూరు: పట్టణంలోని వాసవీ మాత ఆలయ సువర్ణ మహోత్సవాలు శుక్రవారం రాత్రికి ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథశాస్త్రి ఆధ్వర్యంలో గిరిజా శంకర కల్యాణం, కుంభాభిషేకం, గణపతి హోమం, పంచగవ్య, వాస్తుమండల ఆరాధన, వాస్తు హోమం తదితర ధార్మిక కార్యక్రమాలు జరిగాయి. దిక్సూచి నాట్యాలయ విద్యార్థిని సనా భరత నాట్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టస్వామిగౌడ, మాజీ ఎమ్మెల్యే శివశంకరరెడ్డి, తుమకూరు రామకృష్ణ మఠం వీరేశానంద స్వామి, ఆర్యవైశ్య సంఘం నేతలు నంజుండరామశెట్టి, రవిశంకర్, గోవింద రాజులు, ఆలంపల్లి రాజణ్ణ, ఇస్తూరి సంపంగి రామ్, ఇస్తూరి సతీశ్, నగరసభ సభ్యుడు అమర నాథ్, బిఆర్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

గోదాములో అగ్ని ప్రమాదం




మంటలు ఎగసిపడుతున్న దృశ్యం

దొడ్డబళ్లాపురం: పట్టణ పరిధిలోని కుంబారపేటలో జయరామ్ అనే వ్యక్తికి చెందిన గోదాములో శనివారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. గోదాములో ఉన్న ద్విచక్ర వాహనాలు, పాత వస్తువులు కాలిబూడిదయ్యాయి. అగ్నిమాపకదళ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. కేసు దర్యాప్తులో ఉంది.

మినీ ఊటీ అంచెట్టి



అటవీ ప్రాంతంలో ప్రవహిస్తున్న కావేరినది



కొండకోనల్లో గ్రామాలు

- బెంగళూరుకు దగ్గర్లో హిల్ స్టేషన్
- పచ్చని పర్వతాలు, లోయలతో ఆహ్లాదం

హోసూరు: దట్టమైన అడవులు, నెమళ్ల నాట్యాలు, జింకల పరుగులు, పచ్చని పర్వతాలతో ప్రకృతి సౌందర్యం విరాజిల్లుతూ పర్యాటకులను ఆకర్షిస్తున్న అంచెట్టి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సామాజిక సేవాకర్తలు కోరుతున్నారు. డెంకణీకోట ఉమ్మడి తాలూకా నుంచి విడిపోయిన అంచెట్టి హొగేనక్కల్‌కు సమీపంలో ఉంటుంది. అంచెట్టి నుంచి హొగేనక్కల్‌కు 38 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంది. ఈ ప్రాంతానికి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు, తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున పర్యాటకులు వచ్చి వెళ్తుంటారు. ఐటీ సిటీకి అంచెట్టి 87 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. క్రిష్ణగిరి జిల్లాలో చిట్టచివరి తాలూకాగా, కర్ణాటక సరిహద్దులో విస్తరించిన ఈ తాలూకాలో దట్టమైన అడవుల మధ్య చిన్నచిన్న గ్రామాలు, ప్రకృతి సౌందర్యాలతో దర్శనమిస్తూ పర్యాటకులను ఆకర్షింపజేస్తుంది. నెమళ్లు, వైవిధ్యమైన పక్షులు, ఏనుగులు, జింకలు ఇంకా అనేక జంతువులకు ఈ అడవులు ఆవాసంగా ఉన్నాయి. అలాగే అనేక ఔషధ, వృక్ష జాతులను చూడవచ్చు.

పురాతన ఆలయాలకు నిలయం

తమిళనాడు సరిహద్దు బిలిగుండ్లు నుంచి హొగేనకల్ మీదుగా ప్రవహించే కావేరి నది పరివాహక ప్రాంతాల్లో ప్రసిద్ధి పొందిన ఆలయాలున్నాయి, తమిళనాడు సరిహద్దు ప్రారంభంలోనే దెబ్బగుళి బసవేశ్వరస్వామి, ఉరిగం సమీపంలో నూరొందు స్వామి బెట్ట, మంచిబెట్టలో ప్రసిద్ధి పొందిన పురాతనమైన గ్రామదేవత మారియమ్మ ఆలయాలున్నాయి. నూరొందుస్వామి బెట్ట ఆలయంలో నేటికీ కొబ్బరి నీటితోనే దీపాలు వెలగడం భక్తులను సంభ్రమానికి గురిచేస్తుంది.

ఊటీ, కొడైకెనాల్ మాదిరిగా..

ఇక్కడి పచ్చని పర్వతాలు, చల్లని వాతావరణం ఊటీ, కొడైకెనాల్‌తో పోటీపడేలా ఉంటాయి. అంత దూరం వెళ్లలేనివారు అంచెట్టికి కార్లు, బైక్‌లలో వచ్చి వెళ్తుంటారు. ఈ ప్రకృతి ఒడిలో ఒక్కరోజు గడిపినా అలసట మాయమై కొత్త ఉత్సాహం వస్తుంది. అందుకే బెంగళూరు, ఇతర నగరాల నుంచి వారాంతాల్లో యువత, ఐటీ బీటీ ఉద్యోగులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడి టూరిజం రిసార్టులు, హోటళ్లు, రహదారులు, పర్యాటక వసతులను మరింత అభివృద్ధి చేస్తే స్థానికులకు కూడా ఉపాధి లభిస్తుందని డిమాండ్లు ఉన్నాయి.





అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న నెమళ్లు, ఏనుగులు



కొబ్బరినీటితో వెలుగుతున్న దీపం

కోట్లాది మంది జీవనాడి ఎల్‌ఐసీ

గౌరిబిదనూరు: కోట్లాదిమంది ప్రజల జీవన నాడి భారతీయ జీవిత బీమా సంస్థ అని ఆ సంస్థ స్థానిక కార్యాలయ మేనేజర్ కృష్ణ ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కార్యాలయంలో జరిగిన 67వ సప్తాహ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం సీనియర్ వినియోగదారుడు గంగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇది అతి పెద్ద బీమా సంస్థ అని అన్నారు. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు.

స్పా పేరిట పడుపువృత్తి

మైసూరు: అగ్రహారలో స్పా, బ్యూటీ కేర్ పేరిట వ్యభిచారం నిర్వహిస్తుండగా పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. ఐదుగురు మహిళలను రక్షించారు. రాహుల్ రాజే అరస్, స్వామి, దీపు, విజయ్, మరో రాహుల్ అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. మిగిలిన కొందరు పరారీ అయ్యారు. మైసూరు అగ్రహార చుట్టుపక్కల స్పా, బ్యూటీ కేర్ పేరిట వ్యభిచార దందాను నిర్వహిస్తున్నారని తెలిసి కేఆర్ పోలీసులు క్లాసిక్ బ్యూటీ కేర్, ధన్య సెలూన్ అండ్ స్పా సెంటర్‌పై దాడి చేశారు. కొడగు, మైసూరు ప్రాంతాలకు చెందిన ఐదుగురు మహిళలను రక్షించి పునరావాస కేంద్రానికి తరలించారు.

భార్యపై హత్యాయత్నం

భార్యని అనుమానించి ఆమెపై కత్తితో హత్యాయత్నం చేశాడో భర్త. ఈ ఘటన హుణసూరు తాలూకా యశోదపుర గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన సుశీలమ్మ గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. భర్త వెంకటేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సుశీలమ్మ కుమారుడు మల్లేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఆరోగ్యమాతా.. ఆలకించు మా మొర



ప్రత్యేక అలంకరణలో మేరీ మాత

- శివాజీనగర సెయింట్ బసిలికాలో ఉత్సవాలు
- తరలివస్తున్న భక్తులు



ప్రార్థనల్లో అధిక సంఖ్యలో భక్తులు



ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మత గురువులు

శివాజీనగర: ఉద్యాననగరంలోని సెయింట్ బసిలికా మేరీ మాత చర్చి ప్రాంగణంలో ఆరోగ్యమాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. దీనులను కరుణించి శాంతి సమాధానాల నొసగే మేరీమాతను ఆరోగ్యమాతగా భక్తులు తరించి కొలుస్తున్నారు. ఏటా ఆగస్టు 29వ తేదీ నుంచి సెప్టెంబర్ 8 వరకు ఆరోగ్య మాత ఉత్సవాలు ఘనంగా జరపడం తెలిసిందే. 29వ తేదీన సాయంత్రం ఆరోగ్యమాత జెండావిష్కరణ చేసిన మత గురువులు ప్రార్థనలు జరిపి ఉత్సవాలను ప్రారంభించారు. మరుసటి రోజు నుంచి ఉదయాన్నే 5.30 గంటల నుంచి ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఇదే రీతిగా నిత్యం ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు తమిళ, కన్నడ, ఇంగ్లిష్, మలయాళం, కొంకణి భాషలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఆరోగ్యాన్ని, శాంతి సమాధానం, సమృద్ధికర జీవితాన్ని అనుగ్రహించమంటూ ఆరోగ్యమాతకు ప్రార్థనలు చేశారు. కొవ్వొత్తులను చేతపట్టుకొని మోకాళ్లతో మాత సన్నిధికి చేరుకొని మొక్కులు చెల్లించుకొన్నారు.

బీరుబాటిళ్ల ధ్వంసం



బీరు బాటిళ్లు ధ్వంసం చేస్తున్న అబ్కారీ పోలీసులు

దొడ్డబళ్లాపురం: ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన అంశాలు ఉన్న బీరుబాటిళ్లను దొడ్డబళ్లాపురం అబ్కారీ పోలీసులు ధ్వంసం చేశారు. మైసూరు జిల్లా నంజనగూడు తాలూకాలో యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ కంపెనీ యూనిట్‌లో జులై 15న తయారైన 7ఈ,7సీ బ్యాచ్ కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, అల్ట్రా ల్యాగర్ బీరులో మనిషి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపే సెడిమెంట్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో దొడ్డబళ్లాపురం తాలూకాకు సరఫరా అయిన రూ.33 లక్షల విలువైన 1272 కేసుల బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు.

వైద్య కళాశాల భవనాల పరిశీలన



వైద్యులతో మంత్రులు శరణుప్రకాశ్, ఎంసీ సుధాకర్

చిక్కబళ్లాపురం: జిల్లా కేంద్రం సమీపంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనాలను వైద్యకీయ శిక్షణ శాఖ మంత్రి శరణు ప్రకాష్ పాటిల్, ఉన్నత శిక్షణ శాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ శనివారం పరిశీలించారు. మంత్రి శరణప్రకాశ పాటిల్ మాట్లాడుతూ భవన పనులు పూర్తయ్యాయన్నారు. ఈనెలలోనే కొత్త భవనంలోకి కళాశాలను తరలిస్తామన్నారు.

రైతులకు అన్యాయం జరగదు

కావేరి నది జలాల విషయంలో రాష్ట్ర రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని మంత్రి శరణు ప్రకాష్ తెలిపారు. అయితే సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈనెల 4న మంత్రి మండలి సమావేశం ఉందని, కరువు మండలాలపై ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ ఇతరులు పాల్గొన్నారు. అంతకుముందు మంత్రులు జిల్లా కేంద్రంలోని సర్ ఎం.విశ్వేశ్వరయ్య సమాధిని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ముద్దేనహళ్లి వీటీయు కేంద్రాన్ని సందర్శించారు.

మోపెడ్‌ను ఢీకొన్న ప్రైవేటు బస్సు

- చెల్లెలి మృతి, అన్నకు తీవ్ర గాయాలు



మృతురాలు మమత



గాయపడ్డ మనోహర్

చింతామణి: రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఐమరెడ్డిపల్లి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసపురం తాలూకా గొనపల్లి గ్రామానికి చెందిన మమత(30) అనే మహిళ మృతి చెందిగా ఆమె అన్న మనోహర్ గాయపడ్డాడు. వీరిద్దరూ మదనపల్లి రోడ్డు మరినాయకనహళ్లి క్రాస్ వద్ద ఉన్నర శనేశ్వర ఆలయానికి వెళ్లారు. పూజల అనంతరం పక్కనే ఉన్న హెబ్బరి గ్రామంలో బంధువుల ఇంటికి బయల్దేరారు. ఐమరెడ్డిపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న మోపెడ్‌ను మదనపల్లి నుంచి వవస్తున్న బస్సు ఢీకొంది. ప్రమాదంలో అన్నాచెల్లెలు తీవ్రంగా గాయపడగా చింతామణి ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మమత అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మనోహర్‌ను కోలారు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పోలీసు జాగిలం మృతి



గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

యశవంతపుర: దావణగెరె జిల్లా పరిధిలో అనేక కేసులను చేధించడంలో కీలకపాత్ర పోషించిన సౌమ్య అనే జాగిలం శుక్రవారం రాత్రి మృతి చెందింది. పేలుడు పదార్థాలను గుర్తించి నేరస్తులను పట్టించడంలో జాగిలం సౌమ్య అసాధారణమైన ప్రతిభ చూపింది. దోపిడీదారులు, దొంగలు, హత్య కేసు నేరస్తులను పట్టించి నేరస్తుల పాలిట సింహస్వప్నంగా ఉండేది. జాగిలానికి శనివారం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

పిల్లలే వ్యాపారులు



ఆకుకూరలు విక్రయిస్తున్న బాలుడు

మైసూరు: పిల్లలు వ్యాపారులుగా మారి సరుకులు విక్రయించి ఆకట్టుకున్నారు. వ్యాపార విషయాలపై అవగాహన కల్పించేందుకు నగరంలోని శ్రీ స్వామినారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో ఘన శ్యామ్ వేగాన్ డే పేరిట శనివారం పిల్లల సంత ఏర్పాటు చేశారు. ఒకటో తరగతి నుంచి నాల్గో తరగతి విద్యార్థులు ఈ సంతలో ఉత్సాహంగా పాల్గొని కూరగాయలు, ఆకుకూరలు విక్రయించారు. ప్రిన్సిపాల్ శ్రీ హర్ష జోషి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హోసూరు వార్తలు..

పథకాలపై సమీక్ష

హోసూరు: జిల్లా కేంద్రం క్రిష్ణగిరి కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శరయు అధ్యక్షతన గ్రామీణాభివృద్ధి పథక పనులపై సంబంధిత శాఖాధికార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్రిష్ణగిరి జిల్లా వ్యాప్తంగా సమితి స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరణ అడిగి తెలుసుకొన్నారు. జరుగుతున్న పనులను వేగవంతం చేసి త్వరగా ముగించాలని, అర్ధాంతరంగా ఆగిపోయిన పనులను పునఃప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వందనా కార్గ్, అధికారులు పశుపతి, బీడీవోలు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ




కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కెలమంగలం: కెలమంగలం సమితి గిరిజన గ్రామాల్లో గత కొద్దిరోజులుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాల్లో ఎంపిక చేసుకొన్న లబ్ధిదారులకు శనివారం కెలమంగలం ప్రభుత్వ ఆస్పత్రిలో కంటి అద్దాలను పంపిణీ చేశారు. కెలమంగలం వైద్యాధికారి రాజేష్‌కుమార్ నేతృత్వంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమాధిపతుల సహకారంతో గిరిజన గ్రామాలైన నెమిలేరి,. జెక్కేరి, రాయకోట, బెట్టముగిళాలం ప్రాంతాల్లో 15కు పైగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తళి ఎమ్మెల్యే రామచంద్రన్, బాలతోటనపల్లికి చెందిన పరిశ్రమాధిపతి రామచంద్రన్‌లు పాల్గొని కంటి అద్దాలను అందజేశారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి

క్రిష్ణగిరి: సూళగిరి బీడీవో కార్యాలయంలో కార్యవర్గ కమిటీ సమావేశం చైర్‌పర్సన్ లావణ్యమధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సూళగిరి సమితిలోని 42 గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, డ్రైనేజీల ఏర్పాటు, తాగునీటి వసతులు, తారు రోడ్ల నిర్మాణం, పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాల భవనాలు, మరుగుదొడ్ల పనుల గురించి చర్చించారు. కాంట్రాక్టర్లు పనులను వేగంగా పూర్తిచేసి ప్రజలకు వినియోగానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు బాబి ఫ్రాన్సిస్, విమల్ రవికుమార్, కార్యవర్గ కమిటీ సభ్యులు నాగేష్, ఇంజనీర్లు సురేష్, సౌందరాజన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశా పాహిమాం



విశేష అలంకరణతో శ్రీ వేంకటేశ్వరస్వామి మూలవిరాట్



భరతనాట్య కళాకారిణులతో కమిటీసభ్యులు

హోసూరు: శ్రావణ మాసం మూడవ శనివారాన్ని పురస్కరించుకొని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. హోసూరు, డెంకణీకోట ప్రాంతంలోని తెలుగు, కన్నడ ప్రజలు శ్రావణ మాసంలో వ్రతాలు పాటించి ఆలయాల్లో విశేష పూజలు చేయడం ఆనవాయితీ. అందులో భాగంగా శనివారం హోసూరు పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, గుడిసెట్లు తిమ్మరాయస్వామి ఆలయంలో, డెంకణీకోట బేడరాయస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగింది. కామనగొడ్డి సమీపంలో ప్రవహిస్తున్న దక్షిణ పెన్నానది ఒడ్డుపై నెలకొన్న దక్షిణ తిరుపతిగా పేరుగాంచిన గోపసంద్రం వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్యాగరాజస్వామి కీర్తనలు, అన్నమాచార్యుల కీర్తనల ఆలాపన, భరతనాట్య ప్రదర్శన భక్తులను ముగ్ధుల్ని చేశాయి. పెద్దఎత్తున భక్తులు చేరుకొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.

నన్నెందుకు ఓడించాలో సీఎం చెప్పాలి

- ఎంపీ ప్రతాప్‌సింహ

మైసూరు: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తనను ఓడించాలని సీఎం సిద్ధరామయ్య ప్రజలకు ఇచ్చిన పిలుపుపై ఎంపీ ప్రతాప్‌సింహ స్పందించారు. తనను ఎందుకు ఓడించాలో పది కారణాలు చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని జలదర్శిని గెస్ట్‌హౌజ్‌లో మీడియాతో మాట్లాడారు. సిద్ధరామయ్య ఎక్కడో నిలబడి తనను ఓడించాలని చెబుతున్నారని, అయితే కువెంపు నగర, సరస్వతీపురం, సిద్ధార్థ లేఔట్‌కు వచ్చి ఈ విధంగా చెప్పాలని సవాలు విసిరారు. హైవే నిర్మించడం, గ్రేటర్ మైసూరు కట్టడం చేపట్టడం, మైసూరు విమానాశ్రయం అభివృద్ధి చేయడం, చాముండిబెట్టను అభివృద్ధి చేసినందుకు ప్రజలు నన్ను ఓడించాలా అని ఎంపీ ప్రశ్నించారు.

కావేరి జలాల కోసం కదం తొక్కిన జేడీఎస్



ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలు

- రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్రోహం
- మాజీ మంత్రి జీటీ దేవెగౌడ

మండ్య: రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడుకు కావేరి జలాలు విడుదల చేసి అన్నదాతలకు ద్రోహం చేసిందని మాజీ మంత్రి జీటీ దేవెగౌడ మండిపడ్డారు. తమిళనాడుకు కావేరి నీటిని విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం జిల్లా కేంద్రంలో జేడీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని సిల్వర్ జూబ్లీ పార్కు నుంచి ప్రారంభమైన ర్యాలీ జిల్లాధికారి కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా జీటీ దేవెగౌడ మాట్లాడుతూ తమిళనాడుకు నీటిని విడుదల చేయకుంటే మిమ్మల్ని జైలుకు పంపిస్తారా.. అయితే మేము కూడా మీతోపాటు జైలుకు వస్తాం..ఐదేళ్ల పాటు మీతోనే ఉంటాం.. తొలుత నీటి విడుదల ఆపండి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతులను కాపాడడం కంటే గ్యారెంటీ పథకాల అమలు ప్రభుత్వానికి ముఖ్యమైందని ఆయన విమర్శించారు. తక్షణం తమిళనాడుకు నీటి విడుదల ఆపేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రులు సీఎస్ పుట్టరాజు, తమ్మణ్ణ ఎమ్మెల్యే హెచ్‌టీ మంజు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర శ్రీకంఠయ్య, వందలాదిగా రైతులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

రేవంత్, ఎమ్మెల్సీ కవిత మధ్య ట్విట్టర్ వార్

సాక్షి, హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మధ్య ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మాటల యుద్ధం నడిచింది. రేవంత్‌రెడ్డి బెంగళూరు వెళ్లి డి.కె.శివకుమార్‌ను కలిసిన ఫొటోను పోస్టు చేస్తూ 'అప్పుడు ఢిల్లీ, ఇప్పుడు ఢిల్లీ. కానీ ఇప్పుడు వయా బెంగళూరు. కాంగ్రెస్ పార్టీ అంటేనే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడం.. ఢిల్లీ గల్లీల్లో మోకరిల్లడం' అని కవిత ట్విట్టర్‌లో జత చేశారు. ఇందుకు స్పందించిన రేవంత్ ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ దండం పెడుతున్న ఫొటోతో రీట్వీట్ చేశారు. 'గల్లీల్లో సవాళ్లు.. ఢిల్లీలో వంగివంగి మోకరిల్లి వేడుకోళ్లు. ఇది కేసీఆర్ మ్యాజిక్కు, జగమెరిగిన నిక్కర్ లిక్కర్ లాజిక్కు' అని పోస్టు చేశారు.

మంత్రి ఈశ్వర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏం చేసిందని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితుల సంక్షేమం అమలైందన్న విషయాన్ని ఈశ్వర్ గుర్తుంచుకోవాలని అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో దళితులకు ఎన్ని ఇళ్లు ఇచ్చారో, గత మూడేళ్లలో ఎంతమందికి దళిత, బీసీ, మైనార్టీబంధు పథకాలు అమలు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టిన ప్రాంతాల్లో తాము ఓట్లు అడుగుతామని, బీఆర్ఎస్‌కు దమ్ముంటే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టిన చోట్ల ఓట్లు అడగాలన్నారు. గత నాలుగేళ్లుగా ఏమీ పట్టించుకోకుండా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. దళితుల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని కేసీఆర్ మాట తప్పారని, వాటిని తాము అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో ఆయన ఉలిక్కిపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని కాకుండా దళితులకు అన్యాయం చేసిన కేసీఆర్‌ను ఈశ్వర్ ప్రశ్నించాలని జీవన్‌రెడ్డి సూచించారు.

కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్



కరీంనగర్: శాసన మండలి మాజీ సభ్యుడు తిరువరంగం సంతోష్‌కుమార్ తన మాతృ పార్టీ కాంగ్రెస్‌లో చేరనున్నారు. శనివారం ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. శాసనమండలి సభ్యుడిగా నాలుగేళ్ల క్రితం అధికార బీఆర్ఎస్‌లో చేరిన సంతోష్‌కుమార్ పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లేదంటూ రాజీనామా చేసిన విషయం విదితమే. వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. సంతోష్ కుమార్ అధికార పార్టీకి రాజీనామా చేయడంతో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ముఖ్యనేతలు ఆయనను తమ పార్టీల్లోకి రావాలని ఆహ్వానించారు. అయితే తన మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులతో చర్చించిన తర్వాత కాంగ్రెస్‌లో చేరనున్నట్టు తెలిపారు.

17 నుంచి బీజేపీ 'సేవాపక్షం'

సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 దాకా 'సేవాపక్షం' పేరిట రాష్ట్ర బీజేపీ వివిధ కార్యక్రమాలు నిర్వహించనుంది. వీటిలో భాగంగా కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 17 నుంచి 24 వరకు 'ఆయుష్మాన్‌భవ' పేరుతో రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 25న దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం జరుపుతారు. 26 నుంచి అక్టోబర్ 1 దాకా 'బూత్ సశక్తికరణ' కార్యక్రమంలో భాగంగా పోలింగ్‌బూత్ స్థాయిలో పార్టీ పటిష్టానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ ఒకటి వరకు 'బస్తీ సంపర్క్' పేరిట రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లోని బస్తీల్లోని ప్రజలను కలుసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పెరిక కులస్తులకు టికెట్లివ్వండి



సాక్షి, హైదరాబాద్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ కులస్తులకు తగిన ప్రాధాన్యమివ్వాలని పెరిక సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు టీపీసీసీ దివ్యాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌లను కలిసి వినతిపత్రాలు అందజేసింది. మిర్యాలగూడ, పరకాల, మంచిర్యాల స్థానాల్లో తమకు పోటీచేసే అవకాశం కల్పించాలని వారు కోరారు.

- వీడిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దీప్తి హత్య కేసు మిస్టరీ
- ప్రియుడితో కలసి చెల్లెలే అక్కను చంపినట్లు నిర్ధారణ
- చందన, ఆమె ప్రియుడు ఉమర్ షేక్ సహా ఐదుగురు నిందితుల అరెస్టు
- నాగ్‌పూర్ వైపు కారులో పరారవుతుండగా అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మతాంతర పెళ్లికి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో ఇంట్లోని సొమ్ముతో పారిపోవాలని ప్లాన్
- అమ్మానాన్న ఊరెళ్లడంతో ప్రియుడిని కోరుట్ల పిలిపించి పథకం అమలు
- దీప్తికి వోడ్కా తాగించి నిద్రలోకి జారుకున్నాక నగదు, బంగారం చోరీ
- మెలకువ వచ్చి సోదరి నిలదీయడంతో నోరు, ముక్కుకు ప్లాస్టర్ చుట్టి హత్య

ప్రియుడితో కలసి అక్కను చంపి..
అతిగా మద్యం తాగి మరణించినట్లు ఏమార్చి..

కోరుట్ల: సంచలనం సృష్టించిన తెలంగాణలోని జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బంక దీప్తి (24) హత్య కేసు మిస్టరీ వీడింది. చెల్లెలు చందన ప్రేమ పెళ్లిని దీప్తి వ్యతిరేకించడంతోనే హత్య జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీప్తి హత్య కేసులో సూత్రధారి చందన(22), ఆమె ప్రియుడు ఉమర్ షేక్ సుల్తాన్ (25), అతడి తల్లి సయ్యద్ ఆలియా (47), చెల్లెలు ఫాతిమా (22), ఉమర్ మిత్రుడు హఫీజ్ (25)ను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్పీ భాస్కర్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

ఇద్దరూ బీటెక్ చదివారు..

కోరుట్లకు చెందిన బంక శ్రీనివాస్‌రెడ్డి–మాధవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు దీప్తి, చందన, కుమారుడు సాయి ఉన్నారు. పాతికేళ్ల క్రితం శ్రీనివాస్‌రెడ్డి ఉపాధి కోసం నెల్లూరు నుంచి కోరుట్లకు వలస వచ్చారు. ఇటుక బట్టీ వ్యాపారం చేస్తున్నారు. దీప్తిని బీటెక్ చదివించగా ఆమె పుణేకు చెందిన ఓ కంపెనీలో వర్క్‌ఫ్రం హోమ్ పద్ధతిన పనిచేస్తోంది. చందన 2019లో హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో చేరి ఇటీవల బీటెక్ పూర్తి చేసింది. తన సీనియర్, హైదరాబాద్‌కు చెందిన ఉమర్ షేక్ సుల్తాన్ ఒక ఏడాది డిటెయిన్ కావడంతో చందనకు క్లాస్‌మేట్ అయ్యాడు. ఈ పరిచయం ఇద్దరి మధ్య ప్రేమకు దారితీసింది. నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగుతోంది. మతాంతర వివాహానికి కుటుంబ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ విషయాన్ని చందన తన ప్రియుడు ఉమర్ షేక్ దృష్టికి తీసుకెళ్లి ఎలాగైనా పెళ్లి చేసుకుందామని చెప్పింది. తన ఇంట్లో ఉన్న డబ్బు, నగలు తెస్తానని, ఆ తర్వాత పెళ్లి చేసుకుందామని చెప్పిన చందన.. తన అమ్మానాన్న ఇంట్లో లేనిసమయంలో కోరుట్లకు రావాలని ప్రియుడికి సూచించింది. ఈ క్రమంలోనే తల్లిదండ్రులు హైదరాబాద్‌లో బంధువుల గృహప్రవేశానికి వెళ్లగా చందన తన ప్లాన్ అమలు చేసింది.

సూత్రధారి చందన..

తల్లిదండ్రులు ఇంట్లో లేకపోవడంతో సోమవారం ఉదయం 11 గంటలకు ఉమర్ షేక్ కారులో కోరుట్లకు చేరుకున్నాడు. సాయంత్రం మద్యం తాగుదామని చందన తన అక్కతో చెప్పింది. ప్రియుడితో వొడ్కా, బ్రీజర్ తెప్పించింది. మద్యం ఇచ్చి వెళ్లిన ఉమర్ షేక్ స్థానికంగానే ఉండిపోయాడు. రాత్రి చందన తన అక్క దీప్తికి వొడ్కా తాగించి, తాను బ్రీజర్ తాగింది. మత్తులో అక్క నిద్రపోయిందని నిర్ధారించుకున్న చందన.. రాత్రి 2 గంటల సమయంలో షేక్ ఉమర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చింది. ఉమర్ షేక్ వచ్చాక నగదు, బంగారం బ్యాగుల్లో సర్దుతున్న క్రమంలో దీప్తికి మెలకువ వచ్చి.. 'ఏం చేస్తున్నారని' చందనను నిలదీసింది. దీంతో చందన, ఆమె ప్రియుడు కలిసి దీప్తిని చున్నీతో కట్టేసి నోరు, ముక్కుకు ప్లాస్టర్ వేసి చంపి సోఫాలో పడేశారు. అనుమానం రాకుండా ఆ తర్వాత తొలగించారు. దీప్తి అతిగా మద్యం తాగి నిద్రలో చనిపోయినట్లు నమ్మించడం కోసం సినీఫక్కీలో సీన్ క్రియేట్ చేశారు.

'జమిలి'తో మరింత జోష్!

అసెంబ్లీతోపాటు లోక్‌సభ ఎన్నికలు ఉండొచ్చనే చర్చతో కమలనాథుల్లో ఉత్సాహం

- రెండు ఎన్నికలు ఒకేసారి జరిగితే బీజేపీకి లాభమని నేతల అంచనాలు
- అసెంబ్లీతోపాటు ఎంపీ అభ్యర్థుల ఎంపికపైనా పార్టీపరంగా మొదలైన కసరత్తు
- 18 నుంచి జరగబోయే పార్లమెంట్ సమావేశాలపై ఉత్కంఠ
- దేశ రాజకీయాలు, ఎన్నికల ఎజెండాపై ప్రభావం పడుతుందనే భావన

సాక్షి, హైదరాబాద్: 'జమిలి'ఎన్నికల అంశం రాష్ట్ర బీజేపీలో మరింత జోష్ నింపుతోంది. అసెంబ్లీతోపాటు లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగితే రాష్ట్రంలో బీజేపీకి లాభమని ఆ పార్టీ నేతలు అంచనాలు వేసుకుంటున్నారు. ఈ నెల 18న మొదలుకాబోయే పార్లమెంటు సమావేశాల్లో జరిగే చర్చలు, ప్రకటించే అంశాలతో దేశంలో రాజకీయాలు, ఎన్నికల ఎజెండా మారిపోతాయని.. పరిస్థితి పూర్తిగా బీజేపీకి అనుకూలంగా మారిపోతుందని అంటున్నారు. కొంతకాలంగా 'వన్ నేషన్– వన్ ఎలక్షన్'అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చిన కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం.. తాజాగా దీనిపై కసరత్తు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అధ్యక్షతన ఓ ఉన్నత స్థాయి కమిటీని కూడా కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ నెల 18 నుంచి జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 'జమిలి'తోపాటు ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్–యూసీసీ), ఇతర ముఖ్యమైన అంశాలకు సంబంధించిన బిల్లులు ప్రవేశపెట్టవచ్చనే ప్రచారం సాగుతోంది. ఇవన్నీ బీజేపీకి రాజకీయంగా అనుకూలత పెంచుతాయని భావిస్తున్నారు.



ఆలస్యంగా జరిగితే ఎంతో మేలు!

నిర్ణీత గడువు కంటే మూడు, నాలుగునెలలు ఆలస్యమవడంతోపాటు లోక్‌సభతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీకి తిరుగు ఉండదని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి అన్ని పరిస్థితులు అనుకూలిస్తాయని అంచనా వేస్తున్నారు. వచ్చే మార్చి లేదా ఏప్రిల్ వరకు ఎన్నికలు ఆగితే.. ఆలోగా పార్టీ రాష్ట్ర అధ్యక్ష మార్పు, ఇతర అంశాలతో పార్టీ కేడర్‌లో ఏర్పడిన సందిగ్ధత తొలగిపోతుందని అంటున్నారు. పార్టీ పూర్తి స్థాయిలో ఎన్నికలకు సన్నద్ధమయ్యేందుకు వీలవుతుందని పేర్కొంటున్నారు.

అభ్యర్థులపై కసరత్తు

రాష్ట్ర అసెంబ్లీతోపాటు లోక్‌సభకు సంబంధించి కూడా బీజేపీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో రాష్ట్ర రాజకీయాలతో సంబంధం లేని గోవా, కర్ణాటక, ఇతర రాష్ట్రాల ముఖ్యనేతలకు రాష్ట్రంలోని మూడేసి ఎంపీ స్థానాలకు ఇన్‌చార్జులుగా బాధ్యతలు అప్పగించారు. వారు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పని మొదలుపెట్టారు. ఆయా చోట్ల పార్టీ బలాబలాలు, సత్తా ఉన్న, క్షేత్రస్థాయిలో పట్టున్న నేతలను గుర్తించడంలో మునిగిపోయారు. మరోవైపు అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లోని అసంతృప్త నేతలను ఆకర్షించేందుకూ బీజేపీ ప్రయత్నిస్తోంది.

ఎన్నికల సన్నద్ధతపై ఫోకస్

బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి, కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్.. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. గతంలో నిర్ణయించినట్టుగా ఈ నెల 7న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టకుండా.. ఉమ్మడి జిల్లాల వారీగానే కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇక అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక.. పది ఉమ్మడి జిల్లాల వారీగా అసెంబ్లీ కోర్ కమిటీల సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. దీనితోపాటు సెప్టెంబర్ 17న చేపట్టాల్సిన కార్యక్రమాలు, బస్సుయాత్రలపై సమీక్షించినట్టు సమాచారం.

'డబుల్ ఇంజన్'లో అన్నీ ట్రబుల్సే

- మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా
- బీజేపీపాలిత రాష్ట్రాల్లో పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తున్నారా?
- పేదలకు ఇళ్లు ఇచ్చి కేసీఆర్ మాట నిలబెట్టుకున్నారు
- ప్రతిపక్షాలు ఎప్పటికీ నినాదాలు, ధర్నాలకే పరిమితం
- కొల్లూరులో 11,700 డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



శనివారం డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: రాష్ట్రంలో కొందరు నేతలు డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని మాట్లాడుతున్నారని... డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తున్నారా అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో నిరుపేదలకు ఇలాంటి గృహాలు ఇవ్వట్లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలకు ఆత్మగౌరవ గృహాలను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్రూం గృహ సముదాయంలో శనివారం 11,700 ఇళ్లకు సంబంధించిన పట్టాలను పటాన్‌చెరువు, ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, గోషామహల్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల్లో అన్నీ ట్రబుల్సేనని ఎద్దేవా చేశారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు నిత్యం నినాదాలు, ధర్నాలు చేస్తున్నాయని, ఆయా పార్టీలు జీవితాంతం అలాగే ఉంటాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కేవలం మాటలకే పరిమితమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్ తీరుపైనా హరీశ్‌రావు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మించుకొనే వారికి రూ. 60 వేలు ఇచ్చేదని, అందులో కొంత మొత్తం అప్పుగా ఉండేదని, దానిపై వడ్డీలు సైతం వసూలు చేసే వారన్నారు. ఇప్పుడు నయా పైసా ఖర్చు లేకుండా సుమారు రూ. 60 లక్షల విలువ చేసే డబుల్ బెడ్రూం ఇళ్లను ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, కౌసర్ అహ్మద్, రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్'ఇళ్లు దేశానికే ఆదర్శం: మంత్రి మహేందర్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని చేపట్టారని సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం కర్దనూరు గ్రామం ఫేజ్– 2లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను శనివారం రాజేంద్రనగర్, నార్సింగి, బైరాగిగూడకు చెందిన 500 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రేటర్ పరిధిలో ఒకే రోజు ఎనిమిది ప్రాంతాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మరో దశలో 1,620 ఇళ్లను దాదాపు రూ.140 కోట్లతో నిర్మించి ఇస్తున్నామని తెలిపారు.

బీఆర్ఎస్‌కు ఓటేసే వారికే
దళితబంధు, ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే రెడ్యానాయక్ వివాదాస్పద వ్యాఖ్యలు

చిన్నగూడూరు: మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మరోమారు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి, తమకు ఓటు వేసే వారికే దళితబంధు, ఇతర ప్రభుత్వ పథకాలు ఇస్తామని తెలిపారు. శనివారం ఆయన జిల్లాలోని చిన్నగూడూరు మండల కేంద్రంతోపాటు విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, చేపూరి తండాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విస్సంపల్లిలో దళితబంధు రాలేదని స్థానిక దళితులు ఎమ్మెల్యేను అడిగేందుకు వచ్చారు. అయితే బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడటంతో ఇరువురికి వాగ్వాదం జరిగింది. అనంతరం జరిగిన సభలో రెడ్యానాయక్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 100 దళితబంధు యూనిట్లు వస్తే అందులో 80 విస్సంపల్లి గ్రామానికి మంజూరు చేశామన్నారు. 'గతంలో ఈ గ్రామం నుంచి ఓట్లు పడలేదు. ఎవరు ఓటు వేస్తారో, వేయరో మాకు తెలుసు. మా పార్టీలో పని చేసే వారికే, మాకు ఓటు వేసే వారికి మాత్రమే దళితబంధు, ప్రభుత్వ పథకాలు ఇస్తాం'అని అనడంతో గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తంచేశారు.



విస్సంపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగిన దళితులు

కర్ణాటకలో ఏం జరుగుతోంది?

- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్న ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి
- త్వరలోనే హైదరాబాద్‌కు రానున్న డీకే శివకుమార్!





సాక్షి, హైదరాబాద్: కర్ణాటకలో గ్యారంటీ కార్డు స్కీం అమలు తీరు గురించి తెలంగాణ ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఎన్నికల సమయంలో ఆ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై బీజేపీసహా తెలంగాణ సీఎం కేసీఆర్ ఇటీవల కొన్ని ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ కాంగ్రెస్ పరిపాలన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి వివరించడం ద్వారా తాము ఇక్కడ అధికారంలోకి వస్తే హామీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షూటర్ డి.కె.శివకుమార్ త్వరలోనే హైదరాబాద్‌కు రానున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన పర్యటనలో భాగంగా గ్యారంటీ కార్డు స్కీంల అమలుపై సెమినార్ నిర్వహిస్తామని, కర్ణాటకలో ఏం జరుగుతుందన్న దానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శివకుమార్ వివరిస్తారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దీనికి సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, త్వరలోనే ఆయన హైదరాబాద్‌కు వస్తారని తెలుస్తోంది.

బాబు అవినీతి బట్టబయలైంది..

- చంద్రబాబుకు జైలు జీవితం ఖాయం
- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి: చంద్రబాబు పాలనలో అమరావతి రాజధానికి సంబంధించి రూ.118 కోట్ల అక్రమాలు జరిగాయని.. దీనిపై ఐటీ శాఖ నోటీసులు జారీచేయడంతో చంద్రబాబు అవినీతి బట్టబయలైందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు తన పీఏ శ్రీనివాస్ ద్వారా షాపూర్‌జీ పల్లోంజీ, ఎల్ అండ్ టీ కంపెనీల నుంచి రూ.118 కోట్ల ముడుపులను తీసుకున్నారన్నారు. తెలంగాణలో తక్కువ ఖర్చుతో సచివాలయం నిర్మిస్తే.. అందుకు భిన్నంగా చంద్రబాబు అమరావతిలో భారీ బడ్జెట్‌తో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ నిర్మించారని ఆరోపించారు. అందుకే జరిగిన అక్రమాలపై ఐటీ శాఖ నోటీసులు జారీచేసిందని దువ్వాడ వెల్లడించారు. ఇక జనసైకో పవన్‌కళ్యాణ్‌కు దమ్ముంటే చంద్రబాబు అవినీతిపై ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణంలో చేసిన అవినీతి నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు చేస్తూ మోదీ కాళ్లు పట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అప్పట్లో ఎన్టీ రామారావుకు, దివంగత మహానేత వైఎస్సార్ కుటుంబానికి మానసిక క్షోభను గురిచేసిన చంద్రబాబుకు కొద్దిరోజుల్లో జైలు జీవితం ఖాయమని దువ్వాడ చెప్పారు.

బహిరంగ విమర్శలు ఆపండి

- కల్వకుర్తి నేతలకు మంత్రులు హరీశ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి ఆదేశం
- టికెట్ అంశాన్ని సీఎం కేసీఆర్‌కు వివరిస్తామని అసమ్మతి నేతలకు హామీ

ఆమనగల్లు: కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళతామని మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి అసమ్మతి నేతలకు హామీ ఇచ్చారు. కల్వకుర్తికి చెందిన బీఆర్ఎస్ అసమ్మతి నేతలతో శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు టికెట్ కేటాయించే విషయాన్ని పునరాలోచించాలని, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీటీసీ బాలాజీసింగ్‌లలో ఒకరికి టికెట్ ఇవ్వాలని అసమ్మతి నేతలు కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత ఉందని వివరించారు. సొంత పార్టీ వారిపై వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. తనపై అవిశ్వాస తీర్మానం పెట్టించారని ఆమనగల్లు ఎంపీపీ అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రులు మాట్లాడుతూ టికెట్ విషయంలో బహిరంగ విమర్శలు చేయొద్దని, పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. అభ్యర్థి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

సీతారామ ప్రాజెక్టు పూర్తయితే | రాజకీయాలకు గుడ్‌బై

- నీరు విడుదలయ్యాకే తప్పుకుంటా.. అప్పటివరకు రాజకీయాల్లోనే
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నేత పొంగులేటి



తుమ్మలతో మాట్లాడుతున్న పొంగులేటి

సాక్షి ప్రతినిధి, ఖమ్మం: సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల విడుదలను కళ్లారా చూశాకే రాజకీయాల నుంచి విరమిస్తానని... ఆ కోరిక నెరవేర్చుకునేందుకే ఎన్నికల్లో నిలబడుతున్నానని , ప్రజల కోరిక మేరకే నిర్ణయం ఉంటుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. మాజీ మంత్రి తుమ్మలను ఖమ్మంలోని ఆయన స్వగృహంలో కలిశారు. అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ హోదాలో పొంగులేటి తనను పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారన్నారు. తన రాజకీయ లక్ష్యమైన సీతారామ ప్రాజెక్టు పూర్తయ్యాక అధికారికంగా నీళ్లు వదిలి అదే వేదికపై అందరికీ ధన్యవాదాలు తెలిపి రాజకీయాల నుంచి విరమించాలనేది తన జీవిత కోరిక అని వ్యాఖ్యానించారు. అందుకోసమే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పారు.

బీఆర్ఎస్ పతనం మొదలైంది: శ్రీనివాసరెడ్డి

శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పతనం మొదలైందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకటి, రెండు శాతం ఓట్లు కూడా లేని సమయాన కేసీఆర్ ఆహ్వానం మేరకు తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్‌లో చేరి జిల్లాను అభివృద్ధి పథాన నడిపించారని చెప్పారు. అయితే, బీఆర్ఎస్‌లో కొన్ని శక్తులు ఆయన్ను అవమానాలు, అవహేళనలకు గురిచేసి బయటకు వెళ్లేలా చేశాయన్నారు. కాంగ్రెస్ పక్షాన మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

గజ్వేల్ మీ జాగీరా?

- ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం
- 'చలో గజ్వేల్'కు పిలుపునిచ్చిన బీజేపీ నేతల అరెస్ట్‌పై మండిపాటు
- జహీరాబాద్‌కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిక



మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి, చిత్రంలో ఈటల

సాక్షి, హైదరాబాద్: 'గజ్వేల్ ఏమైనా మీ (కేసీఆర్) జాగీరా? మీకు నిజాం రాసిచ్చాడా లేక ఒవైసీ రాసిచ్చాడా? ఇంత బరితెగింపు ఎందుకు? 'అంటూ ముఖ్యమంత్రిపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బీజేపీ నేత, నిజామాబాద్‌మాజీ జెడ్పీ చైర్మన్ వెంకట రమణారెడ్డి, ఇతర నేతలు గజ్వేల్‌లోఅభివృద్ధి జరిగిందో లేదో చూస్తామంటూ 'చలో గజ్వేల్'కు పిలుపునిస్తే పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, ఎం.రఘునందన్‌రావుల సమక్షంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ సంఘం నాయకులు బీజేపీలో చేరారు. ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

పాలన చివర్లో రుణమాఫీయా?

గజ్వేల్‌లో నిజంగా రైతు ఆత్మహత్యలు లేకపోతే.. నియోజకవర్గంలోని దళితులందరికీ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేయడంతోపాటు అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చి ఉంటే ఆ అభివృద్ధిని చూడాలనుకున్న బీజేపీ నేతలను ఎందుకు చూసి కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు ఎందుకు భయపడుతున్నారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తమ నేతలపై కక్షపూరితంగా, దౌర్జన్యంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు, బీసీలకు ఆర్థిక సాయం పథకాలు విఫలమయ్యాయన్నారు. నాలుగున్నరేళ్లపాటు రైతులను మోసం చేసి చివరి నిమిషంలో వారికి రుణమాఫీ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వచ్చే ఎన్నికల్లో రైతులు కేసీఆర్‌కు సరైన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. త్వరలోనే వెనుకబడిన వర్గాలు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరబోతున్నారని చెప్పారు. కాగా, ఈ నెల 17 నుంచి ప్రధాని మోదీ జన్మదిన ఉత్సవాలను నిర్వహిస్తామని, తెలంగాణ విమోచన దినోత్సవాలను గ్రామగ్రామాన నిర్వహిస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు.

భారీగా చేరికలు: ఈటల

జహీరాబాద్, పటాన్‌చెరు, సంగారెడ్డి, నారాయణ్‌ఖేడ్ నుంచి వివిధ పార్టీలకు చెందిన నేతలు త్వరలో తమ పార్టీలో భారీ స్థాయిలో చేరనున్నారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ తెలిపారు. కొందరు కాంగ్రెస్ పార్టీని కృత్రిమంగా పైకి లేపే ప్రయత్నం చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆ పార్టీ లేదన్నారు.

బీజేపీ నుంచే దుబ్బాకలో పోటీ చేస్తా

పార్టీ మార్పు ప్రచారాన్ని ఖండించిన ఎమ్మెల్యే రఘునందన్




విలేకరులతో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

సాక్షి, హైదరాబాద్: తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలను బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఖండించారు. రాజకీయంగా తనను ఎదుర్కొనలేక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బీజేపీ బీ ఫామ్ పైనే దుబ్బాక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తాను గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. శనివారం రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నట్లు అధికార బీఆర్ఎస్‌పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, ఆ అభివృద్ధిని చూసేందుకు బీజేపీ నేతలు వెళితే అరెస్టులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో హక్కులు ఏమైనా ఉన్నాయా? లేదా అనేది డీజీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు కూడా జాగ్రత్తగా ఉండాలని.. ఎప్పుడూ బీఆర్ఎస్ అధికారంలో ఉంటుందని అనుకోవద్దని హెచ్చరించారు. తప్పకుండా గజ్వేల్‌కు వెళ్తామని, అక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏమిటో పరిశీలిస్తామని పేర్కొన్నారు.

వైరల్


షారుఖ్ ఖాన్


నయనతార


రజనీకాంత్

ఏది నిజం ఏది ఏఐ ఓ ట్విట్టరూ..!


రాధికా ఆప్టే

'ఎవరి చిన్నప్పటి ఫొటోలు వారికి ముద్దు' అని లోకం అనుకున్నా సరే అవి అంటే మనకు ఎంతో ఇష్టం.

ఇక సెలబ్రిటీల చిన్నప్పటి ఫొటోలు ఎప్పుడూ హాట్ ఫేవరెట్టే! ఒకప్పుడు 'ఇవిగో మీ అభిమాన హీరో చిన్నప్పటి ఫొటో' అంటే ఆశ్చర్యానందాలతో చూసేవాళ్లం.

ఇప్పుడు మాత్రం ఏఐ పుణ్యమా అని నమ్మడానికి లేదు. ఏది నిజం ఏది ఏఐ!

ఏఐ టెక్నాలజీ హవా చూస్తుంటే ఇక ముందు హీరో, హీరోయిన్‌ల చిన్నప్పటి పాత్రలు బాల నటులు వేయాల్సిన అవసరం లేదని అనిపిస్తుంది. ఇంటర్నెట్‌లో హల్ చల్ చేస్తున్న షారుఖ్ ఖాన్, రజనీకాంత్, నయన తార, మోహన్‌లాల్... చిన్ననాటి ఫొటోలే దీనికి నిదర్శనం. కాస్త సరదా అంశ కూడా వీటికి చేర్చడం వల్ల ఇవి ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇమేజ్‌లు అని తెలిసిపోతుందిగానీ...లేకపోతే శానా కష్టం సుమీ!

మదర్ పవర్= డివైన్ పవర్

పిల్లల చదువు, పెంపకంలో తల్లిపాత్ర కీలకమైనది. తల్లి దినచర్యలో పిల్లలతో హోంవర్క్ చేయించడం ఒక భాగం. అయితే అందరు తల్లులకు ఇది వీలవుతుందా?

కాకపోయినా... తప్పదు కదా! అంటుంది ఈ తల్లి.

రోడ్డు పక్కన బండిపై పండ్లు అమ్ముకునే ఒక మహిళ, బండి పక్కన నేలపై కూర్చొని పిల్లలతో ఓపిగ్గా హోం వర్క్ చేయిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'ఈ వీడియోకు కాప్షన్ ఇవ్వడానికి పదాలు రావడం లేదు' అని రాస్తూ ఝార్ఖండ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ ఈ వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు.

'ఈ రోజు పడే కష్టమే రేపటి విజయం' అని నెటిజనాలు ఆ తల్లిపై ప్రశంసల జల్లు కురిపించారు.

'మదర్ పవర్ ఈజ్ డివైన్ పవర్' అని ఒకరు రాశారు.





నాడే విడుదల వీర శూర సూర్యచిత్ర



ఆదిత్య ఎల్1 మిషన్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిన సందడి ఆకాశంలోనే కాదు అంతర్జాలంలోనూ కనిపిస్తోంది. సూర్యుడి చుట్టూ పరిభ్రమించిన సైన్స్–ఫిక్షన్ నుంచి సినిమాల వరకు ఎన్నో విషయాలు అంతర్జాలంలో చక్కర్లు కొడుతున్నాయి. మచ్చుకు ఫేస్‌బుక్‌లో ఒక వీడియో... **జర్నీ టు ది ఫార్ సైడ్ ఆఫ్ ది సన్(1969) సినిమా తాలూకు ట్రైలర్ ఇది.**

'అపోలో హ్యాజ్ కాంకర్డ్ ది మూన్'

'వేర్ టూ నౌ ఇన్ స్పేస్?' టైటిల్స్‌తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తరువాత... ఒక రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకువెళుతుంది.

ఇప్పటి సినిమాలకు ఏమాత్రం తగ్గని ఉత్కంఠ ఈ ట్రైలర్‌లో కనిపిస్తుంది. 'నాట్ ది ఎండ్' అని ఊరిస్తూ ట్రైలర్ ముగుస్తుంది.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్



దిక్కుల దివ్యగీతాలకు వారసులు, లోకపు భాగ్య విధాతలు పిల్లలు.

పాపం పుణ్యం తెలియని ఈ పాపలకు ప్రమాదం ఏ రూపంలో ఉంటుందో తెలియదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'బ్యాడ్ టచ్ గుడ్ టచ్' గురించి పిల్లలకు సింపుల్ లాంగ్వేజ్‌లో, సులభంగా అర్థమయ్యేలా ఒక టీచర్ చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

'షేర్ ఇట్ యాజ్ మచ్ యాజ్ యూ కెన్'

'ఈ వీడియోను ప్రతి స్కూల్లో పిల్లలకు చూపించాలి'... అంటూ నెటిజెన్స్ స్పందించారు.

రోషన్ రాయ్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో 1.7 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

'సీక్రెట్ కోడ్'

ఫోన్ పే వచ్చాక వింతలూ విశేషాలూ బాగానే వైరల్ అవుతున్నాయి. చిన్నా చితక వ్యాపారులు స్కాన్ కోడ్‌ను రకరకాలుగా వేళ్లాడగడుతుంటారు. కాని ఈమె ఏకంగా తూకం గిన్నెకే అంటించింది. మహరాష్ట్రలో కూరగాయలామె చేసిన పనికి కోటి ఇరవై లక్షల వ్యూస్ వచ్చాయి. నెటిజన్లు 'భేషైన ఐడియా' అంటున్నారు. మామూలుగా రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునేవారు క్యూఆర్ కోడ్ స్టాండ్‌ను పెట్టుకుంటారు. అయితే ఆ ఖర్చు కూడా ఎందుకనుకుందో ఈ కూరగాయలామె కోడ్ కాగితాన్ని తూకం గిన్నె కింద అంటించేసింది. ఈ వీడియోలో వేరుశనక్కాయలను తూకం వేసిన ఆమె కొన్న వ్యక్తి సంచిలో వాటిని పోసి, అతను ఫోన్ పే ఉందా అనగానే టక్కున గిన్నె ఉల్టా చేసి చూపింది. ఆ స్టయిల్‌కు, ఆలోచనకు అందరికీ నవ్వు, ముచ్చటా కలుగుతున్నాయి. విపరీతంగా ఈ వీడియోను చూస్తున్నారు.



సుకుమారి సూపర్ స్టంట్స్

పాపులర్ ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ మిష్ శర్మకు ఇన్‌స్టాగ్రామ్‌లో 7.8 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు.

స్టన్నింగ్ వీడియోలతో సోషల్ మీడియాలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటుంది శర్మ. తాజా విషయానికి వస్తే... చీర ధరించి అద్భుతమైన రీతిలో చేసిన జిమ్నాస్టిక్స్ నెటిజనుల చేత 'వావ్' అనిపించాయి.



మరో అథ్లెట్ పారుల్ శర్మ చీర ధరించి చేసిన జిమ్నాస్టిక్స్ అబ్బురపరిచాయి.

'మన టాలెంట్ ముఖ్యం కానీ ఎలాంటి దుస్తులు ధరించామనేది ముఖ్యం కాదు' అని ఒకరు కామెంట్ రాశారు.

అయితే పారుల్ మాత్రం తన వీడియో చూసి ప్రయోగాలు చేయవద్దని సలహా ఇచ్చింది. 'స్టంట్స్ చేయడానికి ఉత్సాహం మాత్రమే సరిపోదు. ఒకస్థాయి వరకు శిక్షణ తీసుకోవడం అవసరం. నైపుణ్యం సాధించిన తరువాతే ప్రయత్నించాలి. లేని కష్టాలు కొని తెచ్చుకోవద్దు' అని చెప్పింది పారుల్.

సినిమా


● మృణాల్ ఠాకూర్, బేబీ కియారా, నాని

కున్నూర్‌లో హాయ్ నాన్న

కున్నూర్‌కు మకాం మార్చారు నాని. శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతూ, నాని హీరోగా నటిస్తున్న చిత్రం 'హాయ్ నాన్న'. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతీహాసన్, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నాని కూతురి పాత్రను కియారా ఖన్నా చేస్తోంది. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా తాజా షెడ్యూల్ చిత్రీకరణ కున్నూర్‌లో ప్రారంభమైంది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని హీరో నాని వెల్లడించారు. నానీతో పాటు ముఖ్య తారాగణం పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు దర్శకుడు శౌర్యువ్. మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో డిసెంబరు 21న విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.

మాలీవుడ్ ఎంట్రీ

మలయాళ పరిశ్రమలో తొలి అడుగు వేశారు హీరోయిన్ అనుష్కా శెట్టి. దాదాపు ఇరవయ్యేళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తొలి మలయాళ సినిమా 'కథనార్: ది వైల్డ్ సోర్సెరర్'. ఫ్యాంటసీ హారర్ జానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో జయసూర్య హీరోగా నటిస్తుండగా, రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరో జయసూర్య (సెప్టెంబర్ 2) బర్త్ డే సందర్భంగా 'కథనార్' సినిమా గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. వీడియోలో అనుష్క కనిపించకపోయినా, ఆమె పేరును కన్ఫార్మ్ చేశారు మేకర్స్. వాస్తవ ఘటనల ఆధారంగా కేరళలోని కడమట్టు ప్రాంతంలో గల ఓ చర్చి ఫాదర్ జీవితం ఆధారంగా ఈ సినిమా ఉంటుందని టాక్. ఈ చిత్రం పద్నాలుగు భాషల్లో విడుదల కానుందట. రెండు భాగాలుగా రిలీజ్ కానున్న ఈ సినిమా తొలి భాగం 2024లో విడుదల కానుంది. ఇదిలా ఉంటే... 'కథనార్' గ్లింప్స్ వీడియోను బట్టి ఈ చిత్రంలో 'అరుంధతి' తరహా పాత్రను అనుష్క చేస్తున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి.


● అనుష్క

భూమి ఉన్నంత వరకే రాజు


● విజయ రాఘవేంద్ర, ఉదయ్ కుమార్

'సూడుండయ్యా... రైతు భూమి ఉన్నంత వరకే రాజు. ఒక్కసారి ఆ భూమి అమ్ముకున్నామా.. అదే భూమికి కూలీలమైపోతాం' అనే డైలాగ్‌తో విడుదలైంది ''111 గ్రీన్ జోన్' సినిమా కాన్సెప్ట్ టీజర్. సినిమా బండి క్రియేషన్స్, యపిక్ క్రియేషన్స్ పతాకాలపై విజయ రాఘవేంద్ర దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. శనివారం ఈ సినిమా కాన్సెప్ట్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ– ''మంచి ఉద్దేశంతో తీసిన చిత్రం '111 గ్రీన్‌జోన్'. మంచి సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకుని వెళ్లాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ''కంటెంట్ పరంగా '111 గ్రీజ్ జోన్' మూవీ చాలా ప్రత్యేకమైనది. మన సంస్కృతితో ముడిపడిన చిత్రం ఇది'' అన్నారు సంగీత దర్శకుడు లియాండర్ లీ. ఈ కార్యక్రమంలో వీఎఫ్ఎక్స్ చంద్ర, లిరిక్ రైటర్ చిత్రన్ మాట్లాడారు.

ట్రిపుల్ బొనాంజా

'ఈగ', 'బాహుబలి', 'సైరా: నరసింహారెడ్డి' వంటి సినిమాలతో కన్నడ నటుడు కిచ్చా సుదీప్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే. శనివారం (సెప్టెంబరు 2) సుదీప్ బర్త్ డే. ఈ సందర్భంగా సుదీప్ మూడు చిత్రాలను ప్రకటించి, తన అభిమానులకు ట్రిపుల్ బొనాంజా ఇచ్చారు. సుదీప్ హీరోగా ఆర్. చంద్రు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' సినిమాలకు కథ అందించిన రచయిత వి. విజయేంద్రప్రసాద్ ఈ సినిమాకు స్క్రిప్ట్ విజన్ చేస్తుండటం విశేషం. ఆర్‌సీ స్టూడియోస్ నిర్మించనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. 2024లో ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు.

పదేళ్ల తర్వాత...

ఇప్పటివరకూ సుదీప్ ఆరు చిత్రాలకు దర్శకత్వం వహించారు. 'మాణిక్య' (2014) తర్వాత దర్శకుడిగా సుదీప్ మరో సినిమాకు మెగాఫోన్ పట్టలేదు. అయితే పదేళ్ల తర్వాత సుదీప్ నటిస్తూ, ఓ సినిమాకి దర్శకత్వం వహించనున్నారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు టాక్.

మ్యాక్స్

సుదీప్ హీరోగా విజయ్ కార్తికేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాకు 'మ్యాక్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. వి క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ పతాకాలపై కలైపులి యస్. థాను ఈ సినిమాను నిర్మిస్తున్నారు.


● సుదీప్

హెల్త్

చిన్నారుల్ని ఇబ్బంది పెట్టే హ్యాండ్ ఫుట్ అండ్ మౌత్ డిసీజ్!



హ్యాండ్ ఫుడ్ అండ్ మౌత్ డిసీజ్ చిన్నారుల్లో కనిపిస్తుంటుంది. ఈ వ్యాధిలో పిల్లల చేతులు, కాళ్లు, నోటి మీద ర్యాష్, పొక్కులు, పుండ్ల లాంటివి వచ్చి బాధపెడతాయి. ఈ వైరస్ వ్యాప్తి విస్తృతంగా ఉన్నప్పుడు... ఔట్‌బ్రేక్స్ మాదిరిగా అకస్మాత్తుగా పిల్లల్లో అంటువ్యాధిలా వ్యాపిస్తుంది. ఏడాది పొడవునా ఎప్పుడైనా వ్యాప్తి చెందే ఈ వ్యాధి వాతావరణంలో వేడిమీ, తేమ ఎక్కువగా ఉన్నప్పుడు వస్తుంటుంది. అందుకే మనలాంటి ఉష్ణమండలపు ప్రాంతాల్లో దీని వ్యాప్తి ఎక్కువ. రోజుల వయసు పిల్లలు మొదలుకొని, పదేళ్ల చిన్నారుల వరకు కనిపించే ఈ సమస్య తల్లిదండ్రుల ఆందోళనకూ కారణమయ్యే అవకాశం ఉంది. ఈ వ్యాధిపై అవగాహన కోసం ఈ కథనం.

హ్యాండ్ ఫుట్ మౌత్ డిసీజ్‌లోని ర్యాష్, పుండ్లు, కురుపుల్లో నొప్పి ఓ మోస్తరుగా, కాస్త ఎక్కువగానే ఉండవచ్చు. దేహం రంగు (స్కిన్ టోన్)ను బట్టి ఈ కురుపులు, పుండ్లు పిల్లలందరిలో ఒకేలా కాకుండా కాస్త వేర్వేరుగా కనిపించవచ్చు. అంటే ఎరుపు, గ్రే కలర్, కొన్నిసార్లు తెలుపు రంగులో కనిపిస్తాయి. ఇవి మూడు నుంచి ఆరు రోజుల వరకు కనిపించి, ఆ తర్వాత వాటంతట అవే తగ్గిపోతాయి. కొంతమంది పిల్లల్లో పిరుదుల మీదా కనిపించే అవకాశం ఉంది. పుండ్లు పిల్లల్లో నోటి వెనకా, గొంతులోనూ వచ్చి బాధిస్తాయి. ఇలా జరగడాన్ని 'హెర్పాంజియా' అంటారు. కొంత మందితో మెదడువాపు లక్షణాలు కనిపిస్తాయి.



వ్యాప్తి ఇలా...

'కాక్సాకీ' అనే వైరస్ కారణంగా ఈ వ్యాధి వ్యాప్తిచెందుతుంది. ఇది ఎంటరోవైరస్ జాతికి చెందిన వైరస్. పిల్లల ముక్కు నుంచి స్రవించే స్రావాలు, లాలాజలం, పుండ్ల నుంచి స్రవించే తడితో పాటు పిల్లలు తుమ్మడం, దగ్గడం చేసినప్పుడు వ్యాపించే తుంపర్ల (డ్రాప్‌లెట్స్) వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంటుంది. వ్యాధి నయమై, లక్షణాలు తగ్గిపోయాక కూడా వైరస్ చాలాకాలం పాటు దేహంలోపలే ఉండి, వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే అవకాశం ఉంది. ఒక్కోసారి పిల్లలతో ఉండే పెద్దల ద్వారా ఇతర పిల్లలకు ఇది వ్యాప్తి చెందవచ్చు.

అరుదుగా ముప్పు...

చాలావరకు దానంతట అదే తగ్గిపోయే ఈ వ్యాధి అరుదుగా కొంత మంది పిల్లల్లో ముప్పు తెచ్చిపెట్టవచ్చు. పిల్లల వయసు అనే అంశమే ఈ ముప్పునకు కారణం. అంటే సాధారణంగా ఐదేళ్లలోపు పిల్లల్లో ఇది ఒకింత ప్రమాదకరం అయ్యే అవకాశం ఉంది. వయసు పెరుగుతున్న కొద్దీ పిల్లల్లో వ్యాధి నిరోధకత (ఇమ్యూనిటీ) కూడా పెరుగుతుంది కాబట్టి పెద్ద వయసు పిల్లల్లో ఇది ప్రమాదకరం కాబోదు. కొద్దిమంది పిల్లల్లో మెదడు, ఊపిరితిత్తులు, గుండె కూడా దుష్ప్రభావాలకు లోనవుతాయి. ఒక్కోసారి ఈ వ్యాధి తెచ్చిపెట్టే ముప్పులు ఈ కింది విధంగా ఉండవచ్చు.

వైరల్ మెనింజైటిస్ : మెదడు పొరల్లో వాపుతో పాటు, మెదడు చుట్టూ ఉండే సెరిబ్రో స్పైనల్ ఫ్లుయిడ్‌లో ఇన్‌ఫ్లమేషన్ కలగడం.

ఎన్‌సెఫలైటిస్ : మెదడువాపునకు కారణమై ఒక్కోసారి ప్రాణాపాయం వరకు వెళ్లే పరిస్థితి రావచ్చు. అయితే ఇది చాలా చాలా అరుదు.

లక్షణాలు

● వైరస్ కారణంగా 24 నుంచి 48 గంటల పాటు జ్వరం. ● తీవ్రమైన నీరసం, నిస్సత్తువ. ● ఆకలి లేకపోవడం, ఆకలి బాగా మందగించడం. ● గొంతు బొంగురుపోవడం, ఇబ్బందికరంగా మారడం. ● కొన్నిసార్లు ర్యాష్, పొక్కులు, కురుపులు చిగుర్లు, నాలుక, చెంపల లోపలివైపున కూడా కనిపించవచ్చు. కొన్నిసార్లు పొక్కులు, కురుపులు లేకుండా ఎర్రబడిన భాగం కాస్త ఉబ్బెత్తుగా అయినట్లుగానూ కనిపించవచ్చు.

నివారణ

● కనీసం 20 సెకండ్ల పాటు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. హ్యాండ్ శానిటైజర్ వాడాలి. ● నేరుగా దగ్గడం తుమ్మడం చేయకుండా, చేతిగుడ్డ / రుమాలు అడ్డుపెట్టుకోవాలి. ● వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిశుభ్రమైన (కాచి, వడబోసిన లేదా క్లోరిన్‌తో బ్లీచ్ చేసిన) నీటిని తాగాలి. ● పిల్లల వ్యక్తిగత వస్తువుల్నీ పరిశుభ్రంగా ఉంచాలి. వారి డయపర్ వంటి వాటిని జాగ్రత్తగా పారేయాలి (డిస్పోజ్ చేయాలి). ● పిల్లల వస్తువులు, బొమ్మల వంటివి... ఇతరులు వాడకుండా జాగ్రత్తపడాలి. ● లక్షణాలు తగ్గే వరకు స్కూల్‌కు పంపకపోవడమే మంచిది. ● వ్యాధి వ్యాప్తి చెందుతున్నప్పుడు ఇల్లు, తలుపులు, డోర్ నాబ్స్ వంటి వాటితో పాటు పరిసరాలనూ డిస్–ఇన్ఫెక్టెంట్ల సహాయంతో శుభ్రం చేయడం మేలు.

చికిత్స

ఇది వైరల్ జ్వరం కాబట్టి నిర్దిష్టంగా చికిత్స ఏదీ లేదు. కాకపోతే లక్షణాల ఆధారంగా చికిత్స (సింప్టమేటిక్ ట్రీట్‌మెంట్) అందించాల్సి ఉంటుంది. అంటే జ్వరం తగ్గడానికి పారాసిటమాల్, డీ–హైడ్రేషన్ సమయంలో ఐవీ ఫ్లుయిడ్స్, సీజర్స్‌వంటి కాంప్లికేషన్లతో పాటు వైరల్ మెనింజైటిస్, ఎన్‌కెఫలైటిస్ కనిపించినప్పుడు వాటికి అనుగుణంగా చికిత్స అందించడం అవసరం. ఈ వ్యాధి నివారణకు టీకా రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.


డా॥ రమేశ్ బాబు దాసరి,
సీనియర్ పీడియాట్రీషియన్



డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు అవినాశ్ సాబ్లే అర్హత

భారత స్టీపుల్‌ఛేజ్ అథ్లెట్ అవినాశ్ సాబ్లే ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్ సిరీస్ ఫైనల్స్ మీట్‌కు అర్హత సాధించాడు. చైనాలో శనివారం జరిగిన జియామెన్ డైమండ్ లీగ్ మీట్‌లో 28 ఏళ్ల అవినాశ్ ఐదో స్థానంలో నిలిచాడు. మహారాష్ట్రకు చెందిన అవినాశ్ 8 నిమిషాల 16.27 సెకన్లలో గమ్యానికి చేరాడు. ఈ ప్రదర్శనతో అవినాశ్‌కు నాలుగు పాయింట్లు లభించాయి. దాంతో నాలుగు డైమండ్ లీగ్ మీట్‌ల ద్వారా ఓవరాల్‌గా 11 పాయింట్లు సంపాదించిన అవినాశ్ ఈనెల 16న అమెరికాలోని యుజీన్‌లో జరిగే ఫైనల్స్ మీట్‌కు తొలిసారి అర్హత పొందాడు. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా, లాంగ్‌జంపర్ మురళీ శ్రీశంకర్‌లకు కూడా ఫైనల్స్ మీట్ బెర్త్‌లు దక్కాయి. అయితే ట్రిపుల్ జంప్‌లో భారత అథ్లెట్లు ప్రవీణ్ చిత్రావెల్, అబ్దుల్లా అబూబాకర్ నిరాశపరిచారు. ప్రవీణ్ 16.42 మీటర్ల దూరం దూకి ఐదో స్థానంలో, అబూబాకర్ 16.25 మీటర్ల దూరం దూకి ఆరో స్థానంలో నిలిచారు. ఓవరాల్‌గా డైమండ్ లీగ్ సిరీస్‌లలో వరుసగా తొమ్మిది, పది స్థానాల్లో నిలిచిన ప్రవీణ్, అబూబాకర్ ఫైనల్స్‌కు అర్హత పొందలేకపోయారు. ఫీల్డ్ ఈవెంట్స్‌లో టాప్–6 అథ్లెట్‌లు, ట్రాక్ ఈవెంట్స్‌లో టాప్–10 అథ్లెట్‌లు ఫైనల్స్ మీట్‌కు అర్హత పొందుతారు.

వానదే విజయం

భారత్, పాకిస్తాన్ మ్యాచ్ రద్దు • భారీ వర్షంతో సాగని ఆట
'సూపర్ 4'కు పాకిస్తాన్ • రేపు నేపాల్‌తో భారత్ 'ఢీ'


ఇషాన్ కిషన్


షాహీన్ అఫ్రిది



పల్లెకెలె: భారత్‌తో ఆసియా కప్ పోరులో పాకిస్తాన్ విజయలక్ష్యం 267 పరుగులు... పాక్ దీనిని ఛేదిస్తుందా లేక తొలి ఇన్నింగ్స్ తరహాలో భారత బౌలర్లు కూడా చెలరేగి ప్రత్యర్థిని కట్టడి చేస్తారా... ఇరు జట్ల అభిమానుల్లో ఉత్కంఠ... అయితే అందరి ఆసక్తిపై వర్షం నీళ్లు చల్లింది... పాకిస్తాన్ అసలు బ్యాటింగ్‌కు దిగే అవకాశమే రాలేదు. అత్యంత ఆసక్తికర, హోరాహోరీ సమరంగా అంచనాలు పెంచిన మ్యాచ్ చివరకు వరుణుడి బారిన పడింది. శనివారం భారత్, పాకిస్తాన్ మధ్య లీగ్ మ్యాచ్ వాన కారణంగా రద్దయింది. భారత్ ఇన్నింగ్స్ పూర్తిగా సాగగా, ఆపై వానదే విజయమైంది. అర్ధాంతరంగా ముగిసిన మ్యాచ్‌లో టాప్–4 విఫలం కావడం భారత్ కోణంలో నిరాశపర్చే అంశం కాగా... ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చెప్పుకోదగ్గ విశేషం. ముగ్గురు ప్రధాన పేసర్లు చెలరేగడం పాకిస్తాన్‌కు సంబంధించి పెద్ద సానుకూలాంశం.

టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 48.5 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. హార్దిక్ పాండ్యా (90 బంతుల్లో 87; 7 ఫోర్లు, 1 సిక్స్), ఇషాన్ కిషన్ (81 బంతుల్లో 82; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 138 పరుగులు జోడించారు. షాహీన్ అఫ్రిది (4/35) బౌలింగ్ హైలైట్ కాగా, నసీమ్ షా, హారిస్ రవూఫ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. తొలి మ్యాచ్ నెగ్గిన పాకిస్తాన్ ఈ ఫలితంతో 'సూపర్–4' దశకు చేరగా, రేపు నేపాల్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సూపర్–4 దశకు అర్హత సాధిస్తుంది.

టాప్–4 విఫలం...


రోహిత్ శర్మ (22 బంతుల్లో 11; 2 ఫోర్లు), గిల్ (32 బంతుల్లో 10; 1 ఫోర్) కలిసి జాగ్రత్తగా భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. రోహిత్ రెండు బౌండరీలు కొట్టినా గిల్ పదో బంతికి గానీ తొలి పరుగు చేయలేకపోయాడు. పాక్ బౌలర్ల జోరుతో కొద్ది వ్యవధిలోనే అంతా మారిపోయింది. చక్కటి బంతితో రోహిత్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి షాహీన్ మొదటి దెబ్బ కొట్టగా, అతని తర్వాతి ఓవర్లోనే కోహ్లి (4) బంతిని వికెట్లపైకి ఆడుకున్నాడు. దాదాపు ఆరు నెలల విరామం తర్వాత మైదానంలోకి దిగిన శ్రేయస్ (14), కెరీర్‌లో పాక్‌తో తొలి మ్యాచ్‌లో తడబడుతూనే ఆడిన గిల్‌ను రవూఫ్ పెవిలియన్ పంపించాడు. దాంతో 66/4తో భారత్ కష్టాల్లో పడింది. ఈ స్థితిలో కిషన్, పాండ్యా భాగస్వామ్యం జట్టు ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. తాను ఆడిన గత మూడు వన్డేల్లో (వెస్టిండీస్‌తో) అర్ధసెంచరీలు సాధించిన కిషన్ ఇక్కడా అదే ఫామ్‌ను కొనసాగించగా... పాండ్యా పాక్‌పై మరోసారి సత్తా చాటాడు. వీరిద్దరు పాక్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ చక్కటి సమన్వయంతో పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో 54 బంతుల్లో కిషన్, పాండ్యా 62 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. వికెట్ల మధ్య పరుగెత్తడంలో కొంత ఇబ్బంది పడిన కిషన్ భారీ షాట్‌కు ప్రయత్నించడంతో ఈ భారీ భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత పాండ్యా సహా 7 బంతుల వ్యవధిలో జట్టు తర్వాతి 3 వికెట్లు కోల్పోగా, నసీమ్ 49వ ఓవర్లో 2 వికెట్లతో భారత్ ఆట ముగించాడు.

5 భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య ఇప్పటి వరకు రద్దయిన వన్డే మ్యాచ్‌లు. రెండు జట్ల మధ్య మొత్తం 133 మ్యాచ్‌లు జరిగాయి. 55 మ్యాచ్‌ల్లో భారత్, 73 మ్యాచ్‌ల్లో పాకిస్తాన్ గెలుపొందాయి.

26 వన్డే ఫార్మాట్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ రద్దు కావడం 26 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. 1997లో టొరంటోలో జరిగిన సహారా కప్‌లో చివరిసారి ఈ రెండు జట్ల మధ్య వన్డే మ్యాచ్ ఫలితం తేలకుండానే రద్దయింది.

మళ్లీ మళ్లీ అడ్డుపడి...

భారత జట్టు ఇన్నింగ్స్ సమయంలో రెండు సార్లు వర్షం అంతరాయం కలిగించింది. 4.2 ఓవర్ల తర్వాత (స్కోరు 15/0) 33 నిమిషాల పాటు... 11.2 ఓవర్ల తర్వాత (స్కోరు 51/3) 20 నిమిషాల పాటు ఆట ఆగిపోయింది. భారత్ ఇన్నింగ్స్ ముగియగానే విరామ సమయంలో వచ్చిన వర్షం కారణంగా సమయం నష్టపోవాల్సి వచ్చింది. ఎంతసేపు నిరీక్షించినా తెరిపి లభించలేదు. రెండు సార్లు అంపైర్లు పరీక్షించినా ఆ వెంటనే చినుకులు రావడంతో పరిస్థితి మొదటికొచ్చింది. చివరకు రాత్రి గం. 9.52కు మ్యాచ్ రద్దు చేయక తప్పలేదు.


హార్దిక్ పాండ్యా

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (బి) షాహీన్ 11; గిల్ (బి) రవూఫ్ 10; కోహ్లి (బి) షాహీన్ 4; శ్రేయస్ (సి) ఫఖర్ (బి) రవూఫ్ 14; కిషన్ (సి) బాబర్ (బి) రవూఫ్ 82; పాండ్యా (సి) సల్మాన్ (బి) షాహీన్ 87; జడేజా (సి) రిజ్వాన్ (బి) షాహీన్ 14; శార్దుల్ (సి) షాదాబ్ (బి) నసీమ్ 3; కుల్దీప్ (సి) రిజ్వాన్ (బి) నసీమ్ 4; బుమ్రా (సి) సల్మాన్ (బి) నసీమ్ 16; సిరాజ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (48.5 ఓవర్లలో ఆలౌట్) 266. వికెట్ల పతనం:** 1–15, 2–27, 3–48, 4–66, 5–204, 6–239, 7–242, 8–242, 9–261, 10–266. **బౌలింగ్:** షాహీన్ అఫ్రిది 10–2–35–4, నసీమ్ షా 8.5–0–36–3, రవూఫ్ 9–0–58–3, షాదాబ్ 9–0–57–0, నవాజ్ 8–0–55–0, సల్మాన్ 4–0–21–0.

టాటా స్టీల్ ఇండియా చెస్ చాంప్ దివ్య



కోల్‌కతా: టాటా స్టీల్ ఇండియా చెస్ మహిళల ర్యాపిడ్ టోర్నమెంట్‌లో ఫేవరెట్స్‌ను బోల్తా కొట్టిస్తూ భారత యువతార దివ్య దేశ్‌ముఖ్ చాంపియన్‌గా అవతరించింది. మహారాష్ట్రకు చెందిన 17 ఏళ్ల దివ్య నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత ఏడు పాయింట్లతో అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. శనివారం జరిగిన చివరి మూడు గేముల్లో దివ్యకు మిశ్రమ ఫలితాలు లభించాయి. అనా ఉషెనినా (ఉక్రెయిన్)తో జరిగిన ఏడో గేమ్‌ను దివ్య 30 ఎత్తుల్లో 'డ్రా' చేసుకుంది. పొలీనా షువలోవా (రష్యా)తో జరిగిన ఎనిమిదో గేమ్‌లో దివ్య 41 ఎత్తుల్లో ఓడిపోయింది. చివరిదైన తొమ్మిదో గేమ్‌లో దివ్య 51 ఎత్తుల్లో భారత స్టార్ కోనేరు హంపిపై సంచలన విజయం సాధించి టైటిల్‌ను ఖరారు చేసుకుంది. జు వెన్‌జున్ (చైనా; 6.5 పాయింట్లు) రన్నరప్‌గా, షువలోవా 5.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4.5 పాయింట్లతో నాలుగో స్థానాన్ని దక్కించుకోగా, వంతిక అగర్వాల్ ఐదో స్థానంలో, కోనేరు హంపి ఆరో స్థానంలో, సవితాశ్రీ ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఇదే వేదికపై నేడు, రేపు బ్లిట్జ్ ఫార్మాట్‌లో టోర్నీ జరుగుతుంది.

నేడు అఫ్గాన్‌తో బంగ్లా కీలక పోరు

లాహోర్: ఆసియా కప్ క్రికెట్ టోర్నీలో బంగ్లాదేశ్ నేడు అఫ్గానిస్తాన్‌తో కీలక పోరుకు సిద్ధమైంది. గ్రూప్ 'బి' నుంచి సూపర్–4కు ముందంజ వేయాలంటే బంగ్లాదేశ్ ఇందులో తప్పక గెలవాల్సి ఉంటుంది. తొలి మ్యాచ్‌లో పేలవమైన బ్యాటింగ్‌తో శ్రీలంక చేతిలో బోల్తా పడిన షకీబుల్ బృందం అఫ్గాన్‌తో జరిగే పోరులో పుంజుకోవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు యేటికేడు రాటుదేలుతున్న అఫ్గానిస్తాన్ తమదైన రోజున ఎంతటి ప్రత్యర్థినైనా కంగుతినిపించగలదు. ఇదే నమ్మకంతో ఆదివారం జరిగే తమ తొలి మ్యాచ్‌లో శుభారంభం ఇవ్వాలనే లక్ష్యంతో అఫ్గాన్ బరిలోకి దిగనుంది.

గట్టెక్కిన జొకోవిచ్



- ఐదు సెట్‌ల పోరులో నెగ్గిన సెర్బియా స్టార్
- 16వసారి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి
- వొజ్నియాకి ముందంజ

న్యూయార్క్: కెరీర్‌లో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంగా యూఎస్ ఓపెన్‌లో బరిలోకి దిగిన సెర్బియా టెన్నిస్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్ ఆ దిశగా మరో అడుగు వేశాడు. తొలి రెండు రౌండ్‌లలో అలవోకగా నెగ్గిన జొకోవిచ్‌కు మూడో రౌండ్‌లో తన దేశానికే చెందిన లాస్లో జెరె నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. తొలి రెండు సెట్‌లను చేజార్చుకున్న జొకోవిచ్ 2006 తర్వాత యూఎస్ ఓపెన్‌లో మూడో రౌండ్‌లోనే ఇంటిదారి పడతాడా అనే సందేహం కలిగింది. అయితే అపార అనుభవం కలిగిన ఈ మాజీ చాంపియన్ పట్టుదలతో పోరాడి తేరుకున్నాడు. వరుసగా మూడు సెట్‌లను సొంతం చేసుకొని ఈ టోర్నీలో వరుసగా 16వసారి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. 3 గంటల 45 నిమిషాలపాటు జరిగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్‌లో రెండో సీడ్ జొకోవిచ్ 4–6, 4–6, 6–1, 6–1, 6–3తో ప్రపంచ 38వ ర్యాంకర్ లాస్లో జెరెపై గెలుపొందాడు. ఈ పోరులో 12 ఏస్‌లు సంధించిన జొకోవిచ్ ప్రత్యర్థి సర్వీస్‌ను ఏడుసార్లు బ్రేక్ చేశాడు. నెట్ వద్దకు 32 సార్లు దూసుకొచ్చి 21 సార్లు పాయింట్లు గెలిచాడు. 34 విన్నర్స్ కొట్టిన అతను 36 అనవసర తప్పిదాలు కూడా చేశాడు. మరోవైపు తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా), పదో సీడ్ టియాఫో (అమెరికా) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో ఫ్రిట్జ్ 6–1, 6–2, 6–0తో మెన్‌సిక్ (చెక్ రిపబ్లిక్)పై, టియాఫో 4–6, 6–2, 6–3, 7–6 (8/6)తో 22వ సీడ్ మనారినో (ఫ్రాన్స్)పై నెగ్గారు.

8 గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ మ్యాచ్‌ల్లో తొలి రెండు సెట్‌లను కోల్పోయాక ఆ తర్వాత వరుసగా మూడు సెట్‌లను దక్కించుకొని విజయం అందుకోవడం జొకోవిచ్‌కిది ఎనిమిదోసారి కావడం విశేషం. గత ఏడాది వింబుల్డన్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో ఇటలీ ప్లేయర్ యానిక్ సినెర్‌పై కూడా జొకోవిచ్ ఈ తరహాలోనే గెలిచాడు.

నాలుగో సీడ్ రిబాకినాకు షాక్





మహిళల సింగిల్స్‌లో మరో సంచలనం నమోదైంది. గత ఏడాది వింబుల్డన్ చాంపియన్, ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ రన్నరప్ రిబాకినా (కజకిస్తాన్) మూడో రౌండ్‌లోనే నిష్క్రమించింది. 30వ సీడ్ సొరానా క్రిస్టియా (రొమేనియా) 2 గంటల 48 నిమిషాల్లో 6–3, 6–7 (6/8), 6–4తో ప్రపంచ నాలుగో ర్యాంకర్ రిబాకినాను బోల్తా కొట్టించి 15వ ప్రయత్నంలో యూఎస్ ఓపెన్‌లో తొలిసారి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. 'వైల్డ్ కార్డు'తో బరిలోకి దిగిన ప్రపంచ మాజీ నంబర్‌వన్, డెన్మార్క్ స్టార్ వొజ్నియాకి తన జోరు కొనసాగిస్తోంది. మూడో రౌండ్‌లో వొజ్నియాకి గంటా 58 నిమిషాల్లో 4–6, 6–3, 6–1తో జెన్నిఫర్ బ్రేడీ (అమెరికా)ను ఓడించి 2016 తర్వాత ఈ టోర్నీలో మరోసారి ప్రిక్వార్టర్ ఫైనల్ చేరింది. అమెరికా టీనేజ్ స్టార్, ఆరో సీడ్ కోకో గాఫ్ రెండోసారి ఈ టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. మూడో రౌండ్‌లో గాఫ్ 3–6, 6–3, 6–0తో 32వ సీడ్ ఎలీజ్ మెర్‌టెన్స్ (బెల్జియం)పై గెలిచింది. రెండో సీడ్ సబలెంకా (బెలారస్), 13వ సీడ్ దరియా కసత్‌కినా (రష్యా) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్ చేరారు. మూడో రౌండ్‌లో సబలెంకా 6–1, 6–1తో క్లారా బురెల్ (ఫ్రాన్స్)పై, దరియా 6–3, 6–4తో గ్రీట్ మినెన్ (బెల్జియం)పై గెలిచారు.

ఆసియా క్రీడలకు ఇషా సింగ్, కైనన్





న్యూఢిల్లీ: ఈనెలలో జరిగే ఆసియా క్రీడల్లో, వచ్చే నెలలో జరిగే ఆసియా చాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత షూటింగ్ జట్లను ప్రకటించారు. హైదరాబాద్‌కు చెందిన పిస్టల్ షూటర్ ఇషా సింగ్, ట్రాప్ షూటర్ కైనన్ చెనాయ్ ఈ రెండు మెగా ఈవెంట్‌లలో భారత జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఆసియా క్రీడలు ఈనెల 23 నుంచి అక్టోబర్ 8 వరకు చైనాలోని హాంగ్జౌలో... ఆసియా చాంపియన్‌షిప్ అక్టోబర్ 22 నుంచి నవంబర్ 2 వరకు కొరియాలోని చాంగ్వాన్‌లో జరుగుతాయి. ఆసియా చాంపియన్‌షిప్ ద్వారా 24 ఒలింపిక్ బెర్త్‌లు ఖరారవుతాయి. ఇప్పటికే భారత్‌కు ఏడు ఒలింపిక్ బెర్త్‌లు లభించాయి.

హాకీ ఫైవ్స్ విజేత భారత్



షూటౌట్‌లో పాక్‌పై గెలుపు

సలాలా (ఒమన్): ఆసియా కప్ హాకీ ఫైవ్స్ టోర్నమెంట్‌లో భారత పురుషుల హాకీ జట్టు విజేతగా నిలిచింది. ఐదుగురు సభ్యులు ఆడే ఈ టోర్నీని ఈ ఏడాదే ప్రారంభించగా... శనివారం జరిగిన ఫైనల్లో భారత్ 'షూటౌట్'లో 2–0తో పాకిస్తాన్‌పై గెలిచింది. చాంపియన్‌గా నిలిచిన భారత్ వచ్చే ఏడాది జరిగే హాకీ ఫైవ్స్ ప్రపంచకప్‌కు అర్హత సంపాదించింది. తుదిపోరులో నిర్ణీత సమయంలో రెండు జట్లు 4–4తో సమంగా నిలిచాయి. భారత జట్టులో మొహమ్మద్ రహీల్ (19వ, 26వ ని.లో), జుగ్‌రాజ్ సింగ్ (7వ ని.లో), మణిందర్ సింగ్ (10వ ని.లో) గోల్స్ చేశారు. పాక్ తరఫున రెహ్మాన్ (5వ ని.లో), అబ్దుల్ (13వ ని.లో), హయత్ (14వ ని.లో), అర్షద్ (19వ ని.లో) గోల్ చేశారు. విజేతగా నిలిచిన భారత జట్టులోని సభ్యులకు రూ. 2 లక్షలు చొప్పున, శిక్షణ సహాయక సిబ్బందికి రూ. ఒక లక్ష చొప్పున హాకీ ఇండియా నగదు పురస్కారం ప్రకటించింది.

సెయింజ్‌కు 'పోల్'

నేడు ఇటలీ గ్రాండ్‌ప్రి



మోంజా: ఫార్ములావన్ సీజన్‌లో భాగంగా ఇటలీ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్‌లో ఫెరారీ డ్రైవర్ కార్లోస్ సెయింజ్ 'పోల్ పొజిషన్' సాధించాడు. శనివారం జరిగిన క్వాలిఫయింగ్‌లో సెయింజ్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను ఒక నిమిషం 20.294 సెకన్లలో ముగించాడు. తద్వారా నేడు జరిగే ప్రధాన రేసును సెయింజ్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. ఈ సీజన్‌లో సెయింజ్‌కిది తొలి పోల్ పొజిషన్ కావడం విశేషం. రికార్డుస్థాయిలో వరుసగా పదో విజయంపై దృష్టి సారించిన రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ వెర్‌స్టాపెన్ రెండో స్థానం నుంచి రేసును మొదలుపెడతాడు. ఒకవేళ నేటి రేసులో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిస్తే ఫార్ములావన్ చరిత్రలో ఒకే సీజన్‌లో వరుసగా 10 విజయాలు సాధించిన తొలి డ్రైవర్‌గా ప్రపంచ రికార్డు సృష్టిస్తాడు. ఫెరారీకి చెందిన లెక్‌లెర్క్ మూడో స్థానం నుంచి రేసును ఆరంభిస్తారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 13 రేసులు జరగ్గా అన్నింటా రెడ్‌బుల్ డ్రైవర్లే విజేతలుగా నిలిచారు. వెర్‌స్టాపెన్ 11 రేసుల్లో, పెరెజ్ రెండు రేసుల్లో నెగ్గారు.

మెరిసిన బెయిర్‌స్టో, బ్రూక్, అట్కిన్సన్

రెండో టి20లోనూ ఇంగ్లండ్ గెలుపు


అట్కిన్సన్

మాంచెస్టర్: ఓపెనర్ బెయిర్‌స్టో (60 బంతుల్లో 86 నాటౌట్; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు), మిడిలార్డర్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (36 బంతుల్లో 67; 5 ఫోర్లు, 5 సిక్సర్లు) చెలరేగడంతో న్యూజిలాండ్‌పై వరుసగా రెండో టి20లోనూ ఇంగ్లండ్ జయభేరి మోగించింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక ముగిసిన ఈ మ్యాచ్‌లో బట్లర్ బృందం 95 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీస్కోరు చేసింది. టాపార్డర్‌లో జాక్స్ (19), మలాన్ (0) నిరాశపరచగా, బెయిర్‌స్టో, బ్రూక్ మూడో వికెట్‌కు వేగంగా 131 పరుగులు జోడించారు. సోధికి 2 వికెట్లు దక్కాయి. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన కివీస్ 13.5 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. సీఫర్ట్ (31 బంతుల్లో 39; 4 ఫోర్లు), ఫిలిప్స్ (17 బంతుల్లో 22; 3 ఫోర్లు) మినహా ఇంకెవరు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయారు. తొలి అంతర్జాతీయ టి20 మ్యాచ్ ఆడిన గస్ అట్కిన్సన్ (4/20) నిప్పులు చెరిగాడు. ఇన్నింగ్స్ 14వ ఓవర్ వేసిన అట్కిన్సన్ ఐదు బంతుల్లో సీఫర్ట్, కెప్టెన్ సౌతీ (8), ఫెర్గూసన్ (0) వికెట్లను పడగొట్టాడు. ఆదిల్ రషీద్‌కు 2 వికెట్లు దక్కాయి. నాలుగు టి20ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2–0తో ఆధిక్యంలో ఉండగా... నేడు మూడో మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లో జరుగుతుంది.

పీకేఎల్ వేలం వాయిదా

ముంబై: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) పదో సీజన్ కోసం ఆటగాళ్ల వేలం వాయిదా పడింది. ఆసియా క్రీడల కోసం భారత జట్లను సిద్ధం చేస్తున్న సమయంలో వేలం సరికాదని భారత అమెచ్యూర్ కబడ్డీ సమాఖ్య (ఏకేఎఫ్ఐ) విజ్ఞప్తి మేరకు నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పదో సీజన్ పీకేఎల్‌కు ముందు ఈ నెల 8, 9 తేదీల్లో వేలం నిర్వహించేందుకు మషాల్ స్పోర్ట్స్ ఏర్పాట్లు చేసుకుంది. మరోవైపు ఆసియా ఈవెంట్ కోసం పురుషుల, మహిళల జాతీయ జట్లను ఏకేఎఫ్ఐ సన్నద్ధం చేస్తోంది. దీంతో ఆటగాళ్ల వేలాన్ని వాయిదా వేయాలని ఏకేఎఫ్ఐ ప్రొ కబడ్డీ నిర్వాహక సంస్థ మషాల్ స్పోర్ట్స్‌ను కోరడంతో అంగీకరించింది.

ఆసీస్‌దే టి20 సిరీస్

రెండో టి20లోనూ ఓడిన దక్షిణాఫ్రికా



డర్బన్: సఫారీ పర్యటనలో ఆస్ట్రేలియా మరో మ్యాచ్ మిగిలుండగానే 2–0తో టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక ముగిసిన రెండో టి20లో ఆసీస్ ఎనిమిది వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ముందుగా ఆతిథ్య దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఆరంభంలో ఓపెనర్ బవుమా (17 బంతుల్లో 35; 6 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. కానీ మరో ఓపెనర్ హెండ్రిక్స్ (3), వాన్‌డర్ డసెన్ (6), బ్రెవిస్ (0) ఆసీస్ బౌలర్లను ఎదుర్కోలేకపోయారు. కెప్టెన్ మార్క్‌రమ్ (38 బంతుల్లో 49; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించగా, స్టబ్స్ (20 బంతుల్లో 27; 3 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడాడు. అబాట్, ఎలిస్ చెరో 3 వికెట్లు తీశారు. అనంతరం ఆస్ట్రేలియా 14.5 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ మాథ్యూ షార్ట్ (30 బంతుల్లో 66; 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ మిచెల్ మార్ష్ (39 బంతుల్లో 79 నాటౌట్; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. ఇద్దరు రెండో వికెట్‌కు 7.3 ఓవర్లలోనే 100 పరుగులు జోడించారు. నేడు ఇదే వేదికపై ఆఖరి టి20 జరుగుతుంది.

మోహన్ బగాన్ X ఈస్ట్ బెంగాల్

నేడు డ్యూరాండ్ కప్ టైటిల్ సమరం

కోల్‌కతా: భారత ఫుట్‌బాల్‌లో ప్రతిష్టాత్మక టోర్నీల్లో ఒకటైన డ్యూరాండ్ కప్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. సాల్ట్‌లేక్ స్టేడియంలో నేడు జరిగే తుది పోరులో చిరకాల ప్రత్యర్థులైన మోహన్ బగాన్, ఈస్ట్ బెంగాల్ తలపడనున్నాయి. చివరిసారిగా 2000లో డ్యూరాండ్ కప్ నెగ్గిన మోహన్ బగాన్ ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ట్రోఫీని అందుకోవాలని పట్టుదలగా ఉంది. ఈస్ట్ బెంగాల్ చివరిసారిగా 2004లో ఈ టైటిల్ గెలుచుకుంది. 2004 డ్యూరాండ్ కప్ ఫైనల్లో ఈ రెండు జట్లే తలపడగా...ఈస్ట్ బెంగాల్ 2–1తో మోహన్‌బగాన్‌ను ఓడించింది. భారత దేశవాళీ ఫుట్‌బాల్‌లో దిగ్గజాలైన ఈ రెండు జట్ల మధ్య జరిగే తుది సమరాన్ని వీక్షించేందుకు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు హాజరయ్యే అవకాశం ఉంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కుల పట్టింపులేదు: 2వ పెళ్లి/ 39yrs/Govt ఎంప్లాయ్ 2,30,000/- (pm) కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడిన అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. (పిల్లలు ఉన్న OK) సంప్ర: 7386550413/ 9133715309 [H-788671]

ముదిరాజ్/M.Tech / C.Govt / Asst. ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/60,000/-PM/6' ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-14710]

SC హిందూ మాదిగ/M.Sc/Govt.ట్యాక్స్ ఆఫీసర్/ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept/80,000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 9963410191 [HA-14710]

రెడ్డి/32y/5'8"/ B.Tech/ 80K pm/ 2 Lakhs pm వరుడికి వధువు కావలెను. Ph: 7396608019 / 8897213126 [H-189393]

రెడ్డి/36y/5'6"/ బిజినెస్/60K pm వరుడికి మిడిల్‌క్లాస్ అమ్మాయి కావలెను. Ph: 8019484384 / 8897213126 [H-189393]

బ్రాహ్మణ/2వ పెళ్లి/గుడ్ లుకింగ్/43/ 5'10"/MBA, BE/SWE/4 Lakhs. PM/ కోట్ల ఆస్తి గల వరునికి 1st మ్యారేజ్ వధువు కావలెను. Ph: 9515349877, 8367619529 [HA-14713]

పద్మశాలి/కట్న ప్రసక్తిలేదు/ గుడ్ లుకింగ్/ వయస్సు:29/5'10"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ కోట్ల ఆస్తి/1L pm/ GoodFamily గల వరుడికి వధువు కావలెను. Ph: 8367619529 [H-788947]

యాదవ (కురుమ)/Good Looking/ కట్న ప్రసక్తిలేదు/వయస్సు: 28/5'9"/B.Tech/S/ware Job/ 1L pm/ కోట్ల ఆస్తి/ గుడ్ ఫ్యామిలీ గల వరుడికి వధువు కావలెను. Ph: 8367619529 [H-788947]

కుల పట్టింపులేదు (OC)/Good Looking/ 2వ పెళ్ళి/ పిల్లలు లేరు/ వయస్సు: 32/ఎత్తు: 5'9"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/1L pm/ కోట్ల ఆస్తి/ గుడ్ ఫ్యామిలీ గల వరుడికి వధువు కావలెను. Ph: 8367619529 [H-788947]

SC మాల & క్రిస్టియన్/M.Tech, (NIT)/ Govt.A.E.E/ట్రాన్స్‌కో/12 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-14713]

SC మాల/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt.ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్/80,000/-PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14713]

కమ్మ: 2వ పెళ్లి/ పిల్లలు లేరు/ 35/5'8"/ B.Com/Govt ఎంప్లాయి/ 35000/- PM/ 3Cr. ప్రాపర్టీ గల అబ్బాయికి అమ్మాయి కావలెను. Ph: 9441039962 [H-14712]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 6', Microsoft, SWE, 200 K, Rich, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", SWE, 140 K, 35 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE BITS, 28, 5' 5", SWE, 30 L P/A, 20 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", Engineer, 300 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 10", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MD, 24, 5' 2", Doctor, 50 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 5", SWE, 120 K, Rich Family, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 31, 5' 11", SWE, 150 K, 80 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Sr Cloud Engineer, 170 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE, MBA (IIM), 29, 6' 1", Sr Consultant, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, PG, 29, 5' 9", 50 L P/A, Rich, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (NIT), MBA, 25, 5' 5", 12 L P/A, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 23, 5' 5", SWE, 75 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 3", Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MDS, 27, 5' 7", Dentist, 2 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

RA: మరాఠ క్షత్రియ/ కులప్రసక్తి లేదు/ 35/5'7"/B.Tech/ 60,000/- pm/ వరుడికి తగిన వధువు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ సంప్ర: 8500557550 [H-14712]

క్రిస్టియన్ మాల: కట్న ప్రసక్తిలేదు/ 28/ 5'10"/ B.Tech/ Govt. ఎలక్ట్రికల్ A.E/ ఎలక్ట్రికల్ Dept/1Laksh pm. అందమైన వరునికి వధువు కావలెను. Ph:6309258463 [H-14712]

రజక: ఏకైక కుమారుడు/ B.Tech/ C.Govt. Asst. ఇంజనీర్ /ONGC/ 1Lakh. PM/ 5'6" ఎత్తు/30 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [H-14712]

యాదవ: కట్నప్రసక్తి లేదు/ M.Tech/ C.Govt. సైంటిఫిక్ ఆఫీసర్ /NPCIL/ 14Lakh. PA/ 5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529, 9912280929 [H-14712]

కులపట్టింపు లేని : బిజినెస్/Pvt Job, Good Salary గల వరునికి కుల పట్టింపులేని 1వ, 2వ వధువు కావలెను. డైరెక్ట్ నో బ్రోకర్స్, Ph: 9392001961 [H-788411]

కమ్మ, 100 కోట్లు ఆస్తి, BE, MBA, 40, 5'9" వరునకు అందము, గుణము కలిగిన వధువు కావలెను. www.rohinimarriagelines.com Free Registration 94407 85888. (W) [B-946]

1 వ పెళ్లి/30, 1L.PM & 2వ పెళ్లి/36Y/కుల పట్టింపు లేదు/2L.PM, బాగా స్థిరపడిన వరునికి వధువు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర: 7386429819, 8520829819 [HA-13700]

MBA Post Graduate 39 years Hyderabad based Hindu Groom Looking for Educated Bride. First Marriage Annulled. No Children Born and Brought up in Hyderabad Caste: Vanniyar BC-A Call/Whatsapp: 8428420544 Caste No Bar (SC/ST Please Excuse) [WB-23948]

★

38 ఏళ్ల విడాకులు తీసుకున్న అబ్బాయి, 5'10 అడుగులు, ప్రభుత్వ ఉద్యోగం, అందంగా కనిపించే అమ్మాయి కోసం వెతుకుతున్నాడు, Caste No Bar (080-69070619) [HA-05045]

క్రిస్టియన్/2nd మ్యారేజ్/30 సం॥/ 5'7"/ ప్రవేట్ జాబ్/జీతం : 25వేలు నెలకి. డిగ్రీ వరుడుకు వధువు కావలెను. Ph: 6305224045 [HA-30368]

★★

డైరెక్ట్, కుల కట్న పట్టింపు లేదు, B.Tech, 45Y, 5'9", జాబ్ చేస్తున్న ఒంటరి వరునికి ఏ బాదర బందీ లేని లేటు, విడో, డైవర్సీ 45 సం. లోపు వధువు కావలెను. 95533 54288. [B-788215]

కులపట్టింపు లేదు, M.B.A., 40, 5.8 ఎదుపు, సొంత బిజినెస్, పొలములు, కోట్ల ప్రాపర్టీస్ ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేటు, డైవర్సీ 45 సం॥లలోపు 1, 2వ వధువుకావలెను. (నో బ్రోకర్స్). నం : 9290557696 [B-1210004]

34సం॥/హిందూమాల/ఎం.బిక్/5'.8"/Asst. Manager (U.B.I), Sal: 70k, 2వ పెండ్లి వరునికి ఉద్యోగం/వ్యాపారం చేయుచున్న వధువు కావలెను. పిల్లలు లేని 2వ సంబంధమైనను OK. డైరెక్ట్(నోబ్రోకర్స్) 9247150678, 9989103416 [G-787464]

No Caste bar : 1,2వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను ఇల్లరికం / OK త్వరగా చూసుకునే వారికోసం, మాత్రమే. Ph: W: 7794960803 [H-788411]

రెడ్డి: కుల, ఆస్తిపట్టింపులేదు/బిజినెస్, జాబ్ 5కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించి త్వరగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-788411]

క్రిస్టియన్ మాదిగ/MBBS/Govt. మెడికల్ ఆఫీసర్/65000/-PM/5'5"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు Any Govt., Any PG వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14710]

విశ్వబ్రాహ్మణ/B.Tech / C.Govt.PO/ కెనరా బ్యాంక్/45000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14710]

క్రిస్టియన్ మాల/B.Tech/C.Govt.ఎలక్ట్రికల్ ఇంజినీర్/BHEL/65000/-PM/ 5'5"ఎత్తు/25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14710]

రెడ్డి/ 27y/5'5"/ Fair/ B.Tech/ 1 Lakh p/m వధువుకి వరుడు కావలెను. Ph: 7396608019 / 8897213126 [H-189393]

రెడ్డి/28y/ 5'6"/ M.S/ U.S.A, Reddy/30y/5'6"/MBBS Doctor వధువులకు వరులు కావలెను. Ph: 8019484384 / 8897213126 [H-189393]

రెడ్డి/ 45y/ 5'5"/ Govt. Employee/ 70K pm/ Widow పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. Ph: 8019468462 / 8897213126 [H-189393]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc * 27/5'4"/MBA *28/5'3"/ఇంటర్ *25/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. పురోహితులు & కట్న ప్రసక్తి లేనివారు సంప్ర: 7207634758 [HA-14713]

కాపు (నాయుడు)/కుల పట్టింపులేదు/ చాలా అందమైన/ 2వ పెళ్ళి/ పిల్లలు లేరు/ వయస్సు: 37/ ఎత్తు: 5'4"/గుడ్ జాబ్/ కోట్ల ఆస్తి/ గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [H-788947]

బ్రాహ్మణ/గుడ్ లుకింగ్/35y/ ఎత్తు: 5'4"/MBA/ గుడ్ జాబ్/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 2వ పెళ్లైనా Ok. శాఖ పట్టింపులేదు. Ph: 8367619529 [H-788947]

రెడ్డి/విడో/52y/5'5"/V. Fair/ Govt. (HM)/ సొంత ఇల్లు & రెంట్స్/20 ఎకరాల మాగాణి 2L pm గల సాంప్రదాయమైన వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-788946]

కాపు నాయుడు/ విడో/ 58y/ తెల్లనిఛాయ/ ప్రభుత్వ పెన్షనర్/ 2 ఇళ్ళు గల వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు స్నేహస్వభావం గల వరుడు కావలెను. Ph: 9550629225 [H-788946]

యాదవ/60y/విడో/5'4"/Govt. Rtd/ 80K pm/ సొంత ఇల్లు/ బోర్‌వెల్ బిజినెస్ 1 L pm ఎవరూలేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. Ph: 6303063858 [H-788946]

రెడ్డి/53y/ విడో/ డిగ్రీ/ 5 ఎకరాల ల్యాండ్/ సొంత ఇల్లు/ప్రైవేట్ జాబ్/ 50K pm గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-788946]

బ్రాహ్మణ/విడో/60y/ తెల్లనిఛాయ/ సెంట్రల్ Govt. జాబ్/ 2 వాటాల ఇల్లు/ 3 ఎకరాల పంట పొలం/ వెల్‌సెటిల్డ్ వధువుకి కుల ప్రసక్తిలేని మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 8019324258 [H-788946]

కుల పట్టింపు లేదు/55Yrs/Govt. VRS/ 50,000/-PM/Own House & వ్యవసాయ భూమి గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 7569259489 [HA-14713]

రెండవ పెళ్ళి/విడో/50y/హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/1L PM/Own House (Rents)/45 ఎ॥ ల్యాండ్స్, Well Settled, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 8019928755 [H-788532]

CNB/ డైవర్సీ /31 / 5'5" / Fair / MBA/ బిజినెస్/Own House కోట్ల ప్రాపర్టీ గల పిల్లలులేని వధువుకి తగిన వరుడు కావలెను (Any OC OK) Ph: 9640667754 [H-788532]

కాపు/24y/5'4"/Fair/B.Tech/SWE/22 Lakhs P/A/కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9848226983 [H-788532]

రెడ్డి/28y/5'5"/Fair/B.Tech/M.S./Working in USA/35 Lakhs P/A. కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9553652167 [H-788532]

2వ పెళ్లి: కాపు, 48y/విడో/ఫ్యామిలీ పెన్షనర్, 65000/-PM సొంత ప్రాపర్టీ గల వధువుకు Any FC/BC వరుడు కావలెను. Ph: 9542098659 [H-14712]

క్రిస్టియన్ మాల: 25/5'3"/ B.Tech/ C. Govt. ఆఫీసర్/ ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept/ 60,000/- pm/ అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463. [H-14712]

వాల్మీకి బోయ: B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/ యూనియన్ బ్యాంక్/ 5'3" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861. [H-14712]

రెండోపెళ్లి:63y&61y&59y&58y&56y&54y & 55y &52y&51y49y&48y&46y&44y&42y &41y& 39y &37y&35y&33y&31y&29y & 27y &25y & 24y &" మాసేవ (Since 1998): PH/WA: 9291503949 [H-788411]

రెడ్డి: 2వ పెళ్లి కుల ప్రసక్తిలేదు 40yrs/M.Sc/ Govt. ఆఫీసర్ 3 లక్షలు (pm) 50 కోట్ల ఆస్తి గల పిల్లలు లేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్న & ఇల్లరికం OK) సంప్ర: 8341454870 [H-788411]

కాపు: 30yrs/ కులపట్టింపులేదు/Govt ఎంప్లాయ్ 45k (pm)/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 3 సొంతఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం 1st & 2nd లేట్ మ్యారేజ్ Ok) సంప్ర: 9492081545 [H-788671]

కమ్మ: విడో/53y/5'2"/ప్రాపర్ ఆంధ్ర, Hyd లో సొంత బిజినెస్/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తిప్రసక్తి లేని వరుడు కావలెను. (ఇల్లరికం) వారికే ప్రాధాన్యత (నో బ్రోకర్స్) Ph: 7799083580, 7386660643 [H-788671]

మహేంద్ర/27yrs, 5'4", M.S (Computer)/ SW Engineer కెనడా వీసా గల వధువుకు కెనడా Software (Same Job) వరుడు కావలెను. కులపట్టింపు లేదు. ✆ 98482 42880. [B-788177]

29, 5.3", MNC Job, 50K ముస్లిం సున్నీ వధువునకు Hydలో జాబ్ చేస్తున్న 30-33 సం॥లలోపు SW / MNC (ముస్లిం/దూదేకుల) వరుడు కావలెను. ✆ 86396 56798 [B-66]

1వ పెళ్లి/26, 1L.PM & 2వ పెళ్లి/32Y/కుల పట్టింపులేదు/2.5L.PM, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర:8520829819, 7386429819 [HA-13699]

★

హిందూ/SC/ఆది ఆంధ్ర/ఇంటర్/ 43y/ 5'3"/ లేట్ మ్యారేజ్ వధువుకు Hydలో 40K పైన జీతం జాబ్ ఉన్న అప్పర్‌క్లాస్ 1st మ్యారేజ్ వరుడు కావలెను. Ph: 9502172967 [H-189524]


27 ఏళ్ల కాపు అమ్మాయి, B.Tech/ గ్రాడ్యుయేట్, MNC కంపెనీలో మంచి జీతంతో పని చేస్తోంది, విదేశాల్లో మ్యాచ్ కోసం వెతుకుతోంది, Caste No Bar (080-69070619) [HA-05044]

30 ఏళ్ల అమ్మాయి, HIV+, Caste No Bar హిందూ మతంలో మ్యాచ్ కోసం చూస్తున్నారు (080-69070619) [HA-05043]

★★

బ్రాహ్మణ మరియు రెడ్డి విడో / 58yrs సొంత ఇల్లు గల Govt.ఉద్యోగి పిల్లలు లేని వధువు కి వరుడు కావలెను. సంప్ర: 7989041603, 9000438044. [T-4561]

వరుడు కావలెను



కాపు: 45yrs/5'4"/ కుల పట్టింపులేదు/ ఫెయిర్/PG/ Govt ఎంప్లాయ్ 85K(pm) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-788671]

డైరెక్ట్, కుల కట్న పట్టింపు లేదు, లేటు, విడో, డైవర్సీ, ఒంటరి వధువుకి ఏ బాదర బందీ లేని 30 సం.లోపు ఒంటరి వరుడు కావలెను. ✆ 95533 54288. నో బ్రోకర్స్ [B-788214]

మాల హిందూ, 2nd మ్యాచ్ వయస్సు 38 సం॥, Q: M.Tech జాబ్ నెలకు 80 వేలు జీతం. వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. వరుడు వయసు 40 సం॥లోపువారు. 77949 11019 [R-1935]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీ, విడోస్, విడోయర్స్, పెన్షనర్స్, అన్ని కులాలవారికి త్వరగా కుదుర్చబడును స్త్రీలకు ఫ్రీ. Ph: 7702526428 [H-788532]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14717]

మధుర మ్యారేజెస్ రెడ్డి, కాపు మరియు BC ఇతర కులాల 1వ, 2వ, డాక్టర్, ఇంజనీర్స్, Govt, NRI, సాఫ్ట్‌వేర్, బిజినెస్ & మీరు కోరిన సంబంధాలు చూపబడును. Ph: 8179241956 [H-14712]

కాపు, బలిజ, మున్నూరుకాపు, ఇంజనీర్స్, డాక్టర్స్, గ్రూప్స్, IIM, IIT, బిట్స్, బిజినెస్, హైప్రొఫైల్స్ ప్రత్యేక శ్రద్ధతో చూడబడును. Since: 22Yrs, శ్రీ ప్రియదర్శిని మ్యాట్రిమోని. Ph: 9346344474 [H-14712]

కుల పట్టింపు: లేని అన్ని కులాల వారికి, 1వ/2వ/ లేట్/విడో/ పెన్షనర్స్ స్త్రీలకు & పురుషులకు వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా చూడబడును. సంప్ర: 8374802603 [H-788671]

శ్రావణమాసం-పెళ్లిళ్ల సీజన్. అబ్రాడ్, సాఫ్ట్‌వేర్స్, రిచ్, IAS, IPS, IRS వారికి ఫాస్ట్ సెటిల్మెంట్. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, సంప్రదించండి: 7093722724. [T-1918]

15రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com, Cont ✆ 94418 29644, 9849058673, 9440785888 W [B-945]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd లేట్/విదేశ సంబంధాలకై సం॥ S.నాయుల గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.నారదాగౌడ్, Ph: 8790690909 [H-788938]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-10225]

గంగపుత్రుల పెళ్లి సంబంధాలకైబెస్త, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & ఇతరత్రా. శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు. అంబర్‌పేట్, Hyd. Ph: 9000541008 [H-189411]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-500]

సాయిలక్ష్మీ మ్యారేజెస్: కమ్మ, కాపు, రెడ్డి, ఆర్య వైశ్యులకు, డాక్టర్స్ & సాఫ్ట్‌వేర్స్, బిజినెస్, Govt హైలెవెల్. 1, 2వ లేట్, దేశ విదేశ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. సంప్ర: 7702394334 [G-751547]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: 1800/- for 4 Lines (Chennai + Bengaluru + Delhi + Mumbai) 465/- Extra Line

Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line

Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line

* Color 25% Extra

గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

హైదరాబాద్ : 99122 25453 | వరంగల్ : 99516 02872
మెదక్ : 99122 25456 | నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 | మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 | ఖమ్మం : 99516 02868

Cell : 9912225453, umail2sakshi.ads@sakshi.com

మహిళలకు కోట్లాది రూపాయలిస్తా..

- సంక్షేమ పథకాల అమలుపై బూత్ కమిటీ సంతకాలతో గ్యారెంటీ పత్రాలిస్తా..
- టీడీపీ అధినేత చంద్రబాబు



కాకినాడ రూరల్: దసరాకు పూర్తి స్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. కాకినాడ జిల్లా అచ్చంపేట జంక్షన్ సమీపంలో శనివారం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పరిధిలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల జోన్-2 సమావేశం నిర్వహించారు. చంద్రబాబు మాట్లాడుతూ టెక్నాలజీని మనం తెచ్చామని, దానిని అనుసంధానం చేసుకుని పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొస్తే సంక్షేమ పథకాలకు కోత పడుతుందని, నిత్యావసరాల ధరలు పెరుగుతాయని ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్రంలో రైతులు మొదలుకుని ఎవ్వరూ ఆనందంగా లేరని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోందన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చేలా సంపద సృష్టించే పార్టీ తెలుగుదేశమని, రాష్ట్రంలో మహిళలకు కోట్లాది రూపాయలు ఇస్తానని చంద్రబాబు చెప్పారు. సంక్షేమ పథకాల అమలుపై తనతో పాటు బూత్ కమిటీ సంతకాలతో గ్యారంటీ పత్రం ఇస్తామన్నారు. తనపై ఎంక్వాయిరీలు వేస్తున్నారని, ఏమీ పీకలేకపోయారని చెప్పారు.

ఎట్టకేలకు వానలు!

మూడు రోజులు విస్తారంగా వర్షాలు

సాక్షి, విశాఖపట్నం: చాలా రోజుల తర్వాత రాష్ట్రంలో మళ్లీ వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. నెల రోజులుగా హిమాలయాల్లోనే తిష్ట వేసిన రుతుపవన ద్రోణి అక్కడి నుంచి దక్షిణాదికి మారడం, విదర్భ నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ఒక ద్రోణి, దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి కర్ణాటక వరకు ఒక ఉపరితల ఆవర్తనం, ఉత్తర అంతర్గత తమిళనాడులో సముద్ర మట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నాయి. వీటి ఫలితంగా శనివారం నుంచి రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. రానున్న మూడు రోజులు ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శనివారం వెల్లడించింది. అదే సమయంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు సంభవించవచ్చని తెలిపింది.

సాధారణంగా ఆగస్టు నెలలో రుతుపవనాలు చురుగ్గా ఉండి, వర్షాలు విస్తారంగా కురుస్తాయి. అయితే, ఈ ఆగస్టు నెల ఆరంభం నుంచి వర్షాలు ముఖం చాటేశాయి. ఒకట్రెండు చోట్ల అదీ స్వల్పంగానే వర్షాలు కురిశాయి. వర్షాలు కురవాలంటే అల్పపీడన ద్రోణులు గానీ, ఉపరితల ఆవర్తనాలు గానీ, బంగాళాఖాతంలో అల్పపీడనాలు గానీ ఏర్పడాలి. వాటివల్ల నైరుతి రుతుపవనాలు చురుకుదనం సంతరించుకుంటాయి. కానీ దాదాపు నెల రోజులుగా ద్రోణులు, ఆవర్తనాల జాడ లేదు. వర్షాలకు దోహదపడే నైరుతి రుతుపవనాల ద్రోణి కూడా మూడు వారాలకు పైగా దక్షిణాది వైపునకు రాకుండా హిమాలయాల ప్రాంతంలోనే ఉండిపోయింది. వీటన్నిటి కారణంగా రాష్ట్రంలో



వర్షాలు కురవలేదు. ఆగస్టు నెల వర్షపాతం సాధారణంకంటే 54 శాతం, నైరుతి రుతుపవనాల సీజను ప్రారంభం నుంచి ఆగస్టు ఆఖరు వరకు చూస్తే 25 శాతం తక్కువగా నమోదైంది. ఈ తరుణంలో రుతుపవన ద్రోణిలో కదలిక రావడం, ఆవర్తనాల ప్రభావంతో వర్షాలు కురిసేందుకు తగిన వాతావరణం ఏర్పడింది. దాదాపు నెలరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు, ప్రజలకు ఈ వానలు ఎంతగానో ఊరట కలిగించనున్నాయి.

టీవీ5 చానల్‌ను బ్యాన్ చేయాలి


- మహిళలను నీచంగా మాట్లాడి క్షమాపణ చెప్పరా?
- ఇదేంటని నిలదీసినందుకు నన్ను చంపుతానంటారా?
- పోసాని కృష్ణమురళి ఆగ్రహం

సాక్షి, అమరావతి: జర్నలిజం విలువలు దిగజార్చేలా సమాజంలోని మహిళలను అసభ్య పదజాలంతో కించపరుస్తున్న టీవీ5 చానల్‌ను వెంటనే నిషేధించాలని ఏపీ చలనచిత్ర, టీవీ నాటక రంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి కోరారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీవీ5 చైర్మన్ బీఆర్ నాయుడు ప్రోద్బలంతో న్యూస్ రీడర్ సాంబశివరావు సినిమా ఇండస్ట్రీలోని మహిళలను నీచమైన వ్యాఖ్యలతో అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దిగజారుడు జర్నలిజాన్ని ఖండించినందుకు తనను చంపుతానని సాంబశివరావు బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు బూతులతో సమాజాన్ని ప్రశ్నించే హక్కును ఏ రాజ్యాంగం, ఏ న్యాయస్థానం ఇచ్చిందని నిలదీశారు. ఆడపడుచులకు టీవీ5 క్షమాపణ చెప్పేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటానన్నారు. 'బీఆర్ నాయుడు పెద్ద దొంగ. టీవీ5 చానల్ పెట్టేముందు ఓ వ్యక్తి దగ్గరకు వెళ్లి సాయం అడిగారు. ఆయన రూ.30 కోట్లు ఇచ్చి చానల్ పెట్టుకోమన్నారు. కొన్నేళ్ల తర్వాత సదరు వ్యక్తి డబ్బులు తిరిగి అడిగినందుకు అంతు చూస్తామంటూ బెదిరించాడు. మరో వడ్డీ వ్యాపారి దగ్గర రూ.12 కోట్లు తీసుకుని.. డబ్బులు అడిగితే.. తుపాకీతో చంపుతానని భయపెట్టారు. పెట్రోల్ బంకుల్లో పనిచేసుకునే సాంబశివరావు ఆనాడు వైఎస్సార్ పుణ్యంతో ఈ స్థాయికి వచ్చాడు. మహిళలను తిట్టేవాళ్లంటే నాయుడికి ఎంతో ఇష్టం. తన వెనుక బూతులు తిట్టే లోకేశ్, చంద్రబాబు ఉన్నారనే ధైర్యంతో రెచ్చిపోతూ ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నారు. వీళ్ల ఉచ్చం నీచం లేని వ్యక్తులు' అంటూ పోసాని ఆగ్రహం వ్యక్తం చేశారు.


స్మార్ట్ మీటర్లతో రైతుపై పైసా భారం పడదు

పకడ్బందీగా వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం అమలు


- అన్నదాతలకు విద్యుత్‌పై హక్కు కోసం స్మార్ట్ మీటర్లు
- బిల్లులో ఒక్క రూపాయి కూడా రైతు జేబు నుంచి చెల్లించక్కర్లేదు
- ప్రతి నెలా ప్రత్యేక రైతు బ్యాంకు ఖాతాలో ప్రభుత్వమే జమ చేస్తుంది
- వ్యవసాయ స్మార్ట్ మీటర్ల ఖర్చూ ప్రభుత్వమే భరిస్తుంది
- రక్షణ పరికరాలతో మోటార్లకు జీవితకాలం పెంపు.. రైతులకు భద్రత
- 'సాక్షి'తో విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు పృథ్వీతేజ్, పద్మాజనార్థనరెడ్డి, సంతోషరావు



పృథ్వీతేజ్



పద్మాజనార్ధనరెడ్డి



సంతోషరావు

సాక్షి, అమరావతి: రైతులకు పగటి పూట 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన పథకమే డాక్టర్ వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం. ఈ పథకం క్రింద రైతులు వ్యవసాయ విద్యుత్‌కు చెల్లించాల్సిన బిల్లుల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని, ఆ బిల్లు మొత్తాన్ని నగదు బదిలీ (డీబీటీ) ద్వారా ప్రత్యేక రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల సీఎండీలు ఐ.పృథ్వీతేజ్, జె.పద్మాజనార్థనరెడ్డి, కె.సంతోషరావు చెప్పారు. స్మార్ట్ మీటర్లపై అపోహలను తొలగిస్తూ వాటి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను సాంకేతిక అంశాల ఆధారంగా వారు 'సాక్షి' ప్రతి నిధికి వివరించారు. వారు తెలిపిన పూర్తి వివరాలు..



రైతులకు పైసా ఖర్చు లేదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం అమలుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వ్యవసాయ సర్వీసులకు స్మార్ట్ ఎనర్జీ మీటర్లను అమర్చాలని ఆదేశించింది. వినియోగం ఆధారంగా వ్యవసాయ సబ్సిడీ మొత్తం రైతు బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుంది. ఆ తర్వాత అంతే మొత్తం డిస్కంలకు స్వయంచాలకంగా బదిలీ అవుతుంది. వ్యవసాయ సర్వీసులకు మీటర్ల ఖర్చును సబ్సిడీగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకం ప్రస్తుతం ఉచిత విద్యుత్ పొందుతున్న అందరు రైతులకు (వ్యవసాయ వినియోగదారులకి) వర్తిస్తుంది. రైతులు జేబు నుండి ఒక్క పైసా చెల్లించవలసిన అవసరం లేదు. ప్రస్తుతం ఏ విధంగా ఉచిత విద్యుత్ పొందుతున్నారో, అదే విధంగా ఇక మీదట కూడా పొందుతారు. అలాగే తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ వినియోగానికి ఎటువంటి పరిమితి లేదు. వినియోగించిన యూనిట్ల బిల్లు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే వినియోగదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. మీటరు బిగించడానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. మీటరు మరమ్మతు ఖర్చులు పూర్తిగా విద్యుత్ కంపెనీలే భరిస్తాయి. మీటర్లు కాలిపోయినా, పనిచేయకపోయినా లేదా దొంగతనానికి గురైనా, వాటికి అయ్యే ఖర్చును విద్యుత్ కంపెనీలు భరిస్తాయి. మొదటిసారైనా, తర్వాత అయినా మొత్తం ఖర్చు విద్యుత్ కంపెనీలదే. రైతులపై పైసా భారం ఉండదు.

రక్షణ పరికరాలతో లాభాలు

వ్యవసాయ విద్యుత్ మీటర్‌తో పాటు ఏర్పాటు చేస్తున్న భద్రతా ఉపకరణాలతో అనేక ప్రయోజనాలున్నాయి. ఇందులో ఉండే కెపాసిటర్, వోల్టేజి హెచ్చు తగ్గులను నివారించి వ్యవసాయ విద్యుత్ మోటారు జీవితకాలాన్ని పెంచుతుంది. మోటారు పనితనం మెరుగవుతుంది. వ్యవసాయ విద్యుత్ మోటారు స్టార్టర్, మోటారు వైండింగ్, అనుసంధానించిన వైర్లలో వచ్చిన లోపాలతో మోటారు కాలిపోవడం గాని, షార్ట్ సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ కావడం గాని జరగకుండా కాన్ఫిగరేషన్ కంట్రోల్ బోర్డ్ (సీసీబీ) కాపాడుతుంది. వర్షాలకు తడిసినప్పుడు ఇనుప బాక్స్‌ల ద్వారా కలిగే విద్యుత్ ప్రమాదాలను షీట్ మౌల్డింగ్ కాంపౌండ్ (ఎస్ఎంసీ) బాక్స్ నివారిస్తుంది. ఇది అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకుని ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది. పీవీసీ వైరు ఎండకు ఎండి త్వరగా పాడవడమే కాకుండా షార్ట్ సర్క్యూట్‌తో మోటారుకు, ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రమాదకారి అవుతుంది. డబ్ల్యూపీటీసీ (అల్యూమినియం) వైరుతో వీటిని నివారించవచ్చు. అల్యూమినియం ఎర్త్ వైరు, పైపులను ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేయడం, సరైన పద్ధతిలో అనుసంధానించడం వల్ల రైతులకు మోటారు స్టార్టర్, మీటరు బాక్సు తదితర ఉపకరణాల ద్వారా షాక్ తగలదు. తద్వారా ప్రాణాపాయాన్ని నివారించవచ్చు.

పథకం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు

స్మార్ట్ మీటరు బిగించడం వలన రైతు ఎంత కరెంటు ఉపయోగిస్తున్నది కచ్చితంగా లెక్క తెలుతుంది. ప్రభుత్వం డబ్బులు అతనికి ఎంత వస్తున్నాయో తెలుస్తుంది. రైతు డబ్బులు చెల్లించడం వలన సరఫరా నాణ్యత, మంచి సేవలను విద్యుత్ సంస్థ నుంచి డిమాండ్ చేసే అవకాశం ఉంటుంది. మీటర్ పెట్టడం వలన జేఎల్ఎం, లైన్‌మెన్ నెలనెలా మీటర్ రీడింగ్ కోసం మోటారు దగ్గరకు రావడం వలన ఏదైనా సమస్య ఉన్నచో అతని ద్వారా పరిష్కారం పొందే అవకాశం ఉంటుంది. మీటర్ రీడింగ్ ను బట్టి పంపు, మోటారు పనిచేసే విధానాన్ని వారు తెలుసుకోగలరు.

బ్యాగ్‌ల అడుగున దాచి..

▶ మొదటి పేజీ తరువాయి

తిరిగి ఢిల్లీకి వెళ్లాల్సి ఉండగా, పక్కా సమాచారం మేరకు అధికారులు అతడి లగేజీని తనిఖీ చేశారు. సూట్‌కేస్, నాలుగు మహిళా హ్యాండ్ బ్యాగ్‌ల అడుగు భాగంలో దాచి ఉంచిన కొకైన్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అందులో మొత్తం ఐదు కిలోల కొకైన్ ఉన్నట్టు గుర్తించారు. ఆ ప్రయాణికుడిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఆ ప్రయాణికుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ డ్రగ్ సిండికేట్‌లోని మరికొందరు ముఠా సభ్యులను గుర్తించేందుకు దర్యాప్తు ముమ్మరం చేసినట్టు డీఆర్ఐ అధికారులు తెలిపారు.

క్లుప్తంగా...

బీఎస్సీ నర్సింగ్ దరఖాస్తు గడువు పెంపు

సాక్షి, అమరావతి: నాలుగేళ్ల డిగ్రీ బీఎస్సీ(నర్సింగ్), రెండేళ్ల డిగ్రీ పోస్ట్ బేసిక్ బీఎస్సీ కోర్సుల్లో 2023–24 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువును డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఈ నెల 8వ తేదీ సాయంత్రం 4 గంటల వరకూ పొడిగించింది. నాలుగేళ్ల డిగ్రీ బీఎస్సీ (నర్సింగ్) కోర్సులో ప్రవేశాల కోసం https://ugnursing.ysruhs.com, రెండేళ్ల పోస్ట్ బేసిక్ బీఎస్సీ(నర్సింగ్) ప్రవేశాల కోసం https://ugpostbasic.ysruhs.com వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ వివరాల కోసం https://drysr.uhsap.in వెబ్‌సైట్‌లో సందర్శించవచ్చు.

విశాఖ మార్గంలో పలు రైళ్లు రద్దు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా విశాఖ మార్గంలో నడిచే పలు రైళ్లను పూర్తిగాను, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3 నుంచి 9 వరకు విశాఖపట్నం–లింగంపల్లి (12805) రైలు, ఈ నెల 4 నుంచి 10 వరకు లింగంపల్లి–విశాఖపట్నం (12806) రైలు, ఈ నెల 3 నుంచి 9 వరకు గుంటూరు–రాయగడ (17243) రైలు, ఈ నెల 4 నుంచి 10 వరకు రాయగడ–గుంటూరు (17244) రైలు, ఈ నెల 3 నుంచి 10 వరకు విజయవాడ–విశాఖపట్నం (12718/12717) రైళ్లు, ఈ నెల 4 నుంచి 9 వరకు మచిలీపట్నం–విశాఖపట్నం (17219) రైలు, ఈ నెల 5 నుంచి 10 వరకు విశాఖపట్నం–మచిలీపట్నం (17220) రైలును రద్దు చేశారు. ఈ నెల 6, 8 తేదీల్లో తిరుపతి–విశాఖపట్నం (22708) రైలు, ఈ నెల 7, 9 తేదీల్లో విశాఖపట్నం–తిరుపతి (22707) రైలు సామర్లకోట–విశాఖపట్నం మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు ప్రకటించారు.

ఏపీ టూరిజంతో కలిసి...

ఈ టెర్మినల్ నిర్వహణలో ఏపీ టూరిజం, కేంద్ర టూరిజం శాఖలతో కలిసి విశాఖపట్నం పోర్టు పని చేయనుంది. భారత్‌లో క్రూయిజ్ టూరిజానికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం 7.1 యూఎస్ బిలియన్ డాలర్ల మార్కెట్ ఉంది. రానున్న పదేళ్లలో 12.1 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా క్రూయిజ్ రంగం 1.17 మిలియన్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరిగేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో అద్భుతమైన సందర్శనీయ ప్రాంతాలు ఉన్నాయి. క్రూయిజ్ సేవలు ప్రారంభమైతే రాష్ట్రంలో ఇంటర్నేషనల్ టూరిజం గణనీయంగా పెరగనుంది.


క్రూయిజ్ టెర్మినల్

విశాఖ తీరం.. క్రూయిజ్ విహార కేంద్రం

తూర్పు తీరంలోనే తొలి క్రూయిజ్ టెర్మినల్ విశాఖ పోర్టులో ఏర్పాటు

- రేపు ప్రారంభించనున్న కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద
- రూ.96.05 కోట్లు వెచ్చించి 2 వేల మంది సామర్థ్యంతో నిర్మాణం
- 330 మీటర్ల పొడవైన క్రూయిజ్ బెర్త్ సిద్ధం
- క్రూయిజ్ రాని వేళల్లో భారీ కార్గో నౌకల హ్యాండ్లింగ్‌కు అనుగుణంగా డిజైన్

అంతర్జాతీయ నగరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ సిటీ సిగలో మరో ప్రతిష్టాత్మక పర్యాటక మణిహారం చేరుతోంది. అంతర్జాతీయ స్థాయి సముద్ర విహారానికి ఆసక్తి చూపే పర్యాటకుల కోసం విశాఖ పోర్టులో క్రూయిజ్ టెర్మినల్ ముస్తాబైంది. వివిధ దేశాల పర్యాటకులు క్రూయిజ్‌లో వచ్చి మహా విశాఖ నగరంలో పర్యటించేలా ఈ టెర్మినల్‌లో వివిధ ఏర్పాట్లు చేశారు. పోర్టులోని గ్రీన్ చానల్ బెర్త్‌లో రూ.96.05 కోట్లతో నిర్మించిన ఈ సముద్ర విహార కేంద్రాన్ని క్రూయిజ్ షిప్స్‌తోపాటు భారీ కార్గో నౌకల హ్యాండ్లింగ్‌కు అనుగుణంగా తీర్చిదిద్దారు. ఈ క్రూయిజ్ టెర్మినల్‌ను సోమవారం కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ ప్రారంభించనున్నారు. అనంతరం ట్రయల్స్ నిర్వహించేందుకు పోర్టు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

– సాక్షి, విశాఖపట్నం

ఇదీ విశాఖ క్రూయిజ్ టెర్మినల్ స్వరూపం

నిర్మాణ వ్యయం రూ.96.05 కోట్లు	విశాఖ పోర్టు వాటా రూ.38.50 కోట్లు
టెర్మినల్ బిల్డింగ్ విస్తీర్ణం 2,500 చ.మీ.	క్రూయిజ్ బెర్త్ వెడల్పు 15 మీటర్లు
క్రూయిజ్ బెర్త్ పొడవు 330 మీటర్లు	పాసింజర్ల సామర్థ్యం 2,000 మంది

ఇవీ విశాఖ క్రూయిజ్ టెర్మినల్ ప్రత్యేకతల్లో కొన్ని...

- 2,500 చదరపు మీటర్లలో టెర్మినల్ బిల్డింగ్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, విదేశీ కరెన్సీ మార్పిడి కౌంటర్లు, గ్యాంగ్ వే, రెస్టారెంట్, స్పెషల్ లాంజ్, షాపింగ్, రెస్ట్ రూమ్స్, టూరిజం ఆపరేటర్స్ కౌంటర్లు ఏర్పాటు చేసే విధంగా నిర్మాణాలు పూర్తిచేశారు.
- క్రూయిజ్‌లో వచ్చే అంతర్జాతీయ పర్యాటకుల చెకింగ్ కోసం ప్రత్యేకంగా ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ క్యాబిన్స్, పర్యాటకులు సేదతీరేందుకు టూరిస్ట్ లాంజ్ నిర్మించారు.
- టెర్మినల్ పార్కింగ్ ప్రాంతంలో 7 బస్సులు, 70 కార్లు, 40 బైక్‌లు నిలిపేలా ఏర్పాట్లు చేశారు.
- గంటకు 200 కి.మీ. వేగంతో వీచే గాలులను సైతం తట్టుకునేలా షోర్ ప్రొటెక్షన్ వాల్ కూడా ఇందులో నిర్మిస్తున్నారు.
- రెగ్యులర్ బెర్త్ 180 మీటర్ల పొడవు కాగా.. ఈ టెర్మినల్‌లో 330 మీటర్ల భారీ పొడవైన క్రూయిజ్ బెర్త్ నిర్మించారు. 15 మీటర్ల వెడల్పు, 9.50 మీటర్ల డ్రెడ్జ్ డెప్త్‌ని నిర్మించారు. తద్వారా క్రూయిజ్ రాని సమయంలో సరుకు రవాణా చేసే భారీ కార్గో నౌకలను కూడా ఈ బెర్త్‌లోకి అనుమతించేలా డిజైన్ చేశారు.

స్థానికులకు ఉపాధి పెరుగుతుంది



గరిష్టంగా 2,000 మంది టూరిస్టులకు సరిపడా సౌకర్యాలతో క్రూయిజ్ టెర్మినల్ భవనాన్ని సుందరంగా నిర్మించాం. ఈ టెర్మినల్ కేవలం పర్యాటకంగానే కాకుండా స్థానికులకు ఉపాధి పెరిగేందుకు ఉపయోగపడుతుంది. క్రూయిజ్ షిప్స్‌లో వచ్చే టూరిస్టులు స్థానిక దుకాణాల్లో షాపింగ్స్ చేయడం, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించడం... ఇలా ఎన్నో విధాలుగా మేలు కలగనుంది. సందర్శనీయ స్థలాల్లో పర్యటించడం వల్ల స్థానికంగా ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయి. క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభించిన తర్వాత ట్రయల్ నిర్వహిస్తాం. ఇప్పటికే రెండు భారీ ఆపరేటర్ సంస్థలు పోర్టుతో సంప్రదింపులు జరుపుతున్నాయి. వింటర్ సీజన్‌లో కొత్త టెర్మినల్ నుంచి సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

– డాక్టర్ అంగముత్తు, విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్

సురక్షిత ప్రదేశంలో పనిచేయడం మహిళ ప్రాథమిక హక్కు

- లైంగిక వేధింపులకు పాల్పడిన ఉద్యోగిని సర్వీస్ నుంచి తొలగించడం సబబే
- జస్టిస్ తిల్హరీ నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం తీర్పు

సాక్షి, అమరావతి : సురక్షిత ప్రదేశంలో ఉద్యోగం, వృత్తి, వ్యాపారం చేపట్టడం మహిళల ప్రాథమిక హక్కు అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవించే హక్కు అంటే హుందాగా బతకడమని, హుందాగా పనిచేసే హక్కు ప్రధాన మానవ హక్కు అని తేల్చి చెప్పింది. పోలీస్ శాఖలో సహచర మహిళా ఉద్యోగి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ జూనియర్ అసిస్టెంట్‌ను సర్వీస్ నుంచి తొలగించడాన్ని హైకోర్టు సమర్థించింది. ఉద్యోగం నుంచి తనను తొలగించడం ద్వారా అధికారులు తీవ్ర శిక్ష విధించారన్న పిటిషనర్ గోవిందరాజులు వాదనతో హైకోర్టు విభేదించింది. ఇలాంటి ఉద్యోగులపై కరుణ చూపాల్సిన అవసరం ఎంత మాత్రమూ లేదని స్పష్టం చేసింది. తన తొలగింపును సమర్థిస్తూ ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ (ఏపీఏటీ) ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ గోవిందరాజులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హరీ, డాక్టర్ జస్టిస్ కుంభజడల మన్మథరావు ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. గోవిందరాజులు 1994లో కర్నూలు ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా చేరారు. సహచర మహిళా ఉద్యోగినిని లైంగికంగా వేధించినందుకు అతన్ని సర్వీస్ నుంచి తొలగిస్తూ 2013లో ఉన్నతాధికారులు ఉత్తర్వులిచ్చారు. తన తొలగింపుపై ఏపీఎస్పీ డీఐజీ ఎదుట గోవిందరాజులు అప్పీల్ దాఖలు చేశారు. డీఐజీ ఆ అప్పీల్‌ను తిరస్కరిస్తూ 2014లో ఉత్తర్వులిచ్చారు. సర్వీస్ నుంచి తొలగింపు ఉత్తర్వులు, అప్పీల్‌ను తిరస్కరిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ గోవిందరాజులు ఏపీఏటీని ఆశ్రయించారు. విచారణ జరిపిన ట్రిబ్యునల్ 2017లో గోవిందరాజులు పిటిషన్‌ను కొట్టేసింది. సర్వీస్ నుంచి తొలగించడాన్ని సమర్థించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ గోవిందరాజులు అదే ఏడాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ తిల్హరీ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల తుది విచారణ జరిపి.. పై విధంగా తీర్పునిచ్చింది.

ఇసుకపై పదేపదే వక్రీకరణలు

ఈనాడు పత్రిక తప్పుడు కథనాలు.. ● గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి





సాక్షి, అమరావతి : ఒక అబద్ధాన్ని పదే పదే చెబితే దాన్నే నిజమని ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఈనాడు రామోజీరావు ప్రతిరోజూ పని గట్టుకుని రాష్ట్రంలో ఇసుక ఆపరేషన్స్‌పై బురద జల్లుతున్నారు. ఇసుక కొరత లేకపోయినా ఉన్నట్లు.., స్టాక్ యార్డుల్లో నిల్వ చేసిన ఇసుకను అక్రమ నిలవలుగా పేర్కొంటూ ఇష్టానుసారం అవాస్తవాలు ప్రచురిస్తున్నారు. రాజధాని లావాదేవీల్లో చంద్రబాబుకు ఐటీ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో దాని గురించి ఒక్క ముక్క రాయని ఈనాడు.. దాన్ని కప్పిపుచ్చేందుకు ఇసుక, ఇతర వ్యవహారాలపై కట్టు కథలు రాస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. చంద్రబాబును రక్షించేందుకు, ఆయన అవినీతిని కప్పిపుచ్చేలా ఈనాడు ఇలా ప్రతిసారీ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకొంది. ఇదే విధంగా ఇసుక పైనా ఓ అసత్య కథనాన్ని ప్రచురించింది. 'ఇది ఇసుక దోపిడీ కాదా' అనే శీర్షికతో శనివారం ప్రచురించిన కథనం పూర్తి అవాస్తవమని రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి తెలిపారు. డ్రెడ్జింగ్ రీచ్‌లు, స్టాక్ యార్డుల్లోనే ఇసుక విక్రయాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. దాన్ని వక్రీకరిస్తూ అక్రమ మైనింగ్‌గా చిత్రీకరించడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. దీనిపై వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినా పనిగట్టుకుని మళ్లీ అవాస్తవాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకుందని తెలిపారు. దీనివల్లే వర్షాలు ప్రారంభం కాకుండానే పలు చోట్ల స్టాక్ యార్డుల్లో ఇసుక నిలవలు ఉంచామన్నారు. వర్షాలు పడుతున్నా ఇసుక లభించేలా ఏర్పాట్లు చేశామని, ఇసుక కొరత అనేది రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రంలో ఇసుక పరిస్థితిపై ఆయన చెప్పిన వివరాలు..

అక్రమ మైనింగ్ చేయాల్సిన అవసరం ఏంటి?

రాష్ట్రవ్యాప్తంగా 136 ఇసుక స్టాక్ పాయింట్లు ఉన్నాయి. వాటిలో 64 లక్షల టన్నుల నిల్వలు ఉన్నాయి. వినియోగదారులు స్టాక్ పాయింట్లలోని ఇసుక కొని, తీసుకెళ్ళేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. ఇసుక స్టాక్ యార్డ్ ఫోటోలు తీసి అక్రమ ఇసుక తవ్వకాలు అంటూ ఈనాడు పత్రిక వక్రీకరణలతో తప్పుడు కథనాలు రాయడం దారుణం. రాష్ట్రంలో పర్యావరణ అనుమతులు ఉన్న 110 రీచ్‌లలో 77 లక్షల టన్నుల ఇసుక తవ్వకాలకు అనుమతి ఉంది. అలాగే 42 డీసిల్టింగ్ పాయింట్ల ద్వారా 90 లక్షల ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయి. ఇసుక కొరత లేకుండా డీసిల్టింగ్ పాయింట్ల నుంచి కూడా తవ్వుతున్నాం. అన్ని చోట్లా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక లభిస్తోంది. అటువంటప్పుడు అక్రమ మైనింగ్ ఎవరు చేస్తారు? ఎక్కువ రేటుకు ఎవరైనా ఎందుకు కొంటారు? రాష్ట్రంలో జేపీ సంస్థ ద్వారానే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. కొన్ని రీచ్‌లలో సమీపంలోనే స్టాక్ యార్డులు ఉన్నాయి. నదీ తీరంలో ఏర్పాటు చేసిన యార్డ్‌లో నిల్వ చేసిన ఇసుకను కూడా రీచ్ అని చిత్రీకరిస్తారా? పారదర్శక ఇసుక విధానంపై చాలా స్పష్టంగా వివరించినప్పటికీ ఇటువంటి వార్తలు రాయడం తగదు.

గతంలో ఉచిత ఇసుక ఎవరికి ఇచ్చారు!

గత ప్రభుత్వ హయాంలో ఏ నియోజకవర్గంలో ఇసుక ఉచితంగా ప్రజలకు అందింది? ఉచిత ఇసుక పేరుతో ప్రజలు ఎక్కువ రేటుకు కొనుక్కోవాల్సిన దుస్థితి తెచ్చారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని అయోమయ స్థితి ప్రజలకు కల్పించారు. తప్పులు చేసిన వారిని దండించలేదు. జరిమానాలు విధించలేదు. మెరుగైన ఇసుక విధానంతో మా ప్రభుత్వం ఇసుక అక్రమాలపై ఉక్కుపాదం మోపింది. ప్రజలకు నియోజకవర్గాల్లో డిపోల వద్ద ఎంత ధరకు ఇసుక విక్రయిస్తున్నారో అత్యంత పారదర్శకంగా పత్రికల్లో ప్రకటనల ద్వారా తెలియచేస్తోంది. అంతకంటే ఎక్కువ రేటుకు ఎవరైనా అమ్మితే తక్షణం ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్‌ను తెచ్చింది. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే రెండు లక్షల రూపాయల జరిమానా, రెండేళ్ళ వరకు జైలు శిక్ష విధించేలా చట్టాల్లో మార్పులు తెచ్చింది. స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసింది. దాదాపు 18 వేల కేసులు ఈ బ్యూరో నమోదు చేసింది. 6.36 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసింది. ఈ కేసుల్లో చాలా మందికి శిక్షలు కూడా పడ్డాయి. కట్టుదిట్టంగా నిబంధనలను అమలు చేస్తున్నాం. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలను నిలిపివేశాం. ఓపెన్ రీచ్‌ల ద్వారా నాణ్యమైన ఇసుకను అందిస్తున్నాం. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ తీవ్రంగా స్పందించింది. ఏకంగా రూ.100 కోట్లు జరిమానా విధించింది. ఇది కూడా సీఎంగా చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ప్రాంతంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాలపైనే. ప్రస్తుత వైఎస్ జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి సంతృప్తి చెందిన ఎన్జీటీ ఆ జరిమానాను రద్దు చేసింది.

రీచ్‌లకు ఎవరైనా వెళ్లవచ్చు

ఓపెన్ రీచ్‌లు, ఇసుక శాండ్ డిపోలకు ఎవరైనా స్వేచ్ఛగా వెళ్ళవచ్చు. అవసరమైనంత ఇసుక కొనుక్కోవచ్చు. ఇలాంటి చోట ఎవరైనా ఆంక్షలు పెడతారా? ఎవరూ రాకుండా కాపలా పెడతారా? ఈనాడు ప్రతినిధులను అడ్డుకున్నారని వార్తలు రాయడం కేవలం అభాండాలు వేయడం తప్ప మరొకటి కాదు. పారదర్శకంగా జరుగుతున్న చోట ఏదో జరిగిపోతోందనే భ్రమలు కల్పించడమే ఈనాడు లక్ష్యం. దీనిని మినీ కేజీఎఫ్ అంటూ చిత్రీకరించడం ఈనాడు పత్రిక దివాళాకోరుతనానికి నిదర్శనం. కాంట్రాక్ట్ వ్యాల్యూ పైన కాంట్రాక్టింగ్ ఏజెన్సీ జీఎస్టీ చెల్లిస్తోంది. ఏటా రెండు కోట్ల టన్నుల ఇసుక విక్రయాలకు నిబంధనల ప్రకారం ఎంత జీఎస్టీ చెల్లించాలో అంతా చెల్లిస్తోంది. దీనిపైనా అసత్య ప్రచారం చేస్తున్నారు. వర్షాకాలంలో ఓపెన్ రీచ్‌ల నుంచి తవ్వకాలు జరగడంలేదు. అయితే స్టాక్ చేసిన యార్డ్‌లోని ఇసుకను విక్రయిస్తున్నాం. చిత్తూరు జిల్లా నాగలాపురం మండలం అరణియార్‌లో ఇసుక తవ్వకాలు గతంలోనే నిలిపివేశారు. పాత ఫోటోలతో అక్కడ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయంటూ తప్పుడు కథనాలను ప్రచురించారు.

ఇసుక మాఫియాకు చెక్ పెట్టాం

ఈ ప్రభుత్వం గతంలో జరిగిన ఇసుక మాఫియా ఆగడాలకు చెక్ పెట్టింది. నూతన ఇసుక విధానాన్ని తీసుకువచ్చింది. ప్రజలకు అందుబాటు ధరలో ఇసుక లభించేలా చర్యలు తీసుకుంటోంది. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, నూతన ఇసుక పాలసీని ప్రకటించింది. దానిలో భాగంగా 2019 ఏప్రిల్ 9న రాష్ట్ర ప్రభుత్వం జీవో 70, 71 జారీ చేసింది. అనంతరం ఇసుక విధానంలోని లోటుపాట్లను సవరించేందుకు మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రజల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై 2020 నవంబరు 12న జీవో 78 జారీ చేసింది. అలాగే ఈ విధానంలోని కొన్ని నిబంధనల్లో మార్పు చేస్తూ 2021 ఏప్రిల్ 16న జీవో 25ని జారీ చేసింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో ఇసుక విక్రయాలు జరుగుతున్నాయి. పారదర్శకంగా ఇసుక తవ్వకాలు జరగాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్‌టీసీ ద్వారా, వారి పర్యవేక్షణలో టెండర్లు నిర్వహించాం. జేపీ పవర్ వెంచర్స్ ఈ టెండర్లు దక్కించుకుంది. వారి ద్వారానే ఇప్పటివరకు ఇసుక ఆపరేషన్స్ జరుగుతున్నాయి. ఇంత పారదర్శకంగా టెండర్లు నిర్వహిస్తే తప్పుడు ఆరోపణలా? టెండర్ దక్కించుకున్నది జేపీ పవర్ వెంచర్స్ కంపెనీ ఒక్కటే. అన్ని అనుమతులతోనే ఎక్కడైనా ఆ సంస్థే తవ్వకాలు చేస్తుంది. అలాంటప్పుడు ఆ సంస్థ అక్కడ తవ్వుతోంది, ఇక్కడ తవ్వుతోందంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. వారు టెండర్ నిబంధనల ప్రకారం వారికి అనుకూలమైన సంస్థను సబ్ కాంట్రాక్టర్ గా తీసుకోవచ్చు. ఇది పూర్తిగా ఆ సంస్థ సొంత వ్యవహారం. కాంట్రాక్టు సంస్థ టన్నుకు రూ.375 చొప్పున ప్రభుత్వానికి చెల్లిస్తోంది. దీనిపై మరో వంద రూపాయలు వేసుకుని టన్ను రూ.475 కు అమ్ముకుంటోంది. ఆ వంద రూపాయల్లోనే కంపెనీ కార్యకలాపాలు నిర్వహించుకోవాలి. ఇసుక టెండర్ల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.765 కోట్లు ఆదాయం లభిస్తోంది. అంటే అయిదేళ్ళలో రూ.3,825 కోట్ల ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వ పాలనలో ఇన్ని వేల కోట్లు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి జేబుల్లోకి వెళ్ళాయి? ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఎక్కడైనా ఇసుక కొనుక్కోవచ్చు. నాణ్యతను పరిశీలించుకోవచ్చు. అలాంటప్పుడు బ్లాక్ లో ఎక్కువ రేటుకు ఇసుకను కొనాల్సిన అవసరం ఎలా ఉంటుంది?

పీవీ సత్యనారాయణకు 'ఎంఎస్ స్వామినాథన్' అవార్డు

సాక్షి, హైదరాబాద్: ప్రతిష్టాత్మక ఎంఎస్ స్వామినాథన్ అవార్డు ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న పీవీ సత్యనారాయణను వరించింది. 2021–22 సంవత్సరానికి అందజేసే ఈ అవార్డును ఆదివారం రాజేంద్రనగర్‌లో ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్‌లోని ఎస్వీఎస్ శాస్త్రి ఆడిటోరియంలో రికారియా సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు ప్రదానం చేస్తారు. కార్యక్రమానికి ఐసీఏఆర్ డీజీ, డీఏఆర్ఈ కార్యదర్శి హిమాన్షు పాఠక్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రిటైర్డ్ ఐసీఏఆర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఆర్ఐసీఏఆర్), నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ ద్వైవార్షిక జాతీయ అవార్డు కింద రూ.2 లక్షల నగదు, బంగారు పతకం బహూకరిస్తారు.



Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act)
RNI No:TNTEL/2008/25943 Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా

రైతులను ఆదుకోండి

కంప్లి: హరపనహళ్లి క్షేత్రంలో వర్షాలు కనుమరుగైన కారణంగా కరువు నెలకొన్నందున రైతులను ఆదుకోవాలని హరపనహళ్లి ఎమ్మెల్యే లతా మల్లికార్జున సీఎంకు విన్నవించారు. ఆమె శుక్రవారం బెంగళూరులోని గృహకచేరి కృష్ణాలో ముఖ్యంత్రి సిద్దరామయ్యను కలిసి హరపనహళ్లి క్షేత్రంలోని కరువు పరిస్థితులను వివరించి రైతులను ఆదుకోవాలని కోరారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

బళ్లారిఅర్బన్: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు వెళ్లాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్.బసవరాజ్ అన్నారు. శనివారం ఎస్‌జీటీ కళాశాల పీయూసీ మొదటి సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పీయూసీలో అడుగు పెట్టిన ప్రతి విద్యార్థి తమకు ఇష్టమైన రంగంలో సాధన చేయాలన్నారు. అనంతరం కళాశాల ముఖ్యగురువులు ఎస్ఎస్.తిప్పేరుద్ర మాట్లాడుతూ ఉత్తమ ర్యాంక్‌ల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు షీల్డ్, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌జీటీ సంస్థ కార్యదర్శి తిప్పేరుద్ర, నాగరాజ్, కావ్య బసవరాజ్, మంజుల, ఆర్.రూప, శ్రీదేవి, ఇర్షాద్‌అలీ, డాక్టర్ హయాత్‌అలీ, రమణచౌదరి, కవితా కృష్ణప్ప, శారద, శశిధర్, చందన్, చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు

కంప్లి: నిషేధిత ప్లాస్టిక్, పొగాకు ఉత్పత్తులు, బాలకార్మికత నిర్మూలనకు తహసీల్దార్ గౌసియాబేగం నేతృత్వంలో అధికారులు పట్టణంలోని పలు దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా తొమ్మిది దుకాణాల్లో అయోడిన్ రహిత ఉప్పు ప్యాకెట్లు లభించగా ఇకపై అలాంటి ప్యాకెట్లను విక్రయించకుండా పంపిణీ చేసిన వారికే తిరిగి ఇవ్వాలని తహసీల్దార్ సూచించారు.

ఆపరేషన్ కమలకు బీజేపీ స్వస్తి

- ఐదేళ్లూ కాంగ్రెస్సే పాలించాలి : శ్రీరాములు


శ్రీరాములు

రాయచూరు రూరల్: రాష్ట్రంలో స్పష్టమైన మెజారిటీతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల పాలన సాగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మాజీ మంత్రి శ్రీరాములు పేర్కొన్నారు. ఆయన శనివారం యాదగిరిలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సంచాలకుడు బీఎల్ సంతోష్ 40 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి 136 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉందన్నారు. ఆపరేషన్ కమలతో ప్రభుత్వాన్ని కూల్చుతామనే పదాన్ని డిక్షనరీ నుంచి తొలగించాలన్నారు. బీజేపీ నుంచి ఎంపీ, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రశ్న లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి, ఆపరేషన్ కమలపై వ్యాఖ్యానించడాన్ని ఖండించారు. బీజేపీలో ప్రతిపక్ష నాయకుడు, రాష్ట్రాధ్యక్షుడి ఎంపికలో ఆలస్యాన్ని ఆయన ప్రస్తావించారు. కలబుర్గి జిల్లాలో బీజేపీ కార్యకర్తలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర రైతుల శ్రేయస్సును కాపాడకుండా తమిళనాడుకు కావేరి నీటిని ఎందుకు వదిలారో స్పష్టతనివ్వాలన్నారు.

ఫసల్‌బీమాపై రైతుల్లో జాగృతి


పాంప్లేట్లను విడుదల చేస్తున్న దృశ్యం

కంప్లి: పట్టణంతో పాటు తాలూకాలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ, బీమా కంపెనీ అధికారులు కర్ణాటక రైతు సురక్ష ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనపై పాంప్లేట్లు పంపిణీ చేసి జాగృతి కల్గించారు. తాలూకాలో సుమారు 22,709 మంది రైతులు ఉండగా, ఈ పథకం ద్వారా ప్రకటించిన మొత్తం జమ చేసి రిజిస్టర్ చేయించుకున్నవారు కేవలం 402 మంది రైతులు మాత్రమే ఉన్నారు. ఈనేపథ్యంలో రైతుల్లో నిరాసక్తి వల్ల అధికారుల అంచనా మేరకు రిజిస్ట్రేషన్లు కాలేదని ధృవీకరించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

హొసపేటె: చేసిన అప్పులు తీర్చే దారి కానరాక మనస్తాపం చెంది నదిలో దూకి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. విజయనగర జిల్లా హూవినహడగలి తాలూకా హాళేముద్దాపుర తాండా నివాసి తిమ్మానాయక్(55) పొలంలో పంటల సాగు కోసం కొంబళి గ్రామీణ బ్యాంక్‌లో రూ.60 వేలతో పాటు ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో కూడా రూ.4 లక్షల వరకు అప్పు చేశాడు. అయితే వర్షాలు సరిగా కురవక పోవడంతో వేసిన పంటలు ఎండిపోవడంతో నష్టం వాటిల్లింది. దీంతో చేసిన రుణాలు ఎలా తీర్చాలో దిక్కుతోచక మనస్తాపం చెంది నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు హూవినహడగలి పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తులో ఉంది.

వేరుశనగ పొట్టుకు భలే గిరాకీ

- పెరుగుతున్న పశువులమేత ధరలు
- పశుగ్రాసం నిల్వపై రైతుల్లో గుబులు


పొలంలోని వేరుశనగ పొట్టును గంపల్లో నింపి తరలిస్తున్న రైతులు


కొనుగోలు చేసిన వేరుశనగ పొట్టును ట్రాక్టర్‌లోకి నింపుతున్న దృశ్యం

సాక్షి,బళ్లారి: ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో తుంగభద్ర ఆయకట్టుతో పాటు వర్షాధారిత భూముల్లో రైతులు అనుకున్న లక్ష్యం మేరకు పంటలు సాగు చేయలేదు. దీనికి తోడు అష్టకష్టాలతో రైతన్నలు ఖరీఫ్‌లో అంతో ఇంతో సాగు చేసిన పంటలకు కూడా వరుణుడు ముఖం చాటేయడంతో ఎక్కడ చూసినా ఎండిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తుండటంతో రైతన్నల కష్టాలు రోజురోజుకు దయనీయంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో మరో వారం రోజుల్లో వానలు కురవకపోతే వర్షాధారిత భూముల్లో సాగు చేసిన పంటలు దాదాపు ఎండుముఖం పట్టిన తరుణంలో రైతులకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందే సూచనలు కనిపించడం లేదు. దీంతో పంటలు సాగు చేసిన రైతులు అప్పుల పాలు కానుండటంతో పాటు మనుషులకే కాదు పశువులకు కూడా కరువు ప్రభావం వెంటాడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

కరువు ఛాయల ప్రభావం వల్లే

ప్రతి ఏటా జిల్లాలో పశుగ్రాసం నిల్వపై రైతులు పెద్దగా ఆసక్తి కనబరిచేవారు కాదు. తుంగభద్ర ఆయకట్టులో సాగు చేసిన వరికోతలు జరిగేటప్పుడు ఎక్కడబడితే అక్కడ కొందరు వృథాగా వదిలివేసేశారు. మరికొందరు తక్కువ ధరకు అమ్ముకునే వారు. అయితే ప్రస్తుతం పశుగ్రాసం కొరత ఏర్పడుతుందన్న విషయం రైతులు గ్రహించి ముందు చూపుతో పశుగ్రాసం కొనుగోలుపై దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో విస్తారంగా పాడిపరిశ్రమ ఉన్న తరుణంలో వాటికి పశుగ్రాసం అవసరం ఉంది. దీంతో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతన్నలు పశుగ్రాసం కొనుగోలు చేసేందుకు మరింత శ్రద్ధ కనబరుస్తున్నారు.

టన్ను పొట్టు ధర రూ.10 వేలు

వరిగడ్డి, జొన్న, మొక్కజొన్న, ముఖ్యంగా వేరుశనగ పొట్టుకు మరింత డిమాండ్ ఏర్పడింది. ఒక లోడ్ వేరుశనగ పొట్టు ధర టన్ను రూపంలో ఒక టన్నుకు రూ.10 వేలు పలుకుతోంది. జిల్లాలో విస్తారంగా పశుగ్రాసం ఉండటంతో ఇతర జిల్లాలతో పాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా జిల్లాలో పశుగ్రాసంపై దృష్టి సారించారు. అనంతపురం జిల్లా నుంచి వేరుశనగ పొట్టును రైతులు కొనుగోలు చేస్తున్నారు. వేరుశనగ పొట్టు ధర పొరుగు జిల్లాలో కొంత తక్కువ పలుకుతుండటంతో అక్కడ కొనుగోలు చేసి ట్రాక్టర్లలో తరలించుకుంటున్నారు. కరువు ఛాయలు ఏర్పడే అవకాశం ఉందని గ్రహించిన రైతులు పశుగ్రాసం కోసం పొలాల బాట పడుతున్నారు.

జటిలమవుతున్న సమస్య

వర్షాలకు నానకుండా జాగ్రత్తగా భద్రపరుచుకున్నా పశుగ్రాసం ధర అమాంతంగా పెరగడంతో కొందరు రైతులకు మేలు జరుగుతుండగా, పశుగ్రాసం కొనుగోలు చేసే రైతులకు కన్నీరు తెప్పిస్తోంది. తుంగభద్ర ఆయకట్టులో ఖరీఫ్‌లో సాగు చేసినా వరి పంట చేతికందే వరకు జిల్లాలో పశుగ్రాసం సమస్య మరింత జటిలంగా మారుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్యాంలో కూడా రోజురోజుకు నీటిమట్టం తగ్గిపోవడం, ఇన్‌ఫ్లో కూడా పతనమవడంతో ఆయకట్టులో సాగు చేసిన పంటలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు భయాందోళన చెందుతున్నారు. ఈనేపథ్యంలో అందుబాటులో ఉన్న పశుగ్రాసం కొనుగోలు చేసి తమ వద్ద ఉంచుకుంటే పశువులకు, పాడిపశువులకు మేత(ఆహారం) అందించేందుకు ఇబ్బందులు ఉండవనే ఉద్దేశ్యంతో అప్పులు చేసైనా పశుగ్రాసం కొనుగోలు చేయడంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.

స్వచ్ఛ బళ్లారిగా మారుద్దాం

- నిధులు వెనక్కి వెళితే సహించను : మంత్రి


మంత్రి నాగేంద్రకు రాఖీ కడుతున్న దివ్యాంగులు

సాక్షి బళ్లారి: రాష్ట్రంలో బళ్లారిని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారుల సహకారం ఎంతో అవసరమని, చేయి చేయి కలిపి మైసూరు తరహాలో బళ్లారిని అభివృద్ధి చేద్దామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాగేంద్ర పేర్కొన్నారు. శనివారం జెడ్పీ సభాంగణంలో ఎమ్మెల్యే భరత్‌రెడ్డి, మేయర్ త్రివేణి, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్న ప్రగతి పరిశీలన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరాభివృద్ధి నిధుల కొరత లేదన్నారు. వచ్చిన నిధులు వెనక్కి వెళ్లకుండా ఎప్పటికప్పుడూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. గతంలో ప్రారంభించిన పనులను ఆపకూడదన్నారు. త్వరలో ఆ పనులను పూర్తి చేయాలని సూచించారు. నగర సుందరీకరణకు ముందుగా స్వచ్ఛతను కాపాడుకోవాలన్నారు. ప్రతి వార్డులో స్వచ్ఛతను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై నగరంలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డీఎంఎఫ్ నిధులతో కార్మికుల నియామకానికి జిల్లాధికారితో చర్చించి పాలికెలో పౌరకార్మికుల కొరత లేకుండా చూస్తామన్నారు. ఎమ్మెల్యే భరత్‌రెడ్డి, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, మేయర్ త్రివేణి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలకు 5 ఎకరాలు

జిల్లాలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తరపున 5 ఎకరాల్లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాగేంద్ర పేర్కొన్నారు. ఆయన శనివారం నగరంలోని రేడియో పార్కులో జేటీఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులపై ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఎమ్మెల్యే భరత్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిల్స్ పంపిణీ

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాగేంద్ర దివ్యాంగులకు ట్రైసైకిల్స్‌ను పంపిణీ చేశారు. శనివారం జెడ్పీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో దివ్యాంగులకు త్రిచక్ర సైకిల్స్ పంపిణీ చేసి వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు బాలికలు మంత్రికి రాఖీలు కట్టి సంతోషం వ్యక్తం చేశారు.

బీఎల్.సంతోష్ వ్యాఖ్యలు అవాస్తవం

కాంగ్రెస్‌కు చెందిన 40 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ అబద్ధం ఆడుతున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బీ.నాగేంద్ర పేర్కొన్నారు. శనివారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలు సర్వసాధారణమన్నారు. ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. పార్టీ సిద్ధాంతాలను మెచ్చి ఇతర పార్టీల వారు వస్తే స్వాగతిస్తామన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 28 స్థానాలకు గాను 20 స్థానాల్లో ఖచ్చితంగా గెలుస్తామన్నారు.

కరువులోనూ ఆదుకున్న ఆల్మట్టి

- అప్పర్ కృష్ణా మూడో దశకు సర్కార్ సిద్ధం: సీఎం


ఆల్మట్టి డ్యాంకు వాయనం సమర్పిస్తున్న సీఎం సిద్దరామయ్య, డీకేశి తదితరులు

సాక్షి,బళ్లారి: రాష్ట్రంలో కరువు ఛాయలు ఏర్పడుతున్నా ఆల్మట్టి డ్యాం నిండటం మనందరి అదృష్టమని సీఎం సిద్దరామయ్య పేర్కొన్నారు. ఆయన శనివారం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పలువురు మంత్రులతో కలిసి ఆల్మట్టికి ప్రత్యేక పూజలు చేసి వాయనం సమర్పించిన అనంతరం మాట్లాడారు. అప్పర్ కృష్ణా మూడో దశ పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి ఆమోదం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. పథకానికి లక్ష కోట్ల నిధులు వెచ్చించాల్సినందున జాతీయ పథకంగా గుర్తిస్తే సాధ్యం అవుతుందన్నారు. అఖిల పక్ష బృందంతో వెళ్లి రాష్ట్రంలో నీటి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కావేరి జలాలకు సంబంధించి రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యం అన్నారు. కావేరి నీటి సమస్య పరిష్కారానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి వద్దకు వెళ్లేందుకు సమయం కోరామని, వారు అనుమతి ఇస్తే వెళ్లి చర్చిస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ వర్షాలు తక్కువగా కురిసినా ఆల్మట్టి నిండటం ఈ ప్రాంత రైతులు చేసుకున్న పుణ్యమన్నారు. ఈసందర్భంగా మంత్రులు ఎం.బీ పాటిల్, శివానంద పాటిల్, కృష్ణబైరేగౌడ, తిమ్మాపూర్, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

రాయచూరు రూరల్: నగరంలోని గద్వాల్ రహదారిలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. మృతుడిని నగరంలోని కుల్సుంబీ కాలనీకి చెందిన రమేష్‌గా గుర్తించారు. నగరం నుంచి గద్వాల్ వెళ్లే రహదారిలో 2 కిలోమీటర్ల మేర రోడ్డులో గుంతలు పడగా సాయంత్రం గద్వాల్ రహదారిలో సింధనూరుకు వెళుతున్న సుమారు 30 ఏళ్ల వయస్సుగల వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు.

వేడుకగా రాయల ఉత్తరారాధనోత్సవాలు


గంగావతిలో రథోత్సవం నిర్వహించిన దృశ్యం

రాయచూరురూరల్: మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠంలో శనివారం ఉత్తరారాధనోత్సవాలు, స్వామి మూల విరాట్‌కు ఊంజల్ సేవలు వేడుకగా జరిగాయి. భక్తుల సందడి మధ్య రథోత్సవం నిర్వహించారు. శుక్రవారం రాత్రి మంత్రాలయంలోని సభా మంటపంలో దాసవాణి గాన కచేరీలో శేషగిరిదాస్ రాయర్‌పై పాడిన పాటలు భక్తులను పారవశ్యం చేశాయి. బెంగళూరు నందిని కళాకారుల నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది.

గురు రాఘవేంద్రుల రథోత్సవం

గంగావతి: గురు రాఘవేంద్రుల ఆరాధనోత్సవాలను పురస్కరించుకొని శనివారం రథోత్సవాన్ని నిర్వహించారు. రాఘవేంద్ర స్వామి మఠం వద్ద రథంపై స్వామి వారి ఉత్సవమూర్తిని కూర్చోబెట్టి ఊరేగింపుగా బసవణ్ణ సర్కిల్ వరకు రథాన్ని లాగి తిరిగి స్వామి వారి మఠానికి చేర్చారు. ఉదయం నుంచి స్వామి వారికి పలు రకాల అభిషేకాలు, విశేష అలంకరణ, పూజలను చేశారు.

జీపీల్లో జోరుగా శుభ్రత పనులు



హొసపేటె: టీపీ తరపున శనివారం వివిధ జీపీల్లో స్వచ్ఛత పనులు నిర్వహించారు. పాపినాయకనహళ్లి జీపీలోని ఇంగళగిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ భవన్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. హంపీ జీపీలో పరిశుభ్రతపై ప్రజలకు, పర్యాటకులకు అవగాహన కల్పించారు. టీపీ సహాయ సంచాలకులు షమీమ్ బాను, ఐఈసీ కో ఆర్డినేటర్ హెచ్.నాగరాజు, పంచాయతీ అభివృద్ధి అధికారి వాసుకి పాల్గొన్నారు.

మంత్రాలయం-మచిలీపట్నం రైలుకు పచ్చజెండా


రైలును స్వాగతిస్తున్న బాబూరావ్ తదితరులు

రాయచూరు రూరల్: ఆంధ్రప్రదేశ్‌లోని మంత్రాలయం నుంచి కర్ణాటకలోని రాయచూరు మీదుగా మచిలీపట్నం వెళ్లే(07067–07068)కు రైలు సర్వీసు ప్రారంభమైంది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రాయచూరు రైల్వే స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే బోర్డు మాజీ సలహాదారుడు బాబూరావ్ రైలుకు పచ్చజెండాతో స్వాగతం పలికారు. ఈ రైలు మంత్రాలయం, రాయచూరు, గద్వాల, కర్నూలు, డోన్, నంద్యాల, కంభం, వినుకొండ, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, గుడివాడ మీదుగా మచిలీపట్నం వెళుతుంది. ఈ రైలు వల్ల మాన్వి, సింధనూరు, గంగావతి, షాపుర, యాదగిరి ప్రాంతాల్లోని ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయాణానికి అనుకూలంగా ఉంటుంది. ఈ సందర్భంగా రైల్వే సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ డాక్టర్ శరవణ్, అశోక్ కుమార్ జైన్, ప్రసాద్, ఆనంద్‌రావ్, రమేష్, శేషు, రాము, సూర్యదేవర నాగేశ్వరరావు తదితరులున్నారు.

ఇక ఆర్టీసీ బస్సుల్లోనూ నగదు రహిత ప్రయాణం

హుబ్లీ: ఆర్టీసీ బస్సుల్లోనూ నగదురహిత ప్రయాణ సౌకర్యం ప్రారంభమైంది. వాయువ్య కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో యూపీఐ ద్వారా డబ్బు చెల్లించి టికెట్ తీసుకొనే ప్రక్రియ శుక్రవారం నుంచి మొదలైంది. ప్రయోగాత్మక దశలో సంస్థ హుబ్లీ గ్రామీణ విభాగం నుంచి దూర ప్రాంతాలకు ప్రయాణించే బస్సుల్లో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. దీని విజయవంతాన్ని బట్టి దశలవారీగా విస్తరిస్తామని సంస్థ ఐటీ విభాగం చీఫ్ పీఆర్ఓ హెచ్.రామన్నగౌడర్ తెలిపారు. నగరంలో నగదు రహిత టికెట్ వ్యవస్థను ప్రారంభించిన సందర్భంగా ముఖ్య ట్రాఫిక్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ ఇటీవల అన్ని రంగాల్లో నగదు రహిత లావాదేవీలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో కూడా యూపీఐ ద్వారా డబ్బు చెల్లించి టికెట్ పొందే సౌకర్యం కల్పించామన్నారు. దీంతో చిల్లర సమస్య తీరడమే గాక సమయం ఆదా అవుతుందన్నారు. అలాగే ప్రయాణ సమయంలో పెద్ద మొత్తంలో నగదు వెంట తీసుకువెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. దీని వల్ల ప్రయాణికులకు, కండెక్టర్లకు కూడా ఎంతో అనుకూలం అన్నారు. ప్రధాన కార్మిక సంక్షేమ అధికారి శశిధర్ కుంబార్, హుబ్లీ రూరల్ డివిజన్ డీసీటీఎల్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఫ్రిజ్, మిక్సీలు అందిస్తాం

కంప్లి: నియోజకవర్గంలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్రిజ్, మిక్సీలను అందిస్తానని సండూరు ఎమ్మెల్యే ఈ.తుకారాం తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సండూరు పట్టణంలోని ఆదర్శ కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారితో రాఖీ కట్టించుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రాఖీలు కట్టి సోదర బాంధవ్యాన్ని గుర్తు చేసిన ప్రతి అక్క చెల్లెమ్మలను అభినందిస్తున్నానన్నారు.

సామూహిక సూర్యనమస్కారాలు

హుబ్లీ: ఇస్రో నుంచి ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం నేపథ్యంలో ధార్వాడలోని యూనివర్సిటీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, సామాన్య ప్రజలు కలిసి సామూహిక సూర్యనమస్కారాలు చేశారు. సూర్యనమస్కార బీజ మంత్రాన్ని జపిస్తూ ఆసనాలు వేశారు. వివిధ సంఘ సంస్థల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిరు నాటక ప్రదర్శన ద్వారా చిన్నారులు శుభాభినందనలు తెలియజేశారు. అంతేగాక చంద్రయాన్–3 గురించి నాటక ప్రదర్శన చేశారు. ధార్వాడ జేఎస్ఎస్ శ్రీమంజునాథేశ్వర ఇంగ్లిష్ మీడియం నర్సరీ విభాగం వారు నాటక ప్రదర్శనను నిర్వహించారు. నగరంలోని మృత్యుంజయ నగర లేఅవుట్లోని స్కూల్‌లో భూమి, చంద్రుడు, విక్రమ్, ప్రజ్ఞాన్ వేషాలు ధరించి చిన్నారులు అభినయించారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు


అభయ ఆంజనేయ స్వామికి సింధూర అలంకరణ

బళ్లారిఅర్బన్: శ్రావణమాసం సందర్భంగా మూడో శనివారం నగరంలోని వివిధ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తిప్రపత్తులతో శ్రావణమాస పూజలను జరుపుకున్నట్లు ఆయా దేవస్థాన అర్చకులు తెలిపారు. నగర ప్రజల ఇష్టదైవం బాలాంజనేయ స్వామి దేవస్థానంలో, పురాతన కోట ఆంజనేయ స్వామి దేవస్థానంలో, మిల్లర్ పేట్ ఆంజనేయ స్వామి దేవస్థానంలో, అనంతపురం రోడ్డు అభయ వరదాంజనేయ స్వామి ఆలయంలో, నాగలచెరువు వీరాంజనేయ స్వామి ఆలయంలో, ఎస్ఆర్‌పీ కాలనీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, ఎస్పీ సర్కిల్ మడికేరి ఆంజనేయ స్వామి ఆలయంలో, కురిహట్టి ఆంజనేయ స్వామి ఆలయంలో, కాకర్లతోట, గుగ్గరహట్టి ఆంజనేయస్వామి ఆలయంలో, హవంబావి కోదండరామ ఆలయంలో, నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాస పూజలను విశేషంగా జరుపుకున్నారు. గ్రామాల్లో వర్షాలు రాక పోవడం వల్ల గంగాజలంతో అభిషేక పూజలు చేశారు.

పరిశ్రమల స్థాపనకు సర్కార్ సిద్ధం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

రాయచూరు రూరల్: నగరంలో పరిశ్రమల స్థాపనకు ప్ర భుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర వైద్య విద్యా శాఖా మంత్రి శరణ ప్రకాష్ పాటిల్ పేర్కొన్నారు. ఆయన శనివారం రాయచూరు వర్సిటీలో రాష్ట్ర స్థాయి పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యతపై ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ప్రారంభించి మాట్లాడారు. పరిశ్రమల స్థాపన కోసం భూ సేకరణకు చర్యలు చేపట్టామన్నారు. రాయచూరులో ఎయిమ్స్ ఏర్పాటుకు సీఎం సిద్దరామయ్య కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని ప్రస్తావించారు. బెంగళూరు మాదిరిగా రాయచూరును కూడా సిలికాన్ సిటీగా మార్చేందుకు పెద్ద పరిశ్రమల ఏర్పాటు అవసరమన్నారు. రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖా మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి శరణ బసప్ప దర్శనాపూర్, ఎమ్మెల్యేలు హంపనగౌడ, హంపయ్య నాయక్, బసనగౌడ, శివరాజ్ పాటిల్, శరణేగౌడ, వాణిజ్యోద్యమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపాలరెడ్డి, జిల్లాధ్యక్షుడు కమల్ కుమార్, పదాధికారులు జంబన్న, త్రివిక్రం జోషి, మల్లికార్జున, నాగనగౌడ, సిద్దనగౌడ, జగదీష్, రామచంద్ర, సతీష్‌లున్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి సన్మానం


హైకోర్టు న్యాయమూర్తి ప్రసన్న వరలేని సన్మానిస్తున్న న్యాయవాదులు

బళ్లారిటౌన్: కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రసన్న బి.వరలేను జిల్లా న్యాయవాదుల సంఘం శనివారం ఘనంగా సత్కరించింది. తాళూరు రోడ్డులోని నూతన కోర్టు సముదాయం, న్యాయవాదుల సంఘం కార్యాలయాలను పరిశీలించేందుకు వచ్చిన ఆయనను జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కే.ఎర్రిగౌడ ఆధ్వర్యంలో సంఘం పదాధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పాలన న్యాయమూర్తి అశోక్ కిణిగి, సంఘం నేతలు నాగరాజ్ నాయక్, రవీంద్రనాథ్, త్రివేణి పత్తార్, వీరేష్ పాల్గొన్నారు.

అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక


అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినందిస్తున్న దృశ్యం

గంగావతి: పీఎల్‌డీ బ్యాంక్ అధ్యక్షులుగా దొడ్డప్ప దేశాయి హగేదాళ వరుసగా మూడోసారి ఎన్నికై హ్యాట్రిక్ సాధించారు. శనివారం బ్యాంక్ సభాభవనంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు జరగగా, అధ్యక్ష స్థానానికి దొడ్డప్ప దేశాయి ఒక్కరే నామినేషన్ వేశారు. ఉపాధ్యక్ష స్థానానికి జనగండప్ప పూజారి సిద్దాపుర ఒక్కరే నామినేషన్ వేశారు. వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో రైతులకు ఉత్తమ సేవలు అందిస్తామన్నారు. అనంతరం ఆయన్ను అభిమానులు, పార్టీలకు అతీతంగా నేతలు పూలమాలలతో ముంచెత్తారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రధాన సివిల్ జడ్జి

హొసపేటె: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ప్రధాన సివిల్ జడ్జి కిషన్ అన్నారు. నగరంలోని చిత్తవాడ్గిలోని ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రపంచ పౌష్టికాహార దినోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తే పుట్టబోయే పిల్లలకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. పౌష్టికాహారంతో ఆరోగ్య సమృద్ధి చేకూరుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా 3వ అదనపు సివిల్ జేఎంఎఫ్‌సీ జడ్జి జీ.చైత్ర, ప్రోగ్రాం ఆఫీసర్ సుభద్రాదేవి, అంబుజా, ఏ.కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలకు వినతి

రాయచూరు రూరల్: జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులను సస్పెండ్ చేయాలని దేవదుర్గ పరిశ్రమల కేంద్రం అభివృద్ధి పోరాట సమితి అధ్యక్షుడు మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ వర్సిటీలో మంత్రి శరణ ప్రకాష్ పాటిల్‌కు వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. 30 ఏళ్ల క్రితం పరిశ్రమల కేంద్రం అభివృద్ధికి కేటాయించిన 29 ఎకరాల్లో పరిశ్రమలు స్థాపించకుండా నిర్లక్ష్యం వహించిన బళ్లారి కేఐఏడీబీ ఈఈ శ్రీధర్, ఏఈఈ గోవిందనాయక్‌లపై చర్యలు చేపట్టాలని కోరారు.

దుండగులను బంధించండి

రాయచూరు రూరల్: ప్రైవేట్ వైద్యుడిపై దాడి చేసిన దుండగులను బంధించాలని జిల్లా వీరశైవ సమాజం డిమాండ్ చేసింది. శనివారం జిల్లాధికారి కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనను ఉద్దేశించి జిల్లాధ్యక్షుడు శరణభూపాల్ నాడగౌడ మాట్లాడారు. దుండగులు ద్విచక్ర వాహనంలో వచ్చి వైద్యుడిపై దాడి చేయడాన్ని ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ స్థానికాధికారికి వినతిపత్రం సమర్పించారు.

ఫైళ్ల మిస్సింగ్ కేసులో నలుగురు ఉద్యోగులపై వేటు


మాట్లాడుతున్న జిల్లాధికారి దివాకర్

హొసపేటె: నగరసభలో ఫైళ్లు మాయమైన ఘటనలో నలుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు జిల్లాధికారి దివాకర్ తెలిపారు. శనివారం తన కార్యాలయంతో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆఫీస్ మేనేజర్ బి.కృష్ణమూర్తిని సస్పెండ్ చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ డైరెక్టర్‌కు లేఖ రాశామన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న సిబ్బంది సురేష్‌బాబు, సెకండ్ గ్రేడ్ అసిస్టెంట్ సురేష్, ఇన్‌చార్జ్ రుణాల వసూలుదారు యల్లప్ప, శంకర్‌లను నగరసభ కమిషనర్ బీటీ బండివడ్డర్ నివేదిక ఆధారంగా సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఉద్యోగులకు నోటీసులిచ్చినప్పుడు తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. కొన్ని డిమాండ్ రిజిస్టర్లు, కేఎంఎఫ్ 24 రిజిస్టర్లు నగరసభలో లేవని చెబితే మరోసారి అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ విధంగా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఈ ఉద్యోగులపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తూ మున్సిపల్ కమిషనర్ బీటీ బండివడ్డర్‌కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.